www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
సోమవారం
17-03-2025
సంపుటి : 01 | సంచిక : 313 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD

## ఓయూలో ఇకపై ధర్నాలు, నిరసనలు నిషేధం..

- సర్క్యులర్ జారీచేసిన యూనివర్సిటీ రిజిస్ట్రార్
- శాంతియుత వాతావరణంలో తరగతులు, కార్యకలాపాలు జరగాలి
- నిరసన ప్రదర్శనలు ధర్నాలు చేయడం వలన పరిపాలన పనులకు ఆటంకం కలుగుతోంది
- అనుమతులు లేకుండా వీటిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్న రిజిస్ట్రార్



**విశ్వంభర, హైదరాబాద్ :** ఎన్నో ఉద్యమాలకు వేదికైన హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, నిరసనలకు నిషేధం విధించారు. ఈ మేరకు తాజాగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ సర్క్యులర్ జారీ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ శాంతియుత వాతావరణంలో తరగతులు, కార్యకలాపాలు జరగాలని సూచించారు. కానీ విద్యార్థులు విద్యార్థి సంఘాలు యూనివర్సిటీలోకి ప్రవేశించి.. **మిగతా2లో...**

## పాక్‌తో శాంతికోసం యత్నిస్తే..
# శత్రుత్వం, నమ్మక ద్రోహమే ఎదురైంది

- పాక్‌ప్రజలు శాంతి కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు
- కలహాలు, అశాంతితో వారు అలసిపోయారు
- ప్రధాని మోడీ



**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో శాంతి కోసం ప్రయత్నాలు చేసినప్పుడల్లా శత్రుత్వం, నమ్మక ద్రోహమే ఎదురయ్యాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికాకు చెందిన లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో పాడ్‌కాస్ట్‌లో అనేక అంశాలపై మాట్లాడిన ప్రధాని.. పాక్, చైనాలతో భారత్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.
"భారత్, పాక్‌లు కొత్త అధ్యయనాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతో.. **మిగతా2లో...**

ఓయూలో ఆంక్షలు విధించడం
## దుర్మార్గం

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏదో గ్యారెంటీకి కూడా ఘోరీకట్టింది
- నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2

## ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి రావాలి

- సేవాగుణంలో అందరికంటే ముందుంటారు
- దేశ రాజకీయాల్లో మార్పు కోసమే భారతీయ జనతా పార్టీపుట్టింది
- ప్రధాని నరేంద్ర మోడీ అపర చాణక్యుడు
- 25 కోట్ల మంది భారతీయులను పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చారు
- భవిష్యత్తులో ప్రపంచాన్ని నడిపేది మోడీ వంటి రాజకీయ నాయకులే
- ఎంపీ రఘునందన్ రావు



2



## కాళేశ్వరం కాదది..
# కూలేశ్వరం

2


- లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టారు.. కనీసం మూడేళ్లు కూడా ఆ ప్రాజెక్టు ఆగలేదు
- ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారు
- మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.8 లక్షల అప్పుల రాష్ట్రంగా మార్చారు
- ఉచిత కరెంటు ఇస్తున్నామని, డిస్కంలకు బకాయిలు పెట్టారు
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటు చేస్తున్నాం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం
- రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం
- ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించాం
- ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయం సరిపోవడం లేదు
- అయినా ప్రజలకు సంక్షేమ పథకాలకు ఒక్క రూపాయి కూడా ఆపడం లేదు
- కడియం శ్రీహరి నిజమైన నాయకుడు, తనకోసం ఎలాంటి పైరవీలు చేయరు
- ప్రజలకోసం పథకాలు ఇవ్వమని, వాటికి నిధులు ఇవ్వండి అని మాత్రమే అడుగుతారు
- సీఎం రేవంత్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ అంటే తనకు ఎంతో అభిమానమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వరంగల్ గడ్డ నుంచి ఎన్నో పోరాటాలు జరిగాయన్నారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు తీసుకొస్తానని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మాటిచ్చా.. చెప్పినట్టుగానే ఎయిర్‌పోర్టును సాధించి మీ ముందు నిల్చున్నానని సీఎం అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శివునిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు.



రాజధానిలో 58 అడుగుల
## పొట్టి శ్రీరాములు విగ్రహం

- శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా ఈ విగ్రహం ఏర్పాటు
- స్మారక పార్కు ఏర్పాటు చేస్తాం
- ఆయన స్వగ్రామంలో మ్యూజియం, ఆధునిక ఉన్నత పాఠశాల నిర్మిస్తాం
- సీఎం చంద్రబాబు



2

**విశ్వంభర, అమరావతి :** పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా రాజధానిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. స్మారక పార్కు ఏర్పాటు చేస్తాం. పొట్టి శ్రీరాములు నెల్లూరు.. **మిగతా2లో...**

## నేటి నుంచి రాజీవ్ యువ వికాసం
# పథకం ప్రారంభం

- అప్లికేషన్ల ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం, మంత్రులు
- ఈ పథకంద్వారా 5లక్షల మందికి యువతకు రూ.6వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు
- విధివిధానాలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం



2

బీఆర్ఎస్ నాయకులు
## పగటి కలలు కంటున్నారు

- ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు
- సభలో స్పీకర్ పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని సస్పెండ్ చేస్తే తప్పేంటి?
- ప్రభుత్వం చేస్తున్న మంచిపనులను మెచ్చుకోకపోయినా.. అభివృద్ధిని అడ్డుకోకుండా ఉంటే చాలు
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2



## లిక్కర్ స్కాంలో డీఎంకే నాయకులు..

- కోట్ల రూపాయల ప్రజాధన దోపిడీపై ప్రజల దృష్టి మరల్చేందుకు రాజకీయం చేస్తున్నారు
- డీఎంకే పాలన, స్టాలిన్ కుటుంబ అవినీతి, దోపిడీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- తమిళనాడు సీఎం స్టాలిన్‌పై కిషన్ రెడ్డి ఫైర్



2

## గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలి

- తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగింది
- ఆవిషయాన్ని అభ్యర్థులు నా దృష్టికి తెచ్చారు
- ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారు
- తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2



**విశ్వంభర, హైదరాబాద్:** గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పేపర్ల మూల్యాకనంలో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని అభ్యర్థులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె వివరించారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్‌టికెట్ నంబర్ కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత 13వేల మందిని ఇన్వాలీడ్‌గా ప్రకటించిందో చెప్పాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.

## ఓయూలో ఆంక్షలు విధించడం
# దుర్మార్గం

**విశ్వంభర, హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలు విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఓయూ ఆంక్షలు విధించడంపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీకట్టిందని పేర్కొన్నారు. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న ముఖ్యమంత్రి, నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమని తెలిపారు. ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కును కాపాడతామని అభయహస్తం మేనిఫెస్టోలోని మొదటి పేజీ, మొదటి లైన్‌లో ఇచ్చిన హామీ ఏమైందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కకూడదని అల్టిమేటం జారీచేయడం ఇందిరమ్మ రాజ్యంలోని ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తున్నదని తెలిపారు. విద్యార్థులు తినే భోజనంలో ఇటీవల పురుగులే కాకుండా ఏకంగా బ్లేడ్లు కూడా దర్శనమివ్వడం సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. అలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాల్సింది పోయి విద్యార్థులను అణచివేయాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. నిర్బంధ పాలనతో విశ్వవిద్యాలయం విద్యార్థుల గొంతునొక్కే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ సర్కారు నిరంకుశ వైఖరిని మార్చుకోకపోతే నియంత పాలనకు గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

## రాజధానిలో 58 అడుగుల
# పొట్టి శ్రీరాములు విగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని ఆయన స్వగ్రామం అభివృద్ధికి చర్యలు చేపడతాం. అక్కడ మ్యూజియం ఏర్పాటు చేయాలి. ఆయన పేరుతో ఆధునిక ఉన్నత పాఠశాల నిర్మిస్తాం. ఈ ఉగాది నుంచి పీ4 విధానం ప్రారంభిస్తున్నాం. ఆర్థిక అసమానతలు తొలగించేందుకే ఈ విధానం. ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో పనిచేయాలి. ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తేవాలి. ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది మార్చి 16 వరకు వీటిని నిర్వహిస్తాం'' అని చంద్రబాబు అన్నారు.

## నేటి నుంచి రాజీవ్ యువ వికాసం
# పథకం ప్రారంభం

**విశ్వంభర, హైదరాబాద్ :** మహాత్మ జ్యోతి బాపులే ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించబోయే రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం , ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ హజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం విధి విధానాలపై చర్చించారు. నిరుద్యోగుల కోసం తీసుకొస్తున్న ఈ పథకానికి ప్రభుత్వం అప్లికేషన్లు స్వీకరించి, అర్హులను ఎంపిక చేయనుంది. రేపు రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్ ల ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యకమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహా ఇతర మంత్రులు పాల్గొని పథకం ప్రారంభోత్సవం చేయనున్నారు. కాగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం సంక్షేమ కార్పొరేషన్లు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 5 వరకు రాష్ట్రంలోని యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్లతో ప్రభుత్వ రాయితీ రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించింది.

## ఓయూలో ఇకపై
# ధర్నాలు, నిరసనలు నిషేధం..

(మొదటి పేజీ తరువాయి)



నిరసన ప్రదర్శనలు ధర్నాలు చేయడం వలన పరిపాలన పనులకు ఆటంకం కలుగుతోంది అంటూ యూనివర్సిటీ సర్క్యులర్ ఇచ్చారు. యూనివర్సిటీ రూల్స్ అతిక్రమించడం, ధర్నాలు ఆందోళనలు చేయడం, నినాదాలు చేయడం, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, సిబ్బంది తమ అధికారిక విధులు నిర్వర్తించకుండా నిరోధించడం వంటివి చేయవద్దని ఆదేశాల్లో పేర్కొన్నారు. యూనివర్సిటీ సిబ్బంది అధికారులపై అన్ పార్లమెంటరీ నీచమైన భాషను ఉపయోగించడం లాంటివి నిషేధిస్తూ ఆదేశాలు ఇచ్చారు. అనుమతులు లేకుండా వీటిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ నాయకులు
# పగటి కలలు కంటున్నారు
**- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**విశ్వంభర, జనగాం :** జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన ప్రజాపాలన విజయోత్సవాల సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు మాత్రం పగటి కలలు కనడం మానలేదని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే ఎందుకు కూలిపోయిందని మండిపడ్డారు. సభలో స్పీకర్ పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని సస్పెండ్ చేస్తే తప్పేంటని ప్రశ్నించారు.అపార అనుభవం అని చెప్పుకునే వాళ్ళు 15 నెలల్లో రెండుసార్లు మాత్రమే సభకు వచ్చారని, ఆ అనుభవంతో సలహాలు సూచనలు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. ప్రభుత్వం చేస్తున్న మంచిపనులను మెచ్చుకోకపోయినా.. అభివృద్ధిని అడ్డుకోకుండా ఉంటే చాలని అన్నారు. జగన్ తో కుమ్మక్కయ్యి కృష్ణా జలాలను ఏపీ చేతిలో పెట్టి ఇప్పుడు కృష్ణా జలాలపై బీఆర్ఎస్ నాయకులు నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. లోక సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వచ్చినప్పటికీ ఆ పార్టీ వాళ్ళు ఇంకా కలలు కంటున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు.

# కాళేశ్వరం కాదది.. కూలేశ్వరం

**విశ్వంభర, స్టేషన్‌ఘన్‌పూర్ :** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లును రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి యోధులు పాలించిన గడ్డ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ వరంగల్ జిల్లా అని కొనియాడారు. ఈ ప్రాంతం అంటే తనకు ప్రత్యేక అభిమానం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రూ.800 కోట్లతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.8 లక్షల అప్పుల రాష్ట్రంగా బీఆర్ఎస్ మార్చిందని మండిపడ్డారు. ''కేసీఆర్ రూ.8.29లక్షల అప్పును మా నెత్తిమీద పెట్టిపోయారు. ఆయన చేసిన అప్పులకు ఒక్క ఏడాదిలోనే ఈ ప్రభుత్వం రూ.84వేల కోట్లు వడ్డీ, రూ.64 వేల కోట్లు అసలు చెల్లించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంది. ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. అధికారంలోకి వచ్చిన 2 రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. ఇందుకోసం ఇప్పటికే రూ.5,500 కోట్లు కేటాయించాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని కేసీఆర్



ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టింది. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత కరెంటు ఇస్తున్నామని, డిస్కంలకు బకాయిలు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు కింద రూ.7,200 కోట్లు ఇచ్చాం. గ్రూప్ 1,2,3 పరీక్షలను సవ్యంగా నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసుకుంటున్న వ్యక్తి తన బాధ్యతలను నెరవేర్చటం లేదు. 15 నెలలుగా జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి మాత్రం రావట్లేదు. ప్రజల సొమ్మును జీతంగా తీసుకునే వ్యక్తి ప్రజల కోసం అసెంబ్లీలో సూచనలు ఎందుకు చేయట్లేదు? తన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు ఉపయోగించట్లేదు? ఈ ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, రింగురోడ్డు వచ్చాయి. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది. జయశంకర్ సర్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసింది మా ప్రభుత్వమే. బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ చేసిన తప్పులన్నీ బయటపెడతా''అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణామాఫీ చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముఖ్య కారణం అయిన నియామకాలు చేపట్టి పూర్తి చేస్తున్నామని, ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయం సరిపోవడం లేదని.. అయినా ప్రజలకు సంక్షేమ పథకాలకు ఒక్క రూపాయి కూడా ఆపడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కడియం శ్రీహరి అవసరం ఉందని చెప్పి పార్టీలోకి తీసుకొచ్చాం. కడియం శ్రీహరి నిజమైన నాయకుడు అని, తనకోసం ఎలాంటి పైరవీలు చేయరని.. ప్రజలకోసం పథకాలు ఇవ్వమని, వాటికి నిధులు ఇవ్వండి అని మాత్రమే అడుగుతారని అన్నారు.కడియం కావ్యను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపితే.. కేంద్రంతో కొట్లాడి వరంగల్ కు ఎయిర్పోర్టును, ఖాజీపేట రైల్వే డివిజన్ ను తీసుకు వచ్చిందన్నారు. లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టారని.. కనీసం మూడేళ్లు కూడా ఆ ప్రాజెక్టు ఆగలేదని మండిపడ్డారు. అది కాళేశ్వరం కాదని.. కూలేశ్వరం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎన్నో.. బీఆర్ఎస్ కట్టినవి ఎన్నో తేల్చుకుందామని.. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## పాక్‌తో శాంతికోసం యత్నిస్తే..
# శతృత్వం, నమ్మక ద్రోహమే ఎదురైంది

(మొదటి పేజీ తరువాయి)

2014లో నా ప్రమాణస్వీకార కార్యక్రమానికి నాటి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించా. శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నం చేసిన ప్రతిసారి శత్రుత్వం, మోసమే ఎదురైంది. ఇప్పటికీ నిర్ణయం వారి చేతుల్లోనే ఉంది. శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నా'' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పాక్‌ప్రజలు శాంతి కోసం ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నారని, కలహాలు, అశాంతితో వారు అలసిపోయారన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ఎంతోమంది అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది జీవితాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా దౌత్యపర సంకేతాలు ఇచ్చామని ప్రధాని మోడీ చెప్పారు. విదేశాంగ విధానంపై గతంలో తన విధానాన్ని ప్రశ్నించినవారు.. సార్క్ దేశాధినేతలను ఆహ్వానించడాన్ని చూసి ఆశ్చర్యపోయారని గుర్తుచేశారు. భారత విదేశాంగ విధానం ఎంత పటిష్ఠంగా ఉందో చెప్పడానికి ఇదో నిదర్శనమన్నారు. శాంతి, సామరస్యానికి భారత్ నిబద్ధతతో ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశా



న్ని పంపిందని, అయినప్పటికీ ఆశించిన ఫలితాలు పొందలేకపోయామని అన్నారు.

### చైనాతో పోటీతత్వమే..

విభేదాలు వివాదాలుగా మారకుండా చూసుకోవడం పైనే తమ దృష్టి ఉంటుందని, అసమ్మతికి బదులు చర్చలకే తాము ప్రాధాన్యం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చైనాతో సంబంధాలపై మాట్లాడుతూ.. భారత్, చైనాలు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో ముందుకెళ్లాలని కోరకుంటున్నామని అన్నారు. పోటీతత్వం చెడు కాదని, అది ఎన్నడూ సంఘర్షణకు దారి తీయకూడదన్నారు. ప్రపంచ శ్రేయస్సు కోసం ఇరు దేశాల సహకారం ఎంతో అవసరమని ఉద్ఘాటించారు.

# లిక్కర్ స్కాంలో డీఎంకే నాయకులు..

**విశ్వంభర, హైదరాబాద్ :** లిక్కర్ కుంభకోణంలో అనేక మంది డీఎంకే నాయకుల ప్రమేయం ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఆరోపించారు. కోట్ల రూపాయల ప్రజాధన దోపిడీపై ప్రజల దృష్టి మరల్చేందుకు రాజకీయం చేస్తున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. ఇవాళ బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండు నెలలుగా డీఎంకే పార్టీ, తమిళనాడు సీఎం స్టాలిన్ వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. దక్షిణ భారతదేశానికి మోదీ ప్రభుత్వం అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందంటూ, దాన్ని ఎదుర్కొంటామనే విధంగా కేంద్ర ప్రభుత్వంపై అనేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దక్షిణ భారతదేశంలోని ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామంటూ ప్రకటించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్య అని, ప్రజల దృష్టి మళ్లించేందుకే మీటింగ్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో పాటు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన డీలిమిటేషన్ అంశాలపై డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి దివాళాకోరుతనంతో కూడిందన్నారు. వచ్చే ఆరు నెలల్లో తమిళనాడులో ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోనుందని, డీఎంకే పాలన, స్టాలిన్ కుటుంబ అవినీతి, దోపిడీ, నియంతృత్వ ధోరణి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు. దాన్నుంచి తప్పించుకోవడానికి రాజకీయ నాటకాలు ఆడేందుకు సిద్ధమయ్యారని



ఆరోపించారు. తమిళనాడులో తీవ్రమైన అవినీతి, రాష్ట్ర ప్రభుత్వం విధించిన అధిక పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపు, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచింది. మోడీని, కేంద్ర ప్రభుత్వాన్ని, హిందీ భాషను, పార్లమెంట్ నియోజకవర్గాలను బూచిగా చూపించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.

జాతీయ నూతన విద్యా విధానం ఇప్పుడే కొత్తగా ప్రవేశపెట్టలేదని, 1986లో కాంగ్రెస్ హయాంలోనే డీఎంకే మిత్ర ప్రభుత్వం దీనిని ప్రవేశ పెట్టిందన్నారు. అప్పుడు వ్యతిరేకించలేదని, హిందీ యేతర రాష్ట్రాలకు మరింతగా స్థానిక భాషలను ప్రోత్సహించే విధానాన్ని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. త్రిభాషా సిద్ధాంతం బ్రిటిష్ కాలంలోనే ప్రారంభమైందని, నరేంద్ర మోడీ కొత్తగా ప్రవేశపెట్టలేదని, సి. రాజగోపాలాచారి ఆలోచనలతోనే త్రిభాషా సిద్ధాంతం వచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కొఠారి కమిటీ త్రిభాషా సిద్ధాంతాన్ని మరింత బలపరిచిందని, ఇవన్నీ డీఎంకే నాయకత్వానికి తెలుసన్నారు. మోడీ ప్రధాని అయిన తర్వాత ఏ రాష్ట్రంపైన హిందీ భాషను బలవంతంగా రుద్దలేదని చెప్పారు.

## ఆర్యవైశ్యులు
# రాజకీయాల్లోకి రావాలి

**విశ్వంభర, హైదరాబాద్ :** సామాజిక సేవలో ముందుండే ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి రావాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు. ఆదివారం హైదరాబాద్లోని ఆర్యవైశ్యుల మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఆర్యవైశ్యులు రకరకాల పేర్లతో పిలవబడతారం, సేవాగుణంలో అందరికంటే ముందు ఉంటారని పేర్కొన్నారు. అంతటి సేవాగుణం, ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. దేశ రాజకీయాల్లో మార్పు కోసమే భారతీయ జనతా పార్టీపుట్టిందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీఅపర చాణక్యుడు అని, 25 కోట్ల మంది భారతీయులను పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చారని తెలిపారు. మోడీ 3 సార్లు ప్రధాని కావడానికి తాను ఎంతో సహకరించినట్టు తెలిపారు. భవిష్యత్తులో ప్రపంచాన్ని నడిపేది మోడీ వంటి రాజకీయ నాయకులే అనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని రఘునందన్ రావు పేర్కొన్నారు.



## విద్యార్థుల్లో ఆత్మహత్య కట్టడికి
# పకడ్బందీ చర్యలు

**ముందుచూపుతో గురుకులాలలో ముందస్తు చర్యలు**

**విద్యార్థుల్లో ఆందోళన కల్గిస్తున్న ఆత్మహత్య ఆలోచనలు**

**గురుకుల కార్యదర్శి డా . అలగు వర్షిణి**

**విశ్వంభర, హైదరాబాద్ :** మెల్బోర్న్‌వర్సిటీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ పలు ఇండియన్ మెడికల్ కాలేజీ సంయుక్తం గా ( ఎన్ఐఎంహెచ్ ఏఎన్ఎస్ ) భారతదేశంలో నిర్వహించిన సర్వేలో పలు ఆందోళన కల్గించే విషయాలను వెల్లడించింది. పది మంది విద్యార్థుల్లో ఒకరికి ఆత్మహత్య ఆలోచనలు కల్గి వున్నారని తెలిపింది. పది మందిలోనే ఉంటారు.. కానీ, ఎప్పుడూ ఒంటరిగా నే ఫీలింగ్ , బతకడం దండగ అనే భావన లతో ఉంటారని పేర్కొంది. గత కొంతకాలంగా మన దేశంలోని విద్యార్థుల్లో కనిపిస్తున్న ఆందోళనకర పరిస్థితి వుండటంతో ఈ సర్వే ను చేపట్టారు. పది మంది స్టూడెంట్లలో ఒకరు ఆత్మహ త్య ఆలోచనల చుట్టూ తిరుగుతున్నట్లు గుర్తించారు. తొమ్మిది రాష్ట్రాల్లోని 30 వర్సిటీలకు చెందిన 8,542 మంది స్టూడెంట్ల ప్రవర్తన పై ఈ స్టడీ చేసారు. 2 % మంది స్టూడెంట్లు. ఏడాదిలో ఆత్మహత్య ఆలోచనలు చేయగా.. 5శాతం మంది ఆత్మహత్యయత్నాలు కూడా చేసినట్లు ఈ సర్వే వెల్లడించింది. 40 మంది విద్యార్థులున్న క్లాస్ లో నలుగురు జీవితంపై ఆశలు కోల్పోయారని, ఇద్దరు ఆత్మహత్యకు ప్రయత్నించారని స్టడీ పేర్కొంది. ఐఐటీ, నిట్, ఐఐఎం స్టూడెంట్లలోనూ సూసైడ్ టెండెన్సీ ఎక్కువగా ఉందని తెలిపింది. పరీక్షల ఒత్తిడి, కుటుంబ సంబంధాలు సరిగా లేకపోవడమే ప్రధాన కారణమని పేర్కొంది.

ఈ సర్వే ఆధారంగా మన తెలంగాణలో వివిధ సొసైటీ ల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులలో ఇలాంటి పరిస్థితులను కట్టడి చేయాలని దృఢ సంకల్పంతో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు నిర్ణయించారు. వీటిపై పూర్తిస్థాయిలో దృష్టిసారించిన TGSWREIS గురుకుల కార్యదర్శి డాక్టర్. వి ఎస్ అలగు వర్షిణి ఈ సర్వే పై ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మొదటగా గురుకులాలలో కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా, కట్టడి చేయాలనీ ముందస్తు చర్యల్లో భాగంగా గురుకులాల్లో టీచర్లకు ముందుగా గురుకుల విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై , మానసిక పరివర్తనలపై టీచర్ల కు శిక్షణ ఇప్పించాలని సంకల్పించారు. గురుకుల విద్యార్థుల్లో కుంగుబాటును దూరం చేసి మానసిక ఆరోగ్యం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా దేశంలో ప్రతిష్ఠాత్మకమైన NLP మాస్టర్ ట్రైనర్ రఫీ నేతృత్వంలో (మ్యాజిక్ ఆఫ్ ఛేంజ్ సంస్థతో కలిసి ) గురుకుల టీచర్లకు శిక్షణ ఇస్తారు. నేటి నుండి అనగా సోమ మంగళవారాలు ( 17 , 18 ) రెండు రోజుల పాటు మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థలో గురుకుల టీచర్లకు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా , 17, 18 తేదీల్లో 120 మందికి, 19, 20 తేదీల్లో 118 మందికి శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు & విద్యార్థుల మధ్య మరింత అర్థవంతమైన భావోద్వేగ అనుబంధాన్ని నెలకొల్పడం, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, విద్యార్థులు విద్యలో మెరుగైన పనితీరు కనబరచడం లాంటి ముఖ్యమైన లక్ష్యాలతో ఈ శిక్షణ ను రూపొందించారు.

### ప్రధానంగా దృష్టి సారించే అంశాలు :

* మానసిక వికాసం & భావోద్వేగ స్థితుల అవగాహన - కౌమరదశకు ఎదుగుతున్న విద్యార్థుల మానసిక స్థితులు ఎలా మారుతాయి అన్నదానిపై అవగాహన.
* భావోద్వేగ ప్రేరేపణలను గుర్తించడం - విద్యార్థుల మౌఖిక, అమౌఖిక హావభావాల ద్వారా భావోద్వేగ పరిస్థితులను గుర్తించడం.
* భావోద్వేగ మ్యాపింగ్ & ప్రవర్తన విశ్లేషణ - విద్యార్థుల భావోద్వేగ ధోరణులను విశ్లేషించి, సరైన రీతిలో వారికి అవగాహన కల్పించడం
* న్యూరోసైన్స్ ఆధారిత భావోద్వేగ నియంత్రణ వ్యాయామాలు - ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు భావోద్వేగాలను సమర్థంగా నియంత్రించుకునేందుకు సాధనాలు.
* విద్యార్థులు తమ భావోద్వేగాలను స్వేచ్ఛగా వ్యక్తపరచగల ప్రేరణాత్మక వాతావరణాన్ని అభివృద్ధి చేయడం.

### పరిష్కారాత్మక బోధన విధానాలు..

* విద్యార్థుల సమస్యలను సరైన మార్గంలో పరిష్కరించేందుకు ఉపాధ్యాయులను సిద్ధం చేయడం.
* ఆరంభ దశలోనే హానికరమైన భావోద్వేగాలను నియంత్రించడం - విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముందస్తు వ్యూహాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగింది.



## మాటలు జాగ్రత్త హరీష్ రావు..!

**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాస్ వార్నింగ్**



**విశ్వంభర, హైదరాబాద్ :** హరీష్‌రావు పూర్తిగా మతి భ్రమించి మాట్లాడుతున్నారని, మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని మాజీమంత్రి హరీష్‌రావును ఉద్దేశించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యల పట్ల స్పందించిన ఆయన.. బీఆర్ఎస్ నేతపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరడుల ఆజానుబాహుడు హరీష్ రావుకు మెదడు మోకాళ్లలో ఉందో.. ఎక్కడ ఉందో అర్థం కావడం లేదని, సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కానీ, అధికారంలో పదేళ్లలో కానీ కేసీఆర్మాట్లాడిన భాషను ప్రజలు గమనించారని అన్నారు.అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో కుటుంబ సభ్యలను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం తగదు అని, ఇలా మరోసారి పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం హరీష్ రావుకు బూతు పురాణంలా అనిపించిందా అని ప్రశ్నించారు. ఒళ్లు బలిసి మాట్లాడుతున్నావా లేక తోలు మందం అయ్యి మాట్లాడుతున్నావా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ మామ మాట్లాడితే మంచి మాటలు.. సీఎం రేవంత్ రెడ్డి సమాజం పట్ల బాధ్యతతో మాట్లాడితే బూతు పురాణంలా అనిపిస్తోందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మామ జాతిపిత అనుకుంటున్నారా..? తిట్ల పురాణానికి బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని హాట్ కామెంట్స్ చేశారు. మీ కుటుంబ సభ్యులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే మీరు సహిస్తారా అని ఫైర్ అయ్యారు. అంతేగాక మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తాం జాగ్రత్త అని కాంగ్రెస్ ఎమ్మెల్యే మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## స్పీకర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు

**- మాజీ మంత్రుల దిష్టిబొమ్మలు దహనం**




**విశ్వంభర, హైదరాబాద్ :** స్పీకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహా జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ధర్నాలో భాగంగా మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతేగాక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు.

ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను సమర్పిస్తున్న కేటిఆర్, హరీష్‌రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్, కేటిఆర్, హరీష్‌రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.

ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు. మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారని, ఉద్యమకారులను, వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని, మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నేత హెచ్చరించారు.

## దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది..

**- హరీష్ రావుకు ఎంపీ చామల కౌంటర్**



**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ కీలక నేత, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికౌంటర్ ఇచ్చారు. ఆదివారం ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'మీరు చేస్తే సంసారం ఎదుటి వాళ్ళు చేసే వ్యభిచారమా హరీష్ రావు గారు.. కేసీఆర్ మాట్లాడితే నీతులు.. ఎదుటి వాళ్ళు మాట్లాడితే భూతులా?' అని ప్రశ్నించారు. భారతదేశంలో బూతు పురాణానికి పేటెంట్ హక్కు అంటూ ఉంటే అది కేసీఆర్‌కే ఉంటుంది. గత పది సంవత్సరాలలో ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి కేసీఆర్ ఎన్నో బూతు మాటలు, తిట్లు తిడుతూ ఒక బూతు పుస్తకమే రాసి ఉండొచ్చు. అలాంటి మీరు ఇవాళ నీతులు చెబుతుంటే.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నది. రేవంత్ రెడ్డిమాటల గురించి మీరు చెప్పాల్సిన అవసరం లేదనే విషయం గుర్తుంచుకోవాలి.

ప్రజా సంక్షేమం కోసం ప్రజా పాలనను అందిస్తున్నటువంటి వ్యక్తి రేవంత్ రెడ్డి. నిండు అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడిన మాటలు ఎవరూ మర్చిపోలేదు. మనం ఎదుటివారిని అనేముందు.. ఇతరులు గురించి మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలి. మేము అధికారంలోకి వచ్చాక ఎన్ని వేల ఉద్యోగాలు ఇచ్చామనేది యువతకు తెలుసు, రుణమాఫీ గురించి రైతులకు తెలుసు. పదే పదే మీరు మాట్లాడాల్సిన అవసరం లేదు. తరచూ సవాళ్లు చేయడం ఆపేయ్' అని హరీష్‌రావుకు చామల కిరణ్ కుమార్ రెడ్డి హితవు పలికారు.

# దళితులను మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదీ

**○ జగదీశ్ రెడ్డి, కేటీఆర్ స్పీకర్‌ను అవమానించడాన్ని ఖండిస్తున్నాం ○ టీపీసీసీ అధికార ప్రతినిధి వెదిరే యోగేశ్వర్ రెడ్డి**

**విశ్వంభర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల ప్రదర్శించిన అవమానకర ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ అధికార ప్రతినిధి వెదిరే యోగేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ శాసనసభలో కేటీఆర్ , ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యులు దళిత ప్రజాప్రతినిధుల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం తగదగినది కాదు. వారి ఈ ప్రవర్తన తీవ్రంగా ఖండించదగిన విషయం.ఈ సంఘటనకు నిరసనగా, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించి, బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది.దళితులను మోసం చేసే చరిత్ర కలిగిన బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్ (మునుపటి టీఆర్ఎస్) పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి దళితులను మోసం చేసే చరిత్రను కొనసాగిస్తూ వచ్చింది.



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) , తొలి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తామంటూ హామీ ఇచ్చారు. అయితే, తెలంగాణ ఏర్పడిన వెంటనే, అన్ని కీలక పదవులను తన కుటుంబ సభ్యులకు కేటాయించడం ద్వారా తన వంచనాయుత రాజకీయాలను బహిర్గతం చేశారు.

అంతేకాక, దళిత నేత డాక్టర్ టి. రాజయ్యని ఉపముఖ్యమంత్రిగా నియమించి, కొన్ని రోజుల్లోనే ఎటువంటి ఆరోపణలు లేకుండానే అకస్మాత్తుగా పదవి నుంచి తొలగించడం బీఆర్ఎస్ పార్టీ నిజస్వరూపాన్ని మరోసారి బయటపెట్టింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించిన బీఆర్ఎస్. దేశవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తుంటే, బీఆర్ఎస్ నేతలు దాన్ని సవరించాలంటూ బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం.ఇటీవల ఎన్నికల సమయంలో "దళిత బంధు" పథకాన్ని ప్రవేశ పెట్టి, దళిత కుటుంబాల్లో చిచ్చు పెట్టేలా తమ అనుకూల నేతలకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసి, అసలైన అభివృద్ధికి దూరంగా నడిచారు.

**తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ నేతల అవమానకర ప్రవర్తన..**

ప్రజలు తమ పార్టీని అధికారానికి దూరం చేసుకున్న తర్వాత, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా దళిత నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్ని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించడాన్ని బీఆర్ఎస్ సహించలేకపోతోంది.ఈ అసహనంతోనే, అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు అసభ్యంగా ప్రవర్తించి, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించేలా వ్యవహరించారు. ప్రత్యేకంగా, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి గారు, స్పీకర్‌ను ఏకవచనంతో తక్కువ చేసి సంభోదించడం ఆయన అహంకారానికి మరియు బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఈ సంఘటన, బీఆర్ఎస్ పార్టీ దళిత నాయకుల పట్ల ఎలాంటి గౌరవాన్ని కలిగి ఉండదనే అంశాన్ని మరోసారి రుజువు చేసింది.ఇదే మొదటిసారి కాదు. గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అలంపూర్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ని చిన్న కారణంతో అసెంబ్లీ నుంచి బహిష్కరించారు.అలాగే, లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ గారు తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు, కేసీఆర్ గారు ఆమెకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం కూడా బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరికి మరో ఉదాహరణ.

**ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితమైన నిబద్ధత..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ & పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబునాయకత్వంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధికి అంకితంగా పనిచేస్తోంది.ప్రభుత్వం ఏర్పడి కేవలం 15 నెలలే అయినప్పటికీ, ఇప్పటికే ₹1.82 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం కాంగ్రెస్ పాలనలోని దూరదృష్టికి మరియు సమర్థతకు నిదర్శనం.ఇది పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డి గారి మరియు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో సాధ్యమైంది.దీని తోపాటు, 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ మాత్రం దళితులను మోసం చేసి, వారి ఆశయాలను తొక్కిపెట్టి, ఇప్పుడు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది.

**బీఆర్ఎస్ పార్టీ రాజకీయ కపటతత్వాన్ని ప్రజలు గుర్తించాలి..**

ఇప్పుడున్న పరిస్థితిని చూస్తే, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెట్టాలని, రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తోంది.తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే బీఆర్ఎస్ పార్టీ తీరును ప్రజలు పూర్తిగా తిరస్కరించాలి.తెలంగాణ ప్రజలు ఈ మోసపూరిత రాజకీయం వెనుక దాగిన కుట్రను గుర్తించి, బీఆర్ఎస్ విభజన విధానాలను నిరసించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రజలు ఈ అభివృద్ధి పథాన్ని మద్దతు తెలపాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోంది.

# వైశ్యులు ఒక్కటిగా నిలవాలి




**○ వుయ్ ఆర్ వన్ సంఘం ఆవిర్భావం**

**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రపతి అవార్డు గ్రహీత, నాడీ డాక్టర్ డా. స్వాతి కృష్ణవేణి ఆధ్వర్యంలో ఉత్తర దక్షిణ భారతదేశాల్లో ఉన్న వైశ్య, అగర్వాల్, మహేశ్వరి, బనియా,వివిధ పేర్లతో పిలువబడే అందరు వైశ్యులు ఒక్కటిగా నిలవాలని లక్ష్యంగా We Are 1 అనే సంఘాన్ని స్థాపించారు.ఈ సంఘం ఆవిర్భావ సభలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని రెడ్ హిల్స్‌లోగల ఎఫ్టీసీసీఐ భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ టి. జి. వెంకటేశ్, సినీ నిర్మాత అంబిక కృష్ణ, వ్యాపారవేత్త రవీందర్ అగర్వాల్, టాస్క్ ఫోర్స్ డీసీపీ శ్రీనివాస్ గుప్తా, వైశ్య వికాస వేదిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్తా, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, దుబాయ్ గణేష్, రాము మడుపడుగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగళ్ల రమేశ్ తదితర వైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు హాజరయ్యారు.






నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన బోడ నర్సమ్మ - లింగయ్య దంపతుల కుమారుడు శ్రీకాంత్- కీర్తి వివాహ వేడుకకు హాజరైన వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దిన పత్రికల సీఎండీ డాక్టర్ కాచం సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కాచం సాయి, ఎంపిటిసి సైదులు, శ్రీధర్, నర్సింహ,రవి,వినోద్ పాల్గొన్నారు.

- విశ్వంభర, నార్కెట్‌పల్లి




ఖాజా మెన్షన్ కన్వెన్షన్ హాల్ లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఉస్మాన్ మహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కార్పోరేషన్ చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- విశ్వంభర, హైదరాబాద్

## "తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు" పుస్తకావిష్కరణ




**విశ్వంభర, హైదరాబాద్ :** చట్టంలోని లొసుగులే భూ సమస్యలకు ప్రధాన కారణమని రైత సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నాడు. ఆదివారం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటు పార్థసారథి రాసిన "తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు" పుస్తకాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో భూమి అనేది సామాజికాంశంగా స్థిరపడిందనీ, అన్ని సమస్యలు దానితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వరకు ఆయా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా భూ సమస్యలు తీరడం లేదని వ్యాఖ్యానించారు. చట్టాల్లో ఉన్నా లొసుగులు ప్రజలకు మరణ శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాం హయాంలో 1940లో జరిగిన భూ సర్వే తర్వాత ఇప్పటి వరకు సర్వే జరగలేదని పేర్కొన్నారు. ఫలితంగా భూ హక్కులకు సంబంధించి అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతూనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ సర్కార్ పాత చట్టాన్ని మార్చి, 2020లో ఆర్వోఆర్ చట్టాన్ని ధరణి పేరుతో తెచ్చారని చెప్పారు. ఆ పోర్టల్ వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా, మరిన్ని పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన లక్షా 30వేల దరఖాస్తుల్లో 70 వేలకు పైగా భూ సమస్యలకు సంబంధించినవేనని గుర్తు చేశారు. తెలంగాణలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు రాబోతున్న భూ భారతి చట్టం ఎంత వరకు ప్రజలకు మేలు చేస్తుందో వేచి చూడాల్సిందేనని చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న భూ సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు అనే పుస్తకాన్ని పార్థసారథి తీసుకు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు సరైన చట్టాలను రూపొందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. ఆయా ప్రభుత్వాలు తమకు అనుకూలంగా చట్టాలను మర్చారని అభిప్రాయపడ్డారు. ఆర్టీఐ యాక్టివిస్ట్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి ఏర్పడ్డ తర్వాత భూ సమస్యలతో పాటు రెవెన్యూ శాఖలో అవినీతి మరింత పెరిగిందని అన్నారు. ఐలూ నాయకులు ఎస్. వెంకటేశ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పీఎస్ఎస్ మూర్తి, న్యాయవాది సి. రాంచంద్రారెడ్డి, ఎం. రాధేశ్యాం, రోజా, డి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



వీ3 న్యూస్ ఛానల్ న్యూస్ ప్రజెంటర్ ప్రశాంతి, నరేష్‌ల వివాహ మహోత్సవానికి వీత్రీ న్యూస్ ఛానల్, విశ్వంభర దిన పత్రిక సీఎండి డా. కాచం సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు ఛానల్ డైరెక్టర్ కాసం ఏక సాయి, ఏలే మహేష్ నేత, మేడికొండ పరమేష్, పోతుగంటి కార్తీక్, ఇరుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, చింతపల్లి



బాలాపూర్ యార్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన రాపోలు సుధాకర్ కుమారుడు వినయ్, చందన వివాహ మహోత్సవానికి వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రికల సీఎండీ డా.కాచం సత్యనారాయణ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

- విశ్వంభర, బాలాపూర్

# జాతి గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన "రాయప్రోలు"

"ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము"
అంటూ "జన్మభూమి" గీతాన్ని రచించి.. తెలుగు జాతి గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన సుప్రసిద్ధ రచయిత, కవి రాయప్రోలు సుబ్బారావు. తెలుగు నవ్య కవితా పితామహుడిగా పేరుగడించిన ఈయన పరమపదించిన రోజుగా చరిత్రలో జూన్ 30వ తేదీ ప్రత్యేకతగా చెప్పవచ్చు.



జాతీయోద్యమ కవిత్వాన్ని పుష్కలంగా రచించిన కవి రాయప్రోలు సుబ్బారావు. "నాదు జాతి, నాదు దేశము, నాదు భాష అను అహంకార దర్శనమందు" అని ప్రబోధిస్తూ జాత్యభిమానం, దేశాభిమానం, భాషాభిమానం ప్రతి ఒక్కరికీ నరనరాల్లో జీర్ణించుకుపోయేలా ఆయన సృజన చేశారు.

ఉవ్వెత్తున ఎగసిన కెరటంలాంటి చైతన్యంతో సాగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో అదే స్ఫూర్తితో ఆంధ్రులు పోరాడారు. నిండైన దేశ భక్తి అందించిన కొత్త ఊపిరి పోసుకొని తెలుగు కవులు శంఖారావాన్ని పూరించారు. వివిధ ప్రక్రియలను వాహికలుగా చేసుకొని రచనలు చేసి ఉద్యమానికి ప్రేరకులయ్యారు. ప్రజలను దేశం కోసం పాటుపడే విధంగా తయారు చేయడం కోసం, దేశ భక్తిని నూరిపోసేందుకు కవుల కలాలు జోరుగా సాగాయి.

## ఉత్తమ దేశభక్తి ప్రబోధం..

రాయప్రోలు సుబ్బారావు రాసిన గీతాలలో అందరినోళ్లలోనూ బాగా నానిన "జన్మభూమి" గీతంలో తెలుగుదనం, జాతీయాభిమానం, గత వైభవ సంకీర్తనం, ప్రబోధం లాంటివి తొణికిసలాడుతుంటాయి. ఇప్పటికీ ఈ గీతం ఉత్తమ దేశభక్తి ప్రబోధంగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదు...

ఈ క్రమంలో... "అవమానమేలరా! అనుమానమేలరా! భారతీయుడనంచు భక్తితో పాడ"
"లేరురా మనవంటి వీరులింకెందు"
"ఏ పూర్వ పుణ్యమో ఏ యోగ బలమో జనియించినాడవీ స్వర్గ ఖండమున" అనే రాయప్రోలు గీతాలు భారత జాతిపై వారికి కల అభిమానానికి నిదర్శనాలు. తమ్ముడా గేయంలో రాయప్రోలు కీర్తించిన జాతి ఔన్నత్యం ప్రజలను ఉత్తేజితులను చేసింది.

నవ్య కవితా పితామహునిగా పేరుతెచ్చుకున్న రాయప్రోలు సుబ్బారావు తెలుగులో భావ కవిత్వానికి ఆద్యుడుగా చెప్పవచ్చు. సుబ్బారావుగారు 1892 మార్చి 17న గుంటూరు జిల్లాలోని గార్లపాడు గ్రామములో జన్మించారు. 1908లో విద్యార్థిగా ఉండగానే అనేక కవితలు పద్యాలు వ్రాసేవారు. కాకినాడలో రఘుపతి వెంకట రత్నము నాయుడి గారి ప్రోత్సహముతో హైస్కూల్ విద్య, మెట్రిక్యులేషన్ పూర్తి చేసుకొని, ఉన్నత చదువులకు పోకుండా
హైదరాబాద్ లో కొమర్రాజు లక్ష్మణ రావు గారు ప్రారంభించిన ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము రూపొందించటంలో సహాయ సంపాదకుడిగా చేరాడు. విశ్వకవి రవీంద్రనాధ్ ఠాగూర్ రచించిన గీతాంజలి పలుమార్లు చదివి స్పందించి, శాంతినికేతన్ లో ఉండటానికి రవీంద్రుని అనుమతి తీసుకొని అక్కడికి వెళ్ళాడు. అక్కడ ఇతర కవి పండితుల సాహిత్యాన్ని అధ్యయనము చేసాడు. ఆ తరువాత కాశీ వెళ్లి సంస్కృత పండితుల వద్ద వివిధ శాస్త్రాల అధ్యయనము చేసాడు. ఆ తరువాత విజయవాడ వచ్చి తన సాహితి కృషి ప్రారంభించాడు. తన మేనమామ అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రి గారితో కలిసి ఆశు కవిత్వము అవధాన ప్రదర్శనలలో పాల్గొన్నాడు.

కళాకారుని ఊహలు, భావాలు, సృజనాత్మకతకు ప్రాధాన్యమిచ్చే కళారూపం భావుకత. 18వ శతాబ్దంలో జర్మనీ, ఫ్రాన్సు దేశాలలో వికసించిన ఈ కళాప్రక్రియ చిత్రకారులను, రచయితలను శిల్పులను కవులను గాఢంగా ప్రభావితం చేసింది.

పాశ్చాత్యదేశాలలో పరిమళించిన ఈ భావుకతను రాయప్రోలు తెలుగులో విరజిమ్మాడు. సంస్కృత రచనలపై అతిగా ఆధారపడిన తెలుగు కవిత్వాన్ని స్వతంత్ర రచనలవైపు మళ్ళించాడు. అయితే రాయప్రోలుది గ్రుడ్డి అనుకరణ కాదు. తెలుగు, సంస్కృత భాషా పటిమను ఆయన విడలేదు. మన సమాజానికి అనుగుణంగా భావుకతను అల్లి తెలుగు కవితకు క్రొత్త సొగసులు అద్దాడు. రాయప్రోలు గొప్ప జాతీయవాది. తెలుగు జాతి అభిమాన రచయత. ఆయన దేశభక్తి గేయాలు ఎంతో ఉత్తేజకరంగా ఉంటాయి.

ఈయన రచనలు ప్రధానంగా ఖండ కావ్యాలు, తృణ కంకణము, ఆంధ్రావళి, కష్టకమల, రమ్యాలోకము, వనమాల, మిశ్రమంజరి, స్నేహలతా దేవి, స్వప్నకుమారము, తెలుగు తోట, మాధురీ దర్శనం, రూపనవనీయతం మొదలైనవి .

అనువాద రచనలలో అనుమతి, భజగోవిందము, సౌందర్య లహరి, దూత, మత్తేభము, లలిత, మధుకలశము మొదలైనవి. వాల్మీకి రామాయణము ,సుందరకాండలను గేయరూపములో అత్యంత రమణీయముగా రూపొందించారు.

ఈయన 1913లో రాసిన 'తృణకంకణం'తో తెలుగు కవిత్వంలో 'నూతన శకం' ఆరంభమైనదని అంటారు. ఇందులో ఈయన అమలిన శృంగార తత్వాన్ని ఆవిష్కరించాడు. ప్రేమ పెళ్లికి దారితీయని యువతీయువకులు స్నేహితులుగా మిగిలిపోవడానికి నిర్ణయించుకున్న ఇతివృత్తంతో ఖండకావ్య ప్రక్రియకు అంకురార్పణ చేశాడు.

అయితే రాయప్రోలుది గ్రుడ్డి అనుకరణ కాదు. తెలుగు, సంస్కృత భాషా పటిమను ఆయన విడలేదు. మన సమాజానికి అనుగుణంగా భావుకతను అల్లి తెలుగు కవితకు క్రొత్త సొగసులు అద్దాడు. రాయప్రోలు గొప్ప జాతీయవాది. తెలుగు జాతి అభిమాని. ఆయన రచించిన దేశభక్తి గేయాలు ఎంతో ఉత్తేజకరంగా ఉంటాయి.

అలా రాయప్రోలు సుబ్బారావు రాసిన గీతాలలో అందరినోళ్లలోనూ బాగా నానిన "జన్మభూమి" గీతంలో తెలుగుదనం, జాతీయాభిమానం, గత వైభవ సంకీర్తనం, ప్రబోధం లాంటివి తొణికిసలాడుతుంటాయి. ఇప్పటికీ ఈ గీతం ఉత్తమ దేశభక్తి ప్రబోధంగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదు.


రాయప్రోలు సుబ్బారావు మొదటి చూపులోనే చూపరులను ఆకట్టుకుంటారని ప్రతీతి. తమ బెట్టుతో, బింకంతో, ఠీవితో, పల్లెవాటుల వయ్యారంతో, చెక్కుచెదరని క్రాఫింగ్‌తో నిండుగా ఉండేవారు. ఐతే ఒక పక్క కవిత్వంలో మన వంటి ధీరులింకెందునూ లేరని, ఏదేశమేగినా జాతిగౌరవం నిలపాలని వ్రాస్తూనే, మరొక పక్క తెలంగాణలో ప్రజలు రాజ్యంతో వీరోచితంగా పోరాడుతూండగా నైజాం రాజ్యాన్ని పొగుడుతూ రగడ రచించారన్న పేరు మూటకట్టుకున్నారు. తెలుగు సీమ సొగసును, తెలుగువారి ఆచారాలను భాష సౌకుమార్యన్ని, భావ గంభీరలతో పాటు ఆంధ్ర ప్రాభవాన్ని మనోహరముగా చక్కని పదాల కూర్పుతో రమణీయముగా గానము చేసిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు గారు 1921లో ఉస్మానియా విశ్వ విద్యాలయములో తెలుగు శాఖలో వివిధ హోదాలలో పనిచేశారు. వరంగల్లు కాలేజీ ప్రిన్సిపాల్ గాను, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయములో తెలుగు శాఖాధిపతిగా పనిచేశారు. ఆ విధముగా దాదాపు 38 సంవత్సరాలపాటు పలు విద్యాసంస్థలలో వివిధ హోదాలలో పనిచేసి 1959 లో సికింద్రాబాద్ లోని మారేడ్ పల్లి లో స్థిరపడ్డారు.


నవ్య సాహిత్య పరిషత్ అధ్యక్షునిగా, ఆంధ్ర పండిత పరిషత్ అధ్యక్షునిగా, రేడియో సలహా సమితి, ఫిలిం సెన్సార్ బోర్డు ,కేంద్ర, రాష్ట్ర సాహిత్య అకాడమీ సలహా సంఘ సభ్యునిగా విశేష సాహితి సేవలు అందించిన వ్యక్తి రాయప్రోలు సుబ్బారావుగారు. 1965 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది,తెలుగు సాహితి లోకములో భావ కవిత్వ యుగ కర్తగా కిర్తించబడ్డ రాయప్రోలు సుబ్బారావు గారు 1984,జూన్ 30న సికింద్రాబాద్ లో తుది శ్వాస విడిచారు. వారి రచనలు నేటి యువ రచయితలకు ఆదర్శము, నూతన స్ఫూర్తిని ఇస్తాయి.

# బడుగు జీవుల బతుకు చిత్రణ.. భూతం ముత్యాలు సాహిత్యం

వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యానికి పరిచయం లేని నుడికారాన్ని, పదజాలాన్ని, యాసని, భాషని ఒక దశాబ్దాన్ని కుదిపివేసిన దళిత సాహిత్యం సమాజానికి అందించింది. దున్న ఇద్దాసు, జాషువా, కుసుమ ధర్మన్న, జాలా రంగస్వామి, భాగ్యరెడ్డి వర్మ లాంటి సాహితీ వేత్తలు మొదలు మద్దూరి నగేష్‌బాబు, కలేకూరి ప్రసాద్, పైడి తెరేష్‌బాబు, నాగప్పగారి సుందరరాజు, ఎండ్లూరి సుదాకర్ ,వేముల ఎల్లయ్య పసునూరి రవీందర్ వరకు ఎందరో దళిత చైతన్య స్పృహతో రచనలు చేస్తున్నారు. ఈ కోవలోనే దళిత సాహిత్యంలో తనదైన ముద్ర వేసిన బలమైన రచయిత భూతం ముత్యాలు.


అసమానత్వమే హిందూమతం యొక్క ఆత్మ అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అన్న మార్క్స్ మాట ఏదేశానికైనా వర్తిస్తుందేమోగాని ఈదేశంలో మాత్రం మానవ సంబంధాలని కూడా నియంత్రిస్తున్నవి కుల సంబంధాలే అంటారు. అంబేద్కర్ భావజాలం పునాదిగా దళిత సాహిత్య తాత్వికత ఏర్పడింది. ఇది కేవలం భావంలోనే కాక దళిత వాడలలో మాట్లాడే జీవద్భాష కూడాదళిత కవుల చేత రికార్డు చేయబడుతున్నది. ఇలా దళితుల భాషకు పట్టం గడుతున్న కవి, రచయిత భూతం ముత్యాలు. భూతం ముత్యాలు జూన్ 10వ తేదీ 1971లో నాంపల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో భూతం మల్లయ్య, మల్లమ్మ దంపతులకు జన్మించారు. ఒకటి నుండి 3వ తరగతి వరకూ తిరుమలగిరిలో 4 నుండి ఇంటర్ వరకూ దేవరకొండలో, డిగ్రీ హైదరాబాద్‌లోని ప్రభుత్వ కళాశాలలో, బిఇడి నల్లగొండ లో పూర్తి చేశారు. హైదరాబాద్‌లో డిగ్రీ






చదివే రోజుల్లో ఖర్చుల కోసం సాయంత్రం వేళల్లో రిక్షాలాగడం, హోటళ్లలో పని చేశారు. తన బాల్య దశ నుండే తండ్రి రిక్షా కార్మికుడు, అమ్మ దినసరి కూలీ. ఇండ్లల్లో పాచి పని చేసేది. కులము మాల. కులవృత్తి మాలభేగరి. ఊరిలో ఎవరైనా చనిపోతే వారికి బొందలు తోడడం లేదా వారికి కాష్టం




పెట్టడం వారికి వతనుగా వచ్చిన ఏడు తన అమ్మ ఈ వృత్తి చేసేది.తాను పెరిగిన వాతావరణం తాను పడిన కష్టాలు, అనుభవించిన అవమానాలే భూతం ముత్యాలు సాహిత్యానికి ఇతివృత్తాలు. ఎన్నో కష్టాల కోర్చి చదువుకొని నేడు ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు.

ప్రముఖ కవి వేముల ఎల్లయ్య ప్రోత్సాహంతో ఆయన సాహిత్య రంగంలో ముందుకు సాగుతున్నారు. ప్రాథమిక పాఠశాలలో చదివినప్పటి నుండి కవితలు, రచనలు చదివేవారు. గురజాడ అప్పారావు ముత్యాల సరాలు , దేవరకొండ బాలగంగాధర్ తిలక్ , కాళోజీ నారాయణరావు రచనలు ఆయనపై ప్రభావం చూపాయి. కలెకూరి ప్రసాద్ రచించిన గోస, బాధ రచనలు కూడా ఆయన ఇష్ట పడి చదువుతుంటారు. భూతం ముత్యాలు కవి, రచయిత, పరిశోధకుడు గా మాత్రమే కాదు చిత్ర కారుడిగా కూడా తన బహుముఖ ప్రజ్ఞను చాటుతున్నారు. తానుబాల్యదశ నుండే మంచి ఆర్టిస్టు .డిగ్రీ కళాశాల స్థాయిలో తాను గీసిన చిత్రానికి బహుమతి పొందారు. ఇప్పటికే తన పాఠశాలలో, తాను పనిచేసిన మండలంలోని కొన్ని పాఠశాలల్లో తాను గీసిన చిత్రాలు చెక్కు చెదరకుండా వున్నాయి.

భూతం ముత్యాలు కవిత్వం తో పాటు అనేక నవలలు, కథాసంపుటాలు ఇతర ప్రక్రియలలో రచనలు వెలువరించారు. 2003 లో దుగిలి దళిత కవిత్వం రచించారు. ఇందులో దళితుల జీవితాలు, సంస్కృతి భాష ను చక్కగా చిత్రించారు. ఈ పుస్తకంలో ఉన్న గొంతు, బర్రె కవితలు ఆంగ్లంలోకి అనువదించబడ్డాయి. 2004 లో సూర (దళిత జీవితం రెండు తరాల




కుటుంబ వ్యధ) అనే నవలను రాసారు. ఇందులో తల్లిదండ్రులు పేదరికంలో ఉంటూ అన్ని రకాలుగా నష్టపోయినా వారికున్న పుత్రుడు మాత్రం కష్టపడి ఉన్నతస్థాయికి ఎదుగుతాడు . సూర నవలని ఆత్మ కథనాత్మక శైలిలో రాసారు. తన చుట్టూ అల్లుకున్న జీవితాలు, వలస బతుకులు, బతుకుదెరువు ఊగిసలాట, దళితుల అణచివేత, కులవృత్తుల ధ్వంసం, సాంఘిక బహిష్కరణ దళితుల జీవితాల్లో నిత్యకృత్యాలే. అలా జీవిత యదార్థ గాదే ఈ నవల పేర్లు, పాత్ర పేర్లు. ప్రాంతం పేరు కల్పితమైనా రచయిత జీవిత సంఘటనల రూపమే ఈ నవల. అంబేద్కర్ ఆలోచనా విధానం, గ్రామాల్లో మార్పు రానంతవరకూ రూపుదాల్చదు. అలా జరగాలంటే కులాంతర వివాహాల ప్రోత్సాహం, కులనిర్మూలన, ఇతర మత స్వీకరణ, తమ అస్థిత్వాన్ని తెలపడం, నిల్పుకోడం, అవాంతరాలెన్నైన ఎదురొడ్డి నిల్వడం ఇదే ఈ నవల సారం. ఐతే దళిత నవలల్లో కనిపించని ఒకే ఒక అంబేద్కర్ ఆశయం కులాంతర వివాహం ఈ నవలలో కానవస్తుంది.ఈ పుస్తకాన్ని కాకతీయ యూనివర్శిటీ తెలుగు 4వ సెమిస్టర్‌లో ఒక సబ్జెక్టుగా పెట్టారు.

2007లో పురుడు (మాలల సంస్కృతి , జీవితాల గురించి) రాశారు. 2010లో బేగరి కథలు ( దళిత మైనార్టీల గురించి ) రాశారు. ఇందులో రజియా పేద ముస్లిం మహిళ ఎదుర్కొన్న జీవిత కష్టాల గురించి రాశారు. "భూతం ముత్యాలు రాసిన 'బేగరి కథలు' సంపుటిని 'గుంపు' సాహితీ సంస్థ ప్రచురించింది. ఈ కథల్లో ముత్యాలే చెప్పినట్టు "2000 సంవత్సరంనుండి సమాజంలో వస్తున్న పరిణామాలు, ఆర్థిక అసమానతలు, గ్రామీణ నేపథ్యం, అణగారిన కులాలు, జీవన సమరంలో వారి ఆశలు ఆవిరి అవుతున్న తీరు, రిజర్వేషన్లు, పెద్దకులాలు మతమార్పిడితో దోచుకుంటున్న తీరు, గ్రామీణులపై గ్లోబల్ ప్రభావం, బతకనీకి దిగజారుతూ పై కులాల అవసరాల కోసం మారుతున్న తీరు'ను సమగ్రంగా చర్చించడం జరిగింది." అని డా. బెల్లి యాదయ్య అభిప్రాయపడ్డారు. 2012లో ఇగురం అనే నవల రాశారు. ఇవి సమాజంపై ఎంతో ప్రభావం చూపాయి. 2013లో మాండలికం (తెలంగాణ కుల వృత్తి పదకోశం) అనే డిక్షనరీని రాశారు. 2014లో బుగాడ కథలు (దళిత జీవితాలను ఉన్నది ఉన్నట్లుగా ఆవిష్కరించిన కథలు) రాశారు. ఇందులో మహిళల కష్టాలు, దు:ఖాలను వివరించారు. 2015లో నియతి ( నా ఆటో గ్రఫి ) ని రాశారు.తను, తన చుట్టూ అల్లుకుని వున్న మనుషులు మాట్లాడే సజీవ మాండలీకంలో రాసిన కథలు ఇవి. ఈ సంపుటిలో ఉన్న మొత్తం 16 కథలూ కూడా తెలంగాణాలోని తన ప్రాంతపు మాండలీకంతో మమేకమై రాసారు భూతం ముత్యాలు. మట్టి మనుషల జీవితాలు పచ్చి పచ్చిగా మాండలీకపు సొంపుతో పాఠకుడి మనసును గాఢంగా హత్తుకుంటాయి. అలాగే 2016 లో మొగలి నవల, 2017లో మాలవారి చరిత్ర, 2018 లో చదువు నాటకం రాసారు.

భూతం ముత్యాలు రచనలలో మొగలి నవలలో వాడ భాష సౌందర్యం తొనికిసలాడుతది. పదజాలం,పలుకుబడి, నుడికారం, పదవిన్యాసం జవజవలాడుతది. ముఖ్యంగా వాడ భాష వాడుకలో వారిది అందజేసిన చేయి. వాడ మనుషుల వేషధారణ, వేశబాషలు, జీవన విధానాన్ని, వారి కుటుంబ ఆచారాలు, సంస్కృతి సాంప్రదాయయాలు మన కళ్ల ముందు వుంచుతారు రచయిత . వాడలో వారి దైనందిన జీవన విధానాన్ని అతని రచనలలో మనం చూడవచ్చు. అలాగే పదజాలం లో తెలంగాణ భాష నుడికారం, పలుకుబడి సామెతలు విరివిగా ఉపయోగించి పాఠకుల మది చూరగొంటాడు. ఇది తను దళితుడైనందునే వారి ఇతి బాధలను స్వియానుభవంతో అక్షరబద్ధం చేసాడు.

భూతం ముత్యాలు సాహితీ వేత్తగా, ఉత్తమ ఉపాధ్యాయుడుగా అనేక పురస్కారాలు అందుకున్నారు. 2003 విద్యాశాఖ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు , 2017 జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2017 జూన్ 02 జిల్లాస్థాయి తెలంగాణ రాష్ట్ర సాహిత్య పురస్కారం పొందడం జరిగినది.

అలాగే ప్రస్థానం పత్రిక లో ప్రచురణ పొందిన వ్యాసానికి పురస్కారం లభించింది. కొన్ని కథలకు పారితోషికాలు అందుకున్నారు. తెలుగు విశ్వ విద్యాలయం లక్ష పదాల మాండలిక పదకోశ నిర్మాణంలో నల్లగొండ జిల్లా ప్రతినిధిగా సేవలందిస్తున్నారు. ఈనెల 28న తెలుగు విశ్వ విద్యాలయం సాహిత్య పురస్కారం అందుకోనున్నారు. వీరి నుండి మరిన్ని ఉత్తమ కావ్యాలు రావాలని ఆకాంక్ష.



- డాక్టర్ సాగర్ల సత్తయ్య
7989117415

# రాజ్యాంగం అంటే విలువలేదు

# గవర్నర్ అంటే గౌరవం లేదు

- దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వాక్యాలు
- కేటీఆర్,హరీష్ సమర్థించడంలో అర్థం ఎంటి
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసిన ఎమ్మెల్యే నాయిని
- కేటిఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం




**విశ్వంభర, వరంగల్:** అసెంబ్లీలో స్పీకర్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వాక్యాలను సమర్పిస్తున్న కేటిఆర్, హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్న చూపు చూస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం రోజున టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని, KUDA చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి కేటిఆర్,జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు, ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యంగా బద్దమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దొంగ యూట్యూబ్ ఛానల్ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు. మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు, ఉద్యమకారులను, వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడు తున్నారని, మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అసెంబ్లీలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. కెసిఆర్, కేటిఆర్‌కి మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల,బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు.జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్,హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద మూగ, చెవిటి వదువరుల వివాహం



**విశ్వంభర, ఎల్బీనగర్:** జగిని ఫర్ని చర్స్ అధినేత జగిని శ్రీనివాస్, యడ వెల్లి బాలరాజు, రూపాయి ఫౌండేషన్ చైర్మన్ నాగమల్ల అనిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో సైదాబాద్ డివిజన్ ఎస్బి హెచ్ కాలనీలోని శ్రీనివాస కమ్యూ నిటీ హాల్‌లో నిరుపేద మూగ, చెవిటి వదూవరుల వివా హాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిని శ్రీనివాస్, నాగమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ చెవిటి మూగ దంపతులు వారి పెళ్లికి సహాయం చేయాలని మమ్మల్ని సంప్రదిం చగా వారికీ పెళ్లి బట్ట లు, తాళి, మట్టెలు అందజేసి వేద పండితుడి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా పెళ్లి జరిపామని అన్నారు. చెవిటి, మూగ దంపతుల వివాహం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కుల మతాలకు అతీతంగా ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద, దివ్యాంగ వదూవరులు వారి పెళ్లి కోసం మమ్మల్ని సంప్రదిస్తే వారి వివాహన్ని దగ్గరుండి జరిపిస్తామని తెలిపారు. నిరుపేద జంటలు ఒక్కటి కాదు వంద పెళ్లిళ్లకు కూడా మా స్వంత ఖర్చుతో వివాహం జరుపుతామని అన్నారు.రాంసేవా సమితి సభ్యులు విజయ్ కుమార్, నర్సింహా రావు, నీల వెంకటేష్,సురేష్,బాలరాజు,శ్రీదర్,విశ్వ హిందూ పరిషత్ బాద్యులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

## నాణ్యమైన రుచులతోనే మనుగడ

- ప్రముఖ సినీ నటి అనన్య నాగల్ల
- స్వీట్ వన్ స్వీట్ హౌస్ ప్రారంభం



**విశ్వంభర, హయత్‌నగర్:** భోజన ప్రియులకు రుచికరమైన స్వీట్లు అందజేసినప్పుడే షాపు మనుగడ సాగిస్తాయని ప్రముఖ సినీనటి అనన్య నాగల్ల అన్నారు. ఆదివారం నూతనంగా ఏర్పాటుచేసిన “స్వీట్ వన్ స్వీట్ హౌస్” సాంప్రదాయ రుచులు ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై స్వీట్ హౌస్ ఎండి.ఎన్. శంకర్ నారాయణతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన తీపి తినుబండారాలను అందించాలని షాపు నిర్వాహకులకు సూచించారు. స్వీట్ హౌస్ ఎండి. ఎన్.శంకర్ నారాయణ మాట్లాడుతూ నగరంలోని వనస్థలిపురంలో మొదటి బ్రాంచ్ చింతల్ ప్రధాన రహదారి వద్ద రెండో బ్రాంచి ప్రారంభించామని అన్నారు. కస్టమర్ దేవుళ్లకు రుచి,శుచి తో తినుబండారాలను అందజేస్తూ మెరుగైన సేవలను అందజేస్తామని తెలిపారు. సుమారు 50 పైగా స్వీట్లను స్వయంగా తయారుచేసి అమ్మడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేవం. గౌరీశ్, మిత్రులు ఆర్.వాసు,భాను ప్రసాద్ జె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నం.118తో కన్వీనియన్స్ డీడ్‌లపై

# అవగాహన లేని అజ్ఞాని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ప్రజలు కన్వీనియన్స్ డీడ్‌లు వద్దు అని అంటుంటే.. అవే ఇప్పిస్తానని మోసపు మాటలా**



**విశ్వంభర, ఎల్బీనగర్:** జీవో నం. 118 పేరిట ఇచ్చిన కన్వీనియన్స్ డీడ్‌ల విషయంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కనీస అవగాహన లేని అజ్ఞాని అని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. జీవో నెంబర్ 118 విషయంలో సోషల్ మీడియాలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ఆరోపణలు నేపథ్యంలో వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ, చెన్నగోని రవీందర్ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, కేవీయన్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ కన్వీనియన్స్ డీడ్‌ల వల్ల తమ భవనాలకు విలువ లేకుండా పోయిందని, మాకు కన్వీనియన్స్ డీడ్‌లు వద్దు అని కాలనీ వాసులందరూ ముక్తకంఠంతో కోరుతుంటే ఎమ్మెల్యే మాత్రం వాటినే ఇప్పిస్తానంటూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ఆరు నెలల్లో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరిస్తానని లేకపోతే రాజీనామా చేస్తానంటూ గెలిపించిన ప్రజలకు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆరేండ్లు గడిచినా ఇంకా జీవో నం.118తో రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరిస్తానంటూ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలను ఎన్నిసార్లు, ఎన్నేళ్లు ఇంకా మోసం చేస్తావు అని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. తప్పుల తడకగా చెల్లని కాగితాలతో కన్వినెన్స్ డీడ్‌లు వద్దని శాశ్వత పరిష్కారం చూపాలని మధుయాష్కి గౌడ్‌ని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ ప్రజలు కోరుతున్నారని, పరిష్కరించేందుకు మధు యాష్కీ కృషి చేస్తుంటే అక్కసుతో ఎమ్మెల్యే తన అనుచరులతో చిల్లర ఆరోపణలు చేయిస్తున్నాడని విమర్శించారు.కన్వినెన్సీలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే అనుచరులు అమాయకుల వద్ద డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. త్వరలో వారి బండారం బయటపడుతుందన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి నికేష్, క్యాంపెనింగ్ కమిటీ ఎగ్జి క్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్, వింజమూరు శ్రావణ్ రెడ్డి, శశిధర్ రెడ్డి, సూర్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ నాయక్ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



**విశ్వంభర, ఎల్బీనగర్:** సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికం గా ఉపశమనం పొందగలు గుతున్నారని, ప్రవేటు ఆసు పత్రులలో చికిత్స పొందుతు న్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపె యిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ ని సంప్రదించగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. మన్సూరాబాద్ డివిజన్‌కు చెందిన షాయిన్ భేగం (రూ.60 వేలు), అహ్మదీ బేగం (60వేలు), లక్ష్మీ భాయి (60వేలు), బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన కొత్త కావ్య (35,500/-) లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ , ఎస్కే మున్నా, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హిల్స్ కాలనీలోమహిళా దినోత్సవ వేడుకలు




**విశ్వంభర, సరూర్ నగర్:** ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో అభ్యుదయ మహిళా మండలి అసోసియేషన్ అధ్యక్షురాలు సి. పుష్పలత రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలమే మహిళా అని, మహిళలేనిదే మానవ మనుగడ లేదని అన్నారు. స్త్రీలు సమాజానికి వెన్నుముక లాంటి వారని, కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ లింగ సమానత్వం లేదు అని, లింగ సమానత్వం గల సమాజాన్ని నిర్మించేందుకు అందరం ముందుకు రావాలని అన్నారు. నేటి మహిళ అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. భవిష్యత్తులో కూడా అభ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తామని, పేదవారిని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సెక్రటరీ - డా. అర్చనా రెడ్డి, ట్రెజరర్ - కే. కృష్ణవేణి, వైస్ ప్రెసిడెంట్ జి. గీతారెడ్డి, పి. విజయలక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

# సభ్యత్వం రద్దు చేయాలి: కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి అని రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ లోని అంబేద్కర్- జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్‌కు ఉన్న గౌరవాన్ని కించపరిచేలా అహంకారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడారని విమర్శించారు. అతని సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పదవికి కనీస గౌరవం మర్యాద ఇవ్వాలన్న సంస్కారం బీఆర్ఎస్ వాళ్లకు లేదు అని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించడంతోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో జీరో సీట్లు ఇచ్చినప్పటికీ బుద్ధి రాలేదని విమర్శించారు. దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి అని మోసం చేసిన కెసిఆర్.. ఇప్పుడు దళితుడైన స్పీకర్ ను కూడా బెదిరిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, డివిజన్ అధ్యక్షులు నర్సింహా యాదవ్, క్యాంపెనింగ్ కమిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్, శశిధర్ రెడ్డి, వేణుగోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, పన్యాల జయపాల్ రెడ్డి, గణేష్, రమేష్ నాయక్, సాయి నికేష్, శ్రావణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## హరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పెద్ది శ్రీనివాసులు గుప్తా



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఆర్కే పురం డివిజన్ హరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పెద్ది శ్రీనివాసులు గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. 2025-2028 వరకు అధ్యక్షులుగా కొనసాగుతారు. ప్రధాన కార్యదర్శిగా నోముల మురళీ, కోశాధికారిగా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా దుబ్బ అనిల్ కుమార్ గుప్తా, అల్వాల శ్రీధర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మరం యాది రెడ్డి, తాళ్ళపల్లి వంశి గుప్తా, శ్రీనివాసరావు, లింగయ్య, కల్చరల్ సెక్రటరీ యాదగిరి, సత్తిరెడ్డి, శశిధర్, జాయింట్ సెక్రెటరీ ఎన్నికైనారు. శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్ నెంబర్-1లో ఉన్న వాటర్, డ్రైనేజ్ సమస్యను , కాలనీలో ఉన్న ఏ సమస్యలనైనా నా దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మాజీ అధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాడేపల్లి వెంకటేశం, శేఖర్ రెడ్డి, సుదర్శన్, ఎన్నికల అధికారిగా రంగాచార్యులు, సుమారు 150 మంది కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**విశ్వంభర, యాచారం:** ఆర్య వైశ్య సంఘం యాచారం మండల అధ్యక్షులు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రొద్దుటూరు సురేందర్ గుప్త, విశంశెట్టి సంతోష్ గుప్త , గుద్దేటి ప్రవీణ్ కుమార్ గుప్త, వీరబొమ్మల మనోహర్‌గుప్త పాల్గొన్నారు.

## 118 జీ.ఓ.విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:** 118 జీ.ఓ.విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం హయత్ నగర్ డివిజన్ కమర్షియల్ టాక్స్ కాలనీ నందు జైహింద్ పార్కు కాలనీలో పర్యటించారు.బ్లడ్ బ్యాంక్ కాలనీ,సిటిఓ కాలనీ,ఖాది బోర్డు కాలనీ,కమర్షియల్ టాక్స్ కాలనీ,వాసవి కాలనీల వాసుకు సరిఅయిన డ్రైన్ ఔట్ లేట్ లేక మురుగునీరు మొత్తం రోడ్ల మీద పొంగిపొర్లుతున్నాయి అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.మంచి నీటిసౌకర్యం, సీ.సీ.రోడ్లు,కరెంటు స్తంభాలు నిర్మించాలని కోరారు.సుధీర్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనే పనులకు త్వరలో శ్రీకారం చుడతామని, దశలవారీగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రెండు రోజుల క్రితం మేము పార్కుల్లో పర్యటించనప్పుడు ప్రజలు మమ్మల్ని మిగతా కన్వియన్స్ డీడ్ లు కూడా ఇప్పించాలని కోరడం జరిగింది.ఆ విషయంలో మేము ముఖ్యమంత్రిని కలుస్తాము అని చెప్పగానే, విషయం తెలుసుకున్న మధుయాష్కీ వెంటనే మరుసటి రోజు మార్నింగ్ వాక్ పేరిట ఆ కాలనీ నందు పర్యటించి నేను కూడా ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్తా అని చెప్పడం విడ్డురం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని మిగతా కన్వియన్స్ డీడ్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని అన్నారు.దీనికి పూర్తిగా నైతిక బాధ్యత కాంగ్రెస్ పార్టీ భరించాల్సి ఉంటుందని,కావున ప్రజా ఆందోళనకు గురికావొద్దు అని అంటే వెంటనే మిగిలిన వారికి కన్వియన్స్ డిడ్ లు ఇవ్వాలని హెచ్చరించారు. మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మాజీ అధ్యక్షులు మల్లేష్, మల్లీశ్వరి రెడ్డి,భాస్కర్ సాగర్,గుజ్జ జగన్ మోహన్,పరమేష్,యనాల కృష్ణ రెడ్డి,సైలాబ్,నగేష్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ



**విశ్వంభర, కేసముద్రం:** కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్‌లో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు సునిత-దస్రూ నాయక్ కుమార్తె నందిని - బాలకృష్ణ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ ఆశీర్వదించారు. వారితో పాటు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధా, రాష్ట్ర ఓబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి, కిసాన్ సెండ్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, గుజ్జునూరి బాబురావు, విలేజ్ కేసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, తరాల సుధాకర్, ఎలేందర్,సుమన్, తదితరులు ఉన్నారు.

## కిరాణ షాపుల్లో రేషన్ బియ్యం అమ్మితే చర్యలు తప్పవ్



**విశ్వంభర, చింతపల్లి:** జాతీయ ఉత్పత్తి పథకం ద్వారా అందుతున్న రేషన్ బియ్యాన్ని కిరాణా షాపు యజమానులు తక్కువ ధరకు కొని అత్యధిక ధరకు అమ్మడం నేరమని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటి తాహసిల్దార్ మాచన రఘునందన్ తెలిపారు. ఆదివారం రోజు ఆయన చింతపల్లి మండల కేంద్రంలోని పలు కిరాణా దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కిరాణా దుకాణాలు రేషన్ బియ్యం దందాకు కేరాఫ్ అడ్రస్ గా మారితే అట్టి దుకాణాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేషన్ బియ్యం దందా చేసి అనవసరంగా అప్రతిష్ట పాలయ్యే కంటే మేము రేషన్ బియ్యం కొనము, అమ్మము అని బోర్డు పెట్టుకునే పరిస్థితి కొని తెచ్చుకోవద్దన్నారు. కిరాణా షాపుల్లో రేషన్ బియ్యంను కొనడం, అమ్మడం దందా జరుగుతుందని తమకు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. కొన్ని అనుమానిత దుకాణాలపై తనిఖీలు చేసి ఎలక్ట్రికల్ తూనికల మిషన్, స్టాక్ ను సీజ్ చేసామని ఆయన తెలిపారు.

## నారా దేవాన్స్ రికార్డ్ బ్రేక్ చేస్తూ
# సరికొత్త రికార్డ్ సాధించిన కార్తికేయ

- వేగంగా పావులు కదుపుతూ చెక్ మేట్‌లు
- 9 నిమిషాల 41 సెకండ్‌లతో చెస్‌లో ప్రపంచ రికార్డు




**విశ్వంభర, నల్గొండ:** 180 చదరంగం బోర్డులపై ఏకధాటిగా.. అత్యంత వేగంగా పావులు కదుపుతూ...కేవలం 9నిముషాల41సెకను లలో చెక్ మేట్ లు పెట్టి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన 10 సంవత్సరాల చిచ్చర పిడుగు గుండా కార్తికేయ. గతంలో ఇదే సమస్యను 11:59 నిమిషాలలో పరిష్కరించి ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్స్ రికార్డును బ్రేక్ చేస్తూ కార్తికేయ ఈ ఘనతను సాధించి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పి నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించాడు. మిర్యాలగూడ పట్టణం లోని మహా టీవీ రిపోర్టర్ గుండా మహేష్, చంద్రకళ దంపతుల కుమారుడైన 10ఏళ్ల కార్తికేయ స్థానిక సంస్కృతి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి లో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంపిటీషన్ లో ఈ ఘనత సాధించాడు. నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులుగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు, అడ్వుకేటర్ ఆశ, అంకిత్ గౌడ్, అరవిందల సమక్షంలో ఏర్పాటుచేసిన ప్రతిభా పరీక్షలో 9:41 నిమిషాలలో ఘనత సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అతని ప్రతిభను గుర్తిస్తూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ ధ్రువీకరణ సర్టిఫికెట్, రివార్డు ను అందజేశారు. చిన్నతనం నుండే చెస్ క్రీడపై కార్తికేయ ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఆన్లైన్ కోచింగ్ ఇప్పించారు. అనంతరం ఇటీవల మిర్యాలగూడ లో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, కోచ్ మాశెట్టి దివ్యశ్రీ ఏర్పాటు చేసిన డైమండ్ చెస్ అకాడమీలో నాలుగు నెలలుగా శిక్షణ పొందుతూ రాటుతేలాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే అత్యంత మేధా సంపత్తితో ఆడే చదరంగంలో ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. ఆటలు మరింత నైపుణ్యం పొంది ప్రపంచ స్థాయి గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. చిన్నారిని ప్రతిభావంతుడిగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను, కోచ్ దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు అకాడమీ నెలకొల్పిన దివ్యశ్రీని, ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డి సిద్ధార్థ,లయన్స్ క్లబ్ సభ్యులు మాశెట్టి శ్రీనివాస్, గీత, పల్లి రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్



**విశ్వంభర, నందిగామ:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్.షాద్ నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రతి గ్రామము ప్రతి పల్లెను సొంత ఊరుగా భావించి ప్రగతి పదంలో ముందుకు సాగుతున్నటువంటి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్‌కు రుణపడి ఉంటామని నర్సప్పగూడ గ్రామ ప్రజలు తెలిపారు. నర్సప్పగూడ గ్రామంలో ఎస్సీ వాడలో ఎస్సీ సబ్ ప్లాన్ ని ధుల కింద రూ. 21 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పల్లెలను పట్టణాలను తీసి పోని విధంగా అభివృద్ధికి బాటలు వేస్తున్నమని ఎమ్మెల్యే నర్సప్పగూడ గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జగ్గ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్,అడ్వకేట్ కోడిచెర్ల శ్రీనివాసులు,నరేందర్,అశోక్,సుధాకర్,శ్రీశైలం, రవి,యాదయ్య, శేఖర్, బాలరాజ్, శేఖర్, కొంగర యాదయ్య, నందు,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలు దగ్ధం



**విశ్వంభర, నందిగామ:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని, అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు, లోక్ సభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్‌కు తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు. ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, నందిగామ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ ఆధ్వర్యంలో నందిగామ గ్రామం నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల రాములు, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, జంగయ్య, సీతారాములు, సుమన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి

- న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ
- హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్



**విశ్వంభర, మిర్యాలగూడ:** విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో తమ స్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల శివలీల, ఫౌండేషన్ సభ్యులు ఏర్పుల మహేశ్వర రావు, గజల స్వరూపా రాణి, ఆర్ఎంపీ దాసోజు కృష్ణమా చారి, బాల మాధవి ఆర్థిక సాయంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జయ రాజ్‌తో కలిసి నిర్వహించారు. అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు అసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు. విద్యార్థులంతా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదువుకోవాలని సూచించారు. నిరంతర ప్రక్రియగా తరగతిలో నేర్చుకున్న అంశాలపై పునశ్చరణ చేపట్టాలని కోరారు. సంబంధిత విషయానికి సంబంధించిన ఉపాధ్యాయుల మార్గదర్శనం తీసుకొని పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని మహాత్మాగాంధీ చెప్పిన సూక్తిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని హమీద్ షేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యురాలు సీహెచ్ లక్ష్మీబాయి, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- ఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి



**విశ్వంభర, కడ్తాల్:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ దళితుడు గడ్డంప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. సందర్భంగా ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి మరియు నాయకులు మాట్లాడుతూ దళిత స్పీకర్ గడ్డంప్రసాద్ ని అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని అన్నారు. స్పీకర్ పదవికి భంగం కలిగేలా జగదీశ్వర్ రెడ్డి మాటలు ఉన్నాయని నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రాజకీయాలలో మరియు ప్రజాస్వామ్యంలో ఇలాంటి అహంకార మాటలు మంచివి కావని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలలో దళితులందర్నీ మభ్యపరిచి అన్ని విధాలుగా మోసం చేస్తే ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక దళితున్ని అసెంబ్లీ స్వీకరుగా చేశామని అన్నారు. అసెంబ్లీ స్వీకర్ గా దళితడుని గడ్డం ప్రసాద్ ని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, మరియు బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ఇలాంటి అహంకార ధోరణి అవలంబించినందుకే తెలంగాణ ప్రజలందరూ అసెంబ్లీ ఎన్నికలలో గద్ద దింపారని అదే విధంగా పార్లమెంటు ఎన్నికలలో గుండు సున్నా ఇచ్చారని గుర్తు చేశారు. వెంటనే దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సోనియమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు జాంగిర్ అలీ, సత్యం యాదవ్, చందోజీ, హిరాసింగ్, కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, మండల్ యూత్ అధ్యక్షులు బోస్ రవి, టౌన్ యూత్ అధ్యక్షులు భాను కిరణ్, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ప్రజాపాలన సభలో పాల్గొన్న కుడా చైర్మన్

- రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంఖుస్థాపన చేశారు



**విశ్వంభర, స్టేషన్ ఘనపూర్** కుడా తరపున 176.00 లక్షలతో సిసి రోడ్డు వెడల్పుకు మంజూరు. స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పర్యటనలో బాగంగా స్టేషన్ ఘనపూర్ శివారు శివుని పల్లిలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన బహిరంగ సభలో మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపనలు చేశారు. ముందుగా వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి, ఇందిరా మహిళా శక్తి బస్సులను ప్రారంభించారు. అనంతరం వివిధ అభివృద్ధి పనులైనటువంటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి రూ.200 కోట్లు మంజూరు. రూ.45.5 కోట్లతో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.5.5 కోట్లతో నూతన డిగ్రీ కాలేజీకి శంకుస్థాపన, దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు, రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.245.25 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, కమిషనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బుక్కెడు నీళ్ల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన



**విశ్వంభర, జూలూరుపాడు:** మండల పరిధిలోని దుబ్బతండ గ్రామంలో తాగటానికి ఇంటి అవసరాలకు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు. ఈ సమస్య ఎప్పటినుండో ఉన్న అధికారులు స్పందించక పోవడంతో ప్రజలు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలియజేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్. సంఘటన స్థలానికి చేరుకుని మీ సమస్యను ఎమ్మెల్యేతో మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని, నిరసనకారులు క్రిందకు దిగి రావాలని కోరారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన మా గ్రామంలోని మంచి నీటి సమస్య తీరలేదని అధికారుల ముందు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పెడచెవిన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ కు సమాచారం ఇవ్వగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో యువకులు ఆందోళన విరమించారు.

## కార్యక్రమాలల్లో పాల్గొన్న చల్లా వంశీచంద్ రెడ్డి దంపతులు



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలోని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి తండ్రి కీ.శే గూడూరు నారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి సతీమణి ఆశ్లేష రెడ్డి హాజరయ్యారు. అనంతరం మండలంలోని ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో హనుమానాయక్ కుమార్తె వివాహంలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల అధ్యక్షులు బిచ్యా నాయక్, జగన్, ఎంగలి ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి నిత్య కళ్యాణం



**విశ్వంభర, భద్రాచలం:** భద్రాచలం లో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే నిత్య కళ్యాణ సేవకు భక్తుల స్పందన భారీగా పెరిగింది. ప్రతిరోజూ ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ పవిత్ర కార్యంలో పాల్గొని భక్తులు తమ ఆధ్యా త్మిక ఆనందాన్ని పొందుతున్నారు. శనివారం, ఆదివారం మరియు పండుగ రోజులలో ఈ సేవకు భక్తుల సంఖ్య మరింత పెరుగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి భక్తి పరవశమవుతున్నారు. అధికారులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనాలకు ప్రత్యేక క్యూలైన్లు, ఆలయ పరిసరాల్లో శుచిత, భక్తులకు తాగు నీరు, ప్రసా దాల పంపిణీ వంటి ఏర్పాట్లు పూర్తిచేశారు. భద్రాచలం దేవస్థానం ప్రతినిధులు మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## శ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో శ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం జరగగా, వెల్లంకి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ వరికుప్పల బాబురావు, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, వరికుప్పల శంకరయ్య, వరికుప్పల సత్తయ్య, వరికుప్పల శ్రీశైలం, వరికుప్పల గోవర్ధన్, వరుకుప్పల భాస్కర్, వరికుప్పల కాశీరాం, పాశం సతీష్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న మండా వెంకటేశ్వరరావు

- ముత్యాల విరాళం అందించిన వెంకటేశ్వరరావు



**విశ్వంభర, భద్రాచలం:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ చీఫ్ జడ్జ్, తెలంగాణ ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్ మండా వెంకటేశ్వరరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన 500 గ్రాముల ముత్యాలను, రూ. 13,000 విలువగల విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవికి అందజేశారు. భద్రాచలం శ్రీ సీతారాములవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, ఆలయ పురోహితుల ఆశీర్వాదం పొందారు. దేవస్థానం అధికారులు మండా వెంకటేశ్వరరావు కి ప్రత్యేక సత్కారం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామివారి దివ్య దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ, “భద్రాచలం శ్రీ సీతారాములవారి ఆశీస్సులతో భక్తులందరికీ శ్రేయోభివృద్ధి కలగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. భద్రాచలం దేవస్థానానికి ప్రముఖ వ్యక్తులు విరాళాలు అందించడం సాంప్రదాయంగా కొనసాగుతుండగా, విరాళం భక్తుల దృష్టిని ఆకర్షించింది.

## వివాహా వేడుకలో పాల్గొన్న ఏనుగు మంజుల రెడ్డి



**విశ్వంభర, గాంధారి:** గాంధారి మండలంలోని గుడిమెట్ శివం ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి డ్రైవర్ మాతు సంఘం మాధోజి రమేష్ రావు మరియు జనగామ అక్షర వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఏనుగు మంజుల రెడ్డి, ఏనుగు నిఖిల్ రెడ్డి మహేందర్ రెడ్డి, సదాశివ నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు, ఏనుగు వెంకట్ రెడ్డి, పైడి రాజేశ్వర్ రెడ్డి, పోసానిపేట రాజా రెడ్డి, పఠాన్ గౌస్ ఖాన్ భాస్కర్ రెడ్డి, బంటు భూమేష్, బోర్ల మాజీ ఎంపీటీసీ పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, పొన్న దేవేందర్, ముదిరాజ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆర్థిక సహాయం అందజేసి జాంబవ మహాసేన



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామ న్నపేట మండలం, నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గతవారం అకాల మరణం పొందగా, నోముల లక్ష్మమ్మ కుటుంబానికి 12000 రూపాయల ఆర్థిక సహాయాన్ని జాంబవ మహాసేన, నీర్నెముల శాఖ అందజేసి అండగా నిలబడింది. ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ, జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల చిరంజీవి ఎమార్పిఎస్ మండల అధ్యక్షులు, చిప్పలపల్లి రవీందర్, నోముల నారాయణ, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్:** చిక్కడపల్లి త్యాగరాయ గానసభ యందు టీ డబ్లు జె ఎఫ్ మరియు ఎచ్‌యుజె వారి ఆధ్వర్యంలో పి రాధిక సభ అధ్యక్షత వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు మరియు ఐ పీ సి మాతృదేవోభవ సంస్థ జాతీయ సలహాదారు డాక్టర్ దేవసేన కి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రిటైర్ ప్రొఫెసర్ (ఓయు జర్నలిజం శాఖ)పద్మజ షా, ఎన్‌డిటీవీ తెలుగు రాష్ట్రాల ఇన్చార్జి, ఉమ సుధీర్, సీనియర్ జర్నలిస్టులు, తులసి చందు, స్వేచ్ఛ, సలేమ, దివ్య,మంజుల,దేవి, వాణి పుష్ప,అజిత, నవీన, సంధ్య, రమాదేవి, భువన, లలిత, సురేఖ, నాగమణి,మనిమాల,విజయ, రోజరాణి తదితరులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనం



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. స్పీకర్కు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిత విజయ్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, కాలే మల్లయ్య, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్,కృష్ణ నాయక్,ఎన్ఎస్‌యుఐ నాయకులు ఫరీద్, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిపల్లి కాల్వ కల్వర్టులు పునర్నిర్మించాలి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డి పల్లి కాల్వపై నాసిరకంగా నిర్మించిన కల్వర్టులను పునర్నిర్మించి, ఫీడర్ ఛానల్ ద్వారా కొమ్మాయిగూడెం చెరువు నింపాలని సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్మారెడ్డిపల్లి కాల్వను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, కాల్వపై గతంలో నిర్మించిన కల్వర్టులు నాసిరకంగా నిర్మించగా శిదిలావస్థకు చేరి కూలిపోయే దశలో ఉన్నాయన్నారు. కొమ్మాయిగూడెం గ్రామం మీదుగా ధర్మారెడ్డిపల్లి కాల్వ పోతున్న చెర్వులోకి ఫీడర్ ఛానెల్ లేకపోవడంతో తరచూ క్రింది గ్రామాల రైతులతో వివాదాలు జరుగుతున్నాయన్నారు. కాల్వలోకి నీరు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. సిపిఎం మండల వ్యాప్తంగా చేసే ప్రజా చైతన్య పాదయాత్రలో ధర్మారెడ్డిపల్లి కాల్వ బాధిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొట్లచెరువు నాగయ్య, ఎర్ర రవీందర్, అంతటి నరసింహ, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం, శానగొండ రాము, జల్లెల మల్లేశం, ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను, అవనగంటి శేఖర్, దావనూరి ప్రశాంత్, జల్లెల నాగరాజు, జల్లెల శివకుమార్, గోలి ఉత్తేజు, జాల నరసింహ, తీర్పాల లింగయ్య, కొండగడప నాగేష్, కొండగడప శేఖరు, మోట శీను, పర్నె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై నిరసన తెలిపి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**విశ్వంభర, పరిగి:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి శాసనసభలో గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించి నందుకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి బస్టాండ్ ముందు బీజాపూర్ నేషనల్ హైవే రోడ్డుపై నిరసన తెలిపి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గడ్డం ప్రసాద్ కుమార్‌ని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అవమానపరిచే విధంగా మాట్లాడడం సరైనది కాదు అని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉప ముఖ్యమంత్రిని బట్టి విక్రమార్కను, స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను నియమించడం సంతోషకరమని అన్నారు. ఈ విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళితుడిని ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి, దళిత బంధు ఇస్తామని చెప్పి మోసం చేసినారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు క్షమాపణ చెప్పాలని చెప్పకుంటే వారిని ఎమ్మెల్యే పదవుల నుండి బర్తరపు చేయాలని అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానపరిచిన జగదీశ్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్తామని, ఎమ్మెల్యే స్థాయిలో ఉండి కక్ష పూరితంగా చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రాబోయే రోజుల్లో కనుమరుగై పోతారని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని కులాలకు ప్రాథమిక కల్పిస్తున్నారని అన్నారు. నీ వెంత నీ పదవి వింత అంటూ అవమానపరిచిన జగదీశ్ రెడ్డిని బర్తరాఫ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.పరశురాం రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శిలు హనుమంతు ముదిరాజ్, నాగులపల్లి రామకృష్ణ, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, పరిగి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌర్య నాయక్, పరిగి మండల ఉపాధ్యక్షులు ఎం.ఆనందం,ఘనేముని శ్రీనివాస్, అన్నపురెడ్డి బల్వంత్ రెడ్డి, నస్కల్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్, ఎండి ఎజాజ్, కుడుముల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్సీ



**విశ్వంభర, కొందుర్గు:** మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన ఎనికెపల్లి రాజ్ కుమార్ గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధ పడుతున్నాడు. ఈ విషయం తెలుసున్న ఎమ్మెల్సి నవీన్‌రెడ్డి మరియు కొందుర్గు బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి రాజ్ కుమార్ ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని దైర్యంగా ఉండాలి అని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, యువ నాయకులు రాములు, గణేష్, రవీందర్, అనిల్ కుమార్, రాకేష్, సతీష్ తదితరులు పరామర్శించారు.

## హాస్పిటల్‌లో ఉన్న స్నేహితునికి ఆర్థిక సాయం



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జంతుక ఈదయ్య గత వారం రోజుల క్రితం మైసిగండి దగ్గర జాతీయ రహదారిపై జరిగిన బైకు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న 1988-89 పదవ తరగతి స్నేహితులు జమ చేసిన 40 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో చుక్క అల్లాజీ, గాజుల చంద్రమౌళి, కోట తిరుమలేష్, భావండ్ల శ్రీనివాస్ తదితర స్నేహితులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్ల సాకారం

- ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**విశ్వంభర, కేశంపేట:** సొంతింటి కల స్వప్నం సాకారం కాబోతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని కేశంపెట్ మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో పోమాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులతో పాటు, కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనక దుర్గమ్మ సహిత శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

- హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**విశ్వంభర, నల్గొండ:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో శ్రీ కనక దుర్గమ్మ సహిత శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గ్రామ కమిటీ వారి ఆహ్వానం మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తదనంతరం ముత్యాలమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.వీరితో పాటు తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,శ్రీ అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ఎడవెల్లి విజయ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ యంపిటిసి ఆలంపల్లి మైసయ్య, మాజీ సర్పంచ్ చిలకల గంగాధర్,మాజీ యంపిటిసి కంచి పాపయ్య,కంచి శ్రీను,ఆలంపల్లి కృష్ణ,దారం యాదగిరి, గణపురం వెంకన్న, జగదీశ్వర్,కోమటి మధు, సోమవారి గూడెం ధర్మా రెడ్డి,సోమవారి గూడెం శ్రీను,షేక్ ముస్తాఫ,అబ్దుల్ కరీం,బుసిరెడ్డి మట్టారెడ్డి, కోడుమూరు నారాయణ రెడ్డి,గజ్జల శివారెడ్డి,పోలోజు రమేష్ చారి,అనుముల కోటేష్,నితిన్, పాశం శ్రీనివాస రెడ్డి మరియు ముప్పారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీవీపీ ఆధ్వర్యంలో పవర్ స్ప్రేయర్ పంపిణి

బీవీపీ కార్యదర్శి సత్యనారాయణ




**విశ్వంభర, మహబూబాబాద్:** భారత్ వికాస్ పరిషత్ నిర్వహిస్తున్న పలుసేవ కార్యక్రమాలలో పేదరైతులకు పవర్ స్ప్రేయర్లను పంపిణి చేయటం ముఖ్యమైనది. దీనిలో భాగంగానే , బీవీపీ రాష్ట్రశాఖ 12 పవర్ స్ప్రేయర్లను ఉచితంగా పంపిణి చేసినందుకుగాను, బీవీపీ మానుకోట శాఖకు అందించింది. వీటిలో కొన్నింటిని మహబూబాబాద్ జిల్లాలోని పలుగ్రామాలకు చెందిన రైతులను ఒక్కో గ్రూప్లో పది మంది సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. కాగా, బీవీపీ ఓరుగల్లు జిల్లా పరిధిలోని కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామ రైతులకు పంపిణి చేసినందుకుగాను, ఒక పవర్ స్ప్రేయరను ఓరుగల్లు బీవీపీ శాఖ కార్యదర్శి కే.సత్యనారాయణకు అందచేశారు. ఆదివారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పవర్ స్ప్రేయర్ను అందచేశారు. ఈ కార్యక్రమంలో బీవీపీ రీజినల్ కార్యదర్శి వి. వి.నాగేందర్ ముఖ్య అతిథిగా కర్నూల్ బీవీపీ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మానుకోట బీవీపీ బాధ్యులు ఆవుల శ్రీనివాస్ (ఉపాధ్యక్షులు), జయప్రకాశ్‌లోయ (ఫైనాన్స్ కార్యదర్శి), కన్వీనర్లు, విశ్వనాధం, పి. భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంకుని ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంబర, వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గాయత్రి బ్యాంక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఎమ్మెల్యే నాగరాజు బ్యాంక్ అధికారులు శాలువా తో సత్కరించారు. స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత - వెంకటేశ్వర్లు, ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ రావు, డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ కోకిరాల హరి ప్రసాద్, బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణ రెడ్డి, వైస్ చైర్మన్ మన్నే సౌజన్య, డైరక్టర్ మరియు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.59

## జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



**విశ్వంభర, కొంపల్లి:** స్పీకర్ గడ్డం ప్రసాద్ పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా పార్టీ పిలుపుతో అదివారం నాడు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భైరి ప్రశాంత్ గౌడ్. సీనియర్ నాయకులు జమ్మి దేవేందర్ అధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మని దగ్ధం చేసారు. దళిత స్పీకర్ అని చూడకుండా ఉన్నతమైన హెూదాలో ఉన్న స్పీకర్‌ని అహంకారంతో రెచ్చిపోయి మాట్లాడుతున్న నాయకులకు ఖబార్దార్ అంటూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ చేస్తున్న పనులను చూసి ఓర్వలేకనే బి.అర్.ఎస్.పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సరికాదని మండిపడ్డారు. రానున్న రోజుల్లో ప్రజలే బి.అర్.ఎస్.నాయకులకు సమాధానం చెప్తారని వారన్నారు. నాయకులు మాజీ సర్పంచ్ మాజీ వార్డు సభ్యులు జమ్మి దేవేందర్, సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సరిత-శివకుమార్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జైయభెరి, గోపాల్ రెడ్డి, అంజిముదిరాజ్, పూర్ణచంద్రరావు, ప్రసాద్, శివాజీ రాజ్.ఖాద్దీర్, పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాలపై అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



**విశ్వంభర, మిర్యాలగూడ:** తెలుగు మీడియం అభ్యర్థులకు గ్రూప్ 1 ఫలితాలలో తీవ్ర అన్యాయం జరిగిందన్న అనుమానాలు ఉన్న నేపథ్యంలో ఆ యొక్క అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి మరియు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గ్రూప్ 2, 3ల మాదిరిగా గ్రూప్ 1 ఫలితాలలో జనరల్ ర్యాంకింగ్ ఎందుకు ప్రకటించలేదో చెప్పాలని అన్నారు. వందమంది గ్రూప్ 1 టాపర్లలో తెలుగు మీడియం విద్యార్థులు ఎంతమంది ఉన్నారో బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించిన వాసవి గ్రేటర్ సభ్యులు



**విశ్వంబర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు మంచుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సాగర్ రోడ్ లో గల పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మంచుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు బాష మాట్లాడే వారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు అమరాణ నిరాహార దీక్ష చేసి అమరుడు అయ్యాడు, గాంధేయ వాది, సత్యం, అహింస మార్గాలను ఎంచుకున్న గాందేయ వాది. ప్రతేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన ఆయనను తెలుగు ప్రజలు ఎప్పటికి మర్చిపోరు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ లకుమారపు పాండు రంగయ్య, ఐపీసీ మిర్యాల శత్రయ్య, రీజియన్ సెక్రటరీ లకుమారపు రమేష్, జోన్ చైర్మన్ రేపాల శ్రీనివాస్, గ్రేటర్ సెక్రటరీ రంగా శ్రీనివాస్, కోశాధికారి యిడుకుళ్ళ శ్రీనివాస్, పాస్ట్ ట్రెజరర్ గోనుగుంట్ల జనార్దన్, పాస్ట్ ప్రెసిడెంట్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఐపీసీఊప్పల విద్య సాగర్, వైస్ ప్రెసిడెంట్స్ చీద్దళ్ల శ్రీనివాస్, ఆకుల మల్లిఖార్జును, జయిని రమణ, కందుకూరి కృష్ణ మూర్తి మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి



**విశ్వంభర, చౌదరిగూడ:** రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో, కొందుర్గ్ మండలంలో పులుసుమామిడి గ్రామ పరిధిలోనీ అయ్యావారిపల్లి గ్రామంలో మరియు రామచంద్రపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమి పూజ చేసి, పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ్, చౌదరిగూడ మండలాలకు చెందిన మండల అద్యక్షులు,సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

ఆరు హామీలను ఇచ్చి తీరుతాం ఎమ్మెల్యే కసిరెడ్డి



**విశ్వంభర, తలకొండపల్లి:** సొంతింటి కల స్వప్నం సాకారం కాబోతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని ఇందిరమ్మ రాజ్యంలోని పేదలకు అవసరమైన ఇండ్ల కళ సహకారం అవుతుందని ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఎన్నికల్లో వచ్చిన ఆరు హామీలను నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి సోదరులు వెంకట రెడ్డి , నాయకులు రాజెందర్, నర్సింహ్మా, దశరధ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలుతో ప్రతిపక్షాల బేజారు



**విశ్వంభర, గుర్రంపోడు:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు బేజారవుతున్నాయని, తట్టుకోలేక సీఎం రేవంత్ రెడ్డిపై బిఆరెస్ నాయకులు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని యువజన కాంగ్రెస్ గుర్రంపోడు మండల అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే, ప్రతిపక్షంగా బిఆరెస్ పార్టీ నాయకులు సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి సీఎం రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలకు పాల్పడడం దురదృష్టకరమని అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అహంకారంతో దళితుడైన స్పీకర్‌ని అవమానిస్తూ మాట్లాడి, ఇప్పటివరకు క్షమాపణలు చెప్పకపోవడం దారుణమన్నారు.

### మహేశ్వరంలో మరో ఉద్యమం

## మండలంలో ఉన్న 33 గ్రామాలు ఫ్యూచర్ సిటీలో కలపాలి



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలంలో అఖిలపక్ష నాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏర్పడి ఆదివారం ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు బీఎస్పీ నాయకులు, ఇతర మేధావులు, రాజకీయ నాయకులు అందరూ కూడా మహేశ్వరంలో మహేశ్వరం మండల అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఒక నిర్ణయానికి రావడం జరిగింది. మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలను కూడా ఫోర్త్ సిటీలో విలీనం చేస్తూ మరొక ప్రత్యేక జీవో తీసుకురావాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకపోవడానికి పూర్తిగా అందరూ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయానికి అందరూ అన్ని పార్టీల నాయకులు అన్ని పార్టీల్లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అందరు కూడా పనిచేయాలని ఒక నిర్ణయానికి రావడం జరిగింది. కాపాడుకోవడానికి ఏ ఉద్యమానికైనా సిద్ధం కావాలి. పార్టీలు జెండాలను పక్కనపెట్టి అందరం ఒక ఐక్యవేదిక ఏర్పాటు చేసి నేటి తరం కాకుండా మన పిల్లలు తరం కోసం ఈ ఉద్యమానికి ఈ కార్యక్రమనకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకోవడం జరిగింది. ఆయా పార్టీలో ఉన్నటువంటి కేంద్రంలో ఉన్నటువంటి మత్రుల దృష్టికి రాష్ట్రంలో ఉన్నటువంటి మంత్రులు దృష్టికి స్థానికంగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ దృష్టికి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి గురించి కూడా తీసుకొచ్చి భవిష్యత్తు కార్య కర్తకు ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈనెల 18న మంగళవారం కాకి ఈశ్వర్ ముదిరాజు ఫంక్షన్ హాల్ లో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి చేసుకొని మహేశ్వరం మండలా అఖిలపక్ష కార్యచరణ ఐక్యవేదికగా కమిటీని కమిటీ ఏర్పాటు చేసుకోవడానికి నిర్ణయించడం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, కాకీ ఈశ్వర్ ముదిరాజ్, లాజర్, కర్రల చంద్రయ్య, కర్నాటి మనోహర్, బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి, పాపయ్య గౌడ్, ఎం సుదర్శన్ రెడ్డి, రాజు నాయక్, కడారి జంగయ్య, మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, శ్రావణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, నరసింహ, దేశ నాయక్, దత్తు నాయక్, సుభాష్, నారాయణ, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి నరసింహ కుమారుని వివాహం ఆదివారం శ్రీ ఎం.ఎస్ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే పల్లివాడ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య కుమార్తె వివాహం శ్రీలక్ష్మీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గాదే పారిజాత, నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కే చాంద్, ఇతర గ్రామ నాయకులుపాల్గొనడం జరిగింది.

## గంగపుత్ర కోల్డ్ స్టోరేజీని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ గ్రెయిన్ మార్కెట్ సమీపంలో గాయత్రి ఎంటర్ప్రైజెస్ మార్కెట్ వైస్ చైర్మన్ బండి జనార్ధన్ నెలకొల్పిన గంగపుత్ర కోల్డ్ స్టోరేజ్ ని. దేవాదాయ అండ్ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా నాటినుండి రైతులకు రుణమాఫీ రైతుబంధు సబ్సిడీ ఎరువులు సబ్సిడీ విత్త నాలు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్ర అగ్రగామిగా నిలిచే విధంగా అన్ని విధాలుగా వ్యవసాయానికి సరిపడా సౌకర్యాలు కల్పిస్తుంది అని అన్నారు గంగపుత్ర కోల్డ్ స్టోరేజ్ నెలకొల్పి పరోక్షంగా ప్రత్యక్షంగా 200 మందికి ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్న బండి జనార్ధన్ కుటుంబ సభ్యులను సత్కరించి కొనియాడారు. అనంతరం గంగపుత్ర కోల్డ్ స్టోరేజ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ చైర్మన్ బండి జనార్ధన్ మంత్రిని శాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి, గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ దిడీ కుమార్ స్వామి ట్రెజరర్ సంపత్, నరేందర్, డైరెక్టర్లు అర్థిదారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్

**విశ్వంభర, జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం పెద్దమ్మ గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మరియు జాతర ఉత్సవాల్లో బిఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ మల్లన్న స్వామికృపా కటాక్షాలతో తెలంగాణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో స్థానిక గ్రామస్తులు, భక్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. పెద్దమ్మ గూడెం గ్రామస్తులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశం గౌడ్ మహేష్ యాదవ్ మల్లేష్ ముదిరాజ్ బాలుయాదవ్, ఆనంద్ కుమార్, చాకలి మహేష్, వెంకటేష్ యాదవ్, పెద్దమ్మ గూడెం గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల జోలికొస్తే ఊరుకునేది లేదు

**విశ్వంభర, హైదరాబాదు:** ప్రభుత్వ హాస్టల్ల నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని ఆరే కృష్ణయ్య అన్నాడు. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ఆదివారం జాతీయ బ్యాటీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు టి అంజి నీల వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఇందిరాపార్క్ వద్ద వేలాదిమంది విద్యార్థులతో ఏర్పాటు చేసిన భారీ ధర్నాలో ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు పేదల ఇండ్ల కట్టడానికి ప్రభుత్వ నిర్మాణాలకు మాత్రమే ఉపయోగించాలని అన్నాడు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశాయని అప్పుడు నేను గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మకాలను ఆపివేశారని ఇప్పుడు కూడా ప్రభుత్వ భూములను అమ్మకాలను ఆపివేయాలని ప్రభుత్వ స్థలాల వేలాలకు వేయరాదని అన్నాడు. బీసీ కాలేజీ హాస్టల్ లో బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.

## అద్దాల మహల్‌లో స్వామివారి పవళింపు

**విశ్వంభర, ఇనుగుర్తి:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రఖ్యాత మహిమాన్విత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ ఉత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన స్వామివారి పవళింపు సేవతో ముగిశాయి. అద్దాల మహల్‌లో సతీసమేతమైన స్వామివారిని ఆలయ అర్చకులు. వేద బ్రాహ్మణులు, భక్తులు విసనకర్రలతో విసురుతూ “అలర చంచలమైన ఆత్మలందున్న నీ అలవాటు సేసెనే ఉయ్యాల” అంటూ నిద్రపుచ్చారు. అంతకుముందు శనివారం రాత్రి స్వామివారికి శేష వాహన ద్వాదశ సేవలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గుట్టపై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణ వీధులలో శేష వాహనంపై లక్ష్మీనరసింహ స్వామిని ఊరేగింపుగా తీసుకువస్తున్న క్రమంలో స్వామి నామ స్మరణతో ఇనుగుర్తి పట్టణం మారుమ్రోగింది. పూజా ద్రవ్యాలు మంగళహారతులతో ఎదురేగి స్వామివారికి వీధి వీధినా స్వాగతం పలికి భక్తజనులైన గ్రామస్తులు దర్శించుకుని తరించిపోయారు. అనంతరం 12 సేవలు, 12 రకాల ప్రసాద వితరణలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు తిరునగిరి కృష్ణమాచార్యులు, పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్, గాయత్రి గ్రానైట్స్ వద్దిరాజు సోదరులు దేవేందర్, వెంకన్న, ఒద్దిరాజు సోదరులు వసంత్ కుమార్, రామచందర్, లతోపాటు శ్రీధర్ మోహన్ రఘువీర్ శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు వెన్నంటే ఉంటా: ఎమ్మెల్యే హరీష్ రావు

**విశ్వంభర-సిద్దిపేట:** రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. చిన్నకోడూరు మండల శివారులోని మెయిన్ కెనాల్ కాల్వ నుంచి బెల్లంకొండ చెరువులోకి ఆదివారం సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. సొంత నిధులతో కాల్వ నిర్మాణ పనులు చేసినట్టు చెప్పారు. అనంతరం ఇటీవల మృతిచెందిన అల్లిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అనసూయ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఉమేష్ చంద్ర, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదో రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో 5వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ముఖ్యమంత్రి మాదిగల ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అన్ని ఉద్యోగాలలో మాదిగలకు న్యాయం చేయాలని, ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలని, ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్నీ మాలలకి చెందుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలలో అత్యధిక జనాభా గల మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వలన గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియమాగాల్లో తీవ్ర అన్యాయం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పుఇచ్చినా తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయకుండానే ఉద్యోగాల్లో భర్తీ చేయడం వల్ల మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వర్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి నడి కూడా అర్జున్ మాదిగ, ఆశ పల్లి శంకరయ్య మాదిగ, తిరుమలి కృష్ణ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు ఆదిరాల భరత్ కుమార్ మాదిగ, పాల్గొన్నారు.



ఏప్రిల్ 12న తమ కుమారుడు నరేన్ సాయి రెడ్డి వివాహానికి రమ్మని ఆహ్వానిస్తూ మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరబాద్ ఆయన నివాసంలో కలిసిన బాగ్ అంబర్పేట్ డివిజన్ కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి. (విశ్వంభర, హైదరాబాదు)

## సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి

**విశ్వంభర, హైదరాబాదు :** ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎబివిపి ఆధ్వర్యంలో సర్క్యులర్ పేపర్ ను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుడు జీవన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూలం ఉస్మానియా విశ్వవిద్యాలయం, వందేమాతరం ఉద్యమం నుండి మొదలై తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలకు ఊతమిచ్చింది... పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల గుండె చప్పుడు, చదువుల తల్లి, రాష్ట్రానికి ఉద్యమ స్ఫూర్తిని నేర్పిన గడ్డ ఉస్మానియా. మాకు నాణ్యమైన భోజనం పెట్టండి, మౌలిక వసతులు సరిగ్గా లేవు వాటిని కల్పించండి అడుగుతే కూడా కేసులు పెడతాం అనడం, విద్యార్థులు ధర్నాలు చేస్తే అక్రమ కేసులు పెడుతాం ప్రజాపాలన పేరుతో ప్రగల్భాలు పలుకుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము చేత నియమించబడ్డ వీసీ కుమార్ కఠినమైన చర్యలు తీసుకుంటాం అని విద్యార్థుల హక్కులను కాలరాస్తూ సర్క్యులర్ విడుదల చేయడం సిగ్గుచేటు. భారత రాజ్యాగంలో ప్రజలకు విద్యార్థులకు కల్పించిన ఆర్టికల్ -19(పౌరుని స్వేచ్ఛని) హరించి విద్యార్థుల యొక్క హక్కులను కాలరాయడమే అంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అని విద్యార్థి సంఘం నాయకులుఅన్నారు.

## తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సాయం

### చిన్నారులకు నగదు డిపాజిట్ పాస్ బుక్కును అందజేస్తున్న మాజీ సర్పంచ్

**విశ్వంభర, మిర్యాలగూడ:** తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు గ్రామ ప్రజలు రూ. 1,51,000 లు ఆర్థిక సాయం అందజేశారు. మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన దాసరి నాగరాజు పిల్లలు చిన్న వయసులోనే భార్య చనిపోయింది. ఇటీవల అనారోగ్యంతో నాగరాజు చనిపోయాడు. అనాథలైన నాగరాజు పిల్లలకు తల్లిదండ్రులను కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు చలించిపోయారు. చిన్నారుల ఖర్చుల నిమిత్తం గ్రామ ప్రజలు యువత స్వచ్ఛందంగా రూ. 1,51,000లు సేకరించి పోస్ట్ ఆఫీస్ నందు త్రివేణి చందన విగ్నేష్ లా పేరు మీద అమౌంట్ ఫిక్స్డ్ డిపాజిట్ చేసి పాస్ బుక్కులను పిల్లల సంరక్షకురాలు దాసరి దుర్గమ్మ ,సైదులు హేమలత కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజల సమక్షంలో తాజా మాజీ సర్పంచ్ యాతం లక్ష్మీ నరేందర్ రెడ్డి అందజేశారు. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

## నిబంధనలకు విరుద్ధంగా అనుమతి

**విశ్వంభర, పరిగి:** పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో కొంత కాలం క్రితం చేసిన లే-ఔట్ లో గ్రామ పంచాయతీకి వదలవలిసిన 10 శాతం భూమిని వదలకుండా స్వలాభం ఆశించి అనుమతులు ఇచ్చారంటూ అప్పటి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పై గ్రామస్తులు ఆరోపించారు. పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సర్వే నెంబర్ 106 లో 2017 సంవత్సరంలో సుమారు 3 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంలో లేఔట్ చేసిన స్థలంలో గ్రామస్తులు ఆదివారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. ఈ లేఔట్ లో సుమారు 50 ప్లాట్లు రాగా అందులో గ్రామ పంచాయతీకి మూడు ప్లాట్లు వదిలినట్లు అప్పట్లో లేఔట్ చేసిన వారు తెలిపినట్లు గ్రామస్తులు చెప్పారు. ఈ ప్లాట్ లను గ్రామ సర్పంచ్ తనయుడు తన పేరు మీద చేసుకున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. అంతేకాకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే గ్రామపంచాయతీ నుంచి లే-ఔట్ లో అనుమతి ఇచ్చారంటూ తప్పుపట్టారు. కనీసం రోడ్లు, వీధిలైట్లు, మురుగు కాలువలు, తాగునీటి లేకుండా లే-ఔట్ కు అనుమతి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.

## ఇలా కూడా దొంగతనం చేయవచ్చు



**విశ్వంభర, నిజాంసాగర్:** ఒక మహిళ ఆటో కోసం ఎదురుచూస్తుండగా ఓ ఆటో డ్రైవర్ వచ్చి ఆటోలో దింపేస్తా అని మాయ మాటలు చెప్పి ఆ మహిళను ఆటోలో ఎక్కించుకొని నిర్మానుష ప్రదేశానికి తీసుకెళ్లి రెండు తులాల బంగారు ఆభరణాలను, 20 తులాల వెండి వస్తువులను ఎత్తుకెళ్లిన ఘటన మండలంలో కలకలం రేపుతోంది. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఆటో స్టాండ్ లో ఓ మహిళ తన కూతురును చూసేందుకు అచ్చంపేట్ గ్రామానికి వెళ్లడానికి ఆటో కోసం ఎదురు చూస్తుంది. ఆమె ఒంటరిగా ఉన్నరని పసిగట్టిన ఓ చోరీ ఆటో డ్రైవర్ ఆమె దగ్గరికి వచ్చి అచ్చంపేటకు వెళ్తున్నానని దింపేస్తానంటూ నమ్మబలికాడు. ఆమెను ఆటోలో ఎక్కించుకొని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఆమె మెడలో నుండి రెండు తులాల బంగారం గొలుసు, తులాల వెండిలను బెదిరించి చోరీచేశాడు. బాధితురాలు నిజాంసాగర్ పోలీసులను ఆశ్రయించారు. కేసునమోదుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి



**విశ్వంభర, దోమ:** స్వామివారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. దోమ మండల పరిధిలోని మైలారం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, ఎంఈఓ హరి చందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రాముల నాయక్, పాల్గొన్నారు.



**ఖైరతాబాద్‌లోని వాసవి హాస్పిటల్లో, ఆదివారం జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు. సేవాస్ఫూర్తి రత్న అవార్డు గ్రహీత, వాసవి సేవా కేంద్రం సలహాదారు కొండ్లే మల్లికార్జున గుప్తాని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, డాక్టర్ నీలా శ్రీధర్ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. (విశ్వంభర, ఖైరతాబాద్)**

## పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే వీరేశం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, పల్లివాడ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య కుమార్తె వివాహానికి, రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన బూడిద నర్సింహ కుమార్తె వివాహానికి, రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన గాదె కృష్ణ సోదరుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 124 జయంతి



**విశ్వంభర, నల్లగొండ:** అమరజీవి 124 జయంతిని పురస్కరించుకొని నల్లగొండ పట్టణం లోని జిల్లా ఆర్యవైశ్య మహసభ భవనములో జిల్లా ప్రదాన కార్యధర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ ఆద్వర్యంలో అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటి వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య, జిల్లా ఆర్యవైశ్య మహిళ అద్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా అదనపు ప్రదానకార్యదర్శి నాల్ల వెంకటేశ్వర్లు పట్టణ సంఘు అద్యక్షులు యామ మురళి, వనమ మనోహర్, నల్లగొండ శ్రీనివాస్,నల్లగొండ సమలత, బికుమల్ల రవిందర్, ఉప్పల రవిందర్, వనమ గోపి కర్నాటి వెంకన్న తదితరులు పాల్గోనినారు.

## బావసార్ భవన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



**విశ్వంభర, హైదరాబాదు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ కాచిగూడలోని బావసార్ భవన్ లో జరిగిన తెలంగాణ బావసార్ భవన్ క్షత్రియ రంగ్రేజ్ వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను ప్రత్యేకంగా సత్కరించారు. సమాజ్ కార్యవర్గ సమావేశం మహిళల అభివృద్ధి మహిళల సామాజిక బాధ్యత అంశంపై జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మీ సూత్రవే అశ్విని పటాంగే, శీతల్ నీమ్కర్, పరిణీత సూత్రవే, హేమా పరాంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి హరీష్ రావు ఆర్థిక సాయం



**విశ్వంభర, సిద్దిపేట:** నారాయణరావుపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మండపెల్లి రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బాధిత కుటుంబానికి బాసటగా నిలిచారు. పార్టీ తరపున రూ. 2 లక్షల ప్రమాదభీమా చెక్కును అందించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా వారి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ,నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి.

- విశ్వంభర, చిట్యాల

# సంక్షేమ పథకాల అమలులో రాజీపడేది లేదు

○ మంత్రి పొంగులేటి



**విశ్వంభర,ఇల్లందు:** తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేది లేదని ఇందిరమ్మ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంను ప్రతి పేదవాడికి అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ అసత్య ఆరోపణలతో కాకి గోల చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హామీల పేరుతో ప్రజలను మోసం చేశారే తప్ప ఏ ఒక్క అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల దరిచేరలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనత ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల తమ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. పేదలలో బహు పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టి తీరుతామన్నారు. పేదవాడికి అండగా ఉండేలా ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు 58 నియోజకవర్గాలలో రూ. 11,600 కోట్లు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను విస్మరించిందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు మండలంలోని పూబెల్లి గ్రామంలో మంజూరైన 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ నిర్వహించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మొదట విడతగా 58 నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని, దాంట్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పూబెల్లి గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 83 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టుకింద అందించడం సంతోషకరమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు కట్టే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

అదేవిధంగా సుమారుగా రూ. 37.52 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు పేదవాడి కష్టాలను విస్మరించాయని, ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన, గిరిజన, బీసీ, రైతుల అభివృద్ధి, పేదవాడికి చేసే సహాయంలో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు. మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బోయి తండా వరకు రూ. 1.50 కోట్లు, రొంపేడు చెక్ పోస్ట్ నుండి మిట్టపల్లి వరకు రూ. 3 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామిడి గుండాల వరకు రూ. 4.46 కోట్లతో బీటు రోడ్లు, ప్రత్యేక మరమత్తు పనులను శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మడుగు సాంబమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, భోళ్ల సూర్యం, దొడ్డ డానియల్, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, పులి సైదులు, చిల్లా శ్రీనివాస్, గోచికోండ సత్యనారాయణ, గోచికొండ శ్రీదేవి, ఎదలపల్లి అనసూయ, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ జాతి పిత.. రేవంత్ బూతు పిత



**విశ్వంభర, హైదరాబాద్** : కేసీఆర్ జాతి పిత.. రేవంత్ బూతు పిత అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్ అయ్యారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బూతు సినిమాకు రాసుకున్న స్క్రిప్ట్ రేవంత్ రెడ్డిది అని అన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చావును కోరుకుంటున్న రేవంత్‌రెడ్డికి సంస్కారం ఉన్నదా అని ప్రశ్నించారు. 'నీ వల్ల, నీ తుగ్లక్ చర్యల వల్ల తెలంగాణ పరువు పోతున్నది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ గురించి తప్పుగా మాట్లాడి మాట సమర్థించుకుంటున్నావని.. సిగ్గుంటే కేసీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీపై చర్చకు సిద్ధం...

'మధిరకు పోదామా? కొడంగల్ పోదామా? సిద్దిపేట పోదామా? ఏ ఊరుకు పోదాం? సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా. లేదంటే మీరు రాయండి. ప్రజలకు క్షమాపణ చెప్పండి. ఎప్పటిలోగా సంపూర్ణ రుణమాఫీ చేస్తావో చెప్పు రేవంత్?' అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. రేవంత్ ఇచ్చిన ఉద్యోగాలు 7వేలు కూడా దాటలేదని, అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బండకేసి కొట్టారని అన్నారు. 15 నెలలకే రాష్ట్రానికి భారంగా మారారన్నారు. ప్రజలు పులుసు తీస్తరని హెచ్చరించారు. అలాగే.. కృష్ణా జలాల్లో 70% వాటా సాధించడానికి మార్గం సుగమం చేసిందే కేసీఆర్ అని.. అసెంబ్లీ వేదికగా రేవంత్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని పేర్కొన్నారు. నాడు నీటి వాటాను అడ్డుకున్న ఏపీ వ్యక్తిని నేడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్న నీచ చరిత్ర రేవంత్ రెడ్డిదని పేర్కొన్నారు. పాలమూరు ఎత్తిపోతలను జూరాల వద్ద కట్టమని చెబుతున్నారని.. కనీస అవగాహన లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. జూరాల కేపాసిటీ 9 టీఎంసీలు అని.. 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు మాత్రమే అని, పాలమూరు అంటే రోజుకు 2 టీఎంసీల ఎత్తిపోతల ఎట్లా అయితదని ప్రశ్నించారు. కృష్ణా జలాలు ఏపీకి తరలిపోవాలన్నదే సీఎం ఉద్దేశమా అని ప్రశ్నించారు. ఇది ఆంధ్రా సలహాదారుడు ఇచ్చిన సలహానా అని నిలదీశారు. చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లించేందుకు ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అందుకే.. మంత్రి ఉత్తమ్ సైతం విజయవాడ వెళ్లి చేపల పులుసు తిన్నారని అన్నారు. వరంగల్ వెళ్తున్న సీఎం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మేం పదవుల కోసం పోటీపడం..

కేటీఆర్, తాను పదవుల కోసం పోటీ పడబోమని, శనేశ్వరం లాంటి నిన్ను దించే దాకా, కేసీఆర్‌ను సీఎం చేసేదాకా పోటీ పడి పనిచేస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసే దాకా పోటీ పడి కొట్లాడుతామన్నారు. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద బోగస్ అని అన్నారు. లక్షా 62 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది బీఆర్ఎస్ అని, శాఖల వారీగా లెక్కలు చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి సెక్యూరిటీ లేకుండా అశోక్‌నగర్ లైబ్రరీ దగ్గరకు వచ్చే ధైర్యం ఉన్నదా అని సవాల్ చేశారు. ఉస్మానియాలో నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు లేదా? వందేళ్ల ఓయూలో ఇలాంటి ఆంక్షలు ఎన్నడూ లేవని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమా, ఎమర్జెన్సీ పాలనా? అని నిలదీశారు. ఆసుపత్రుల్లో గోళి లేదు, సూది లేదు, సిరప్ లేదని.. రేవంత్ పాలనలో నేను పోను బిడ్డో సర్కారు దవాఖాన అంటున్నారని ఎద్దేవా చేశారు. అప్పుల విషయంలోనూ సీఎం అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే అని, తప్పుడు ప్రచారం చేస్తే లెక్కలతో సమాధానం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసిన అప్పుల అసలు లెక్క మరో సందర్భంలో బయట పెడతానని చెప్పారు.

## నిషేధాజ్ఞలు వెంటనే ఎత్తివేయాలి.. లేకుంటే ఓయూ అగ్నిగుండమే

**విశ్వంభర, హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు చేయొద్దని రిజిస్టర్ ఆదేశాలు జారీచేయడం అంటే తెలంగాణ ఉద్యమాన్ని అవమాన పరచడమే అని.. ఆ నిషేధాజ్ఞలను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేదంటే ఓయూ అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ అయిన ఉస్మానియాలో నిషేధాజ్ఞలు విధిస్తే మేధావులమని చెప్పుకునే ప్రజాగొంతుకలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని రావనకాష్టంగా మారుస్తున్న తెలంగాణ ద్రోహి రేవంత్ అసెంబ్లీలో పరుష పదజాలంతో మాట్లాడుతుంటే మేధావితనం ఎక్కడ పోయిందని నిలదీశారు. తెలంగాణ సాధకుడు, జాతిపిత కేసీఆర్‌ను స్ట్రెచర్, మార్చురీ అని అంటే ప్రజలు ఉక్రోశానికి లోనవుతున్నారని తెలిపారు. 2014 తరవాత కేసీఆర్ తెలంగాణను దేశంలో నెంబర్ వన్ చేస్తే, ఈ ఓటుకు నోటుకు దొంగ దశబ్ద కాలం పాటు వెనక్కి తీసుకెళ్లారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను గుడ్డలూడదీసి కొడుతా అని అసెంబ్లీ సాక్షిగా 20శాతం కమిషన్ రెడ్డీ అంటుంటే ప్రొఫెసర్ కోదండ రామ్ ఎక్కడ పోయారని ఉద్యమకారులు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఆంక్షలు తీసేసి, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

## యువతను మోసం చేసిన రేవంత్ సర్కార్..

**విశ్వంభర, హైదరాబాద్** : రేవంత్ సర్కార్ యువతను మోసం చేసిందని, యువతకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దోఖా చేసిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాకలో ఫాక్స్‌కాన్ మల్టి నేషనల్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన.. కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. అలాగే ఎన్నో కంపెనీలు హైదరాబాద్ కు తీసుకు రావడం జరిగిందని, హైదరాబాద్ కు ఒక బ్రాండ్ ఇమేజ్ కల్పించడంలో కేటీఆర్ విజయవంతమయ్యాడని అన్నారు.అంతేగాక ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇక ఫాక్స్ కాన్ మల్టి నేషనల్ కంపెనీ కొంగర కలాన్ లో కేసీఆర్ (KCR) హయాంలో ఏర్పాటు చేశారని, ఈ కంపెనీలో సెల్ ఫోన్ విడి భాగాలు తయారు చేస్తారని చెప్పారు. కంపెనీ కి సెలెక్ట్ అయిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక ప్రాంత మహిళల కోసం జాబ్ మేళా ఏర్పాటు చేసిన కంపెనీ యాజమాన్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వందల సంఖ్యలో మహిళలు తరలిరావడంతో జాబ్ మేళా విజయవంతమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు..

# ప్రభుత్వం నాకు భద్రత పెంచాలి..

అగంతకుడి చొరబాటు ఘటనపై ఎంపీ డి.కె అరుణ



**విశ్వంభర, హైదరాబాద్** : నగరంలోని జూబ్లీహిల్స్ తన నివాసంలో ఆగంతకుడు చొరబడిన ఘటనపై ఎంపీ డీకే అరుణ అనుమానాలు వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గతరాత్రి హైదరాబాద్ లోని నా ఇంట్లో జరిగిన ఆగంతకుడి చొరబాటు ఘటన భయాందోళన కలిగించిందని, నా భద్రతపై అనుమానాలు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రి ఉండే ప్రాంతంలో ఉంటానని, అయినా దుండగులు చొరబడటం కలిచివేసిందన్నారు. గతరాత్రి ఓ దుండగులు నా ఇంట్లోకి వెనక వంట గదిలోకి ప్రవేశించి గంటన్నర పాటు కలియతిరిగి వెళ్లిపోయాడని పేర్కొంది. ఇది ముమ్మాటికీ అనుమానాలకు తావిస్తోందని, అసలు దుండగులు నా ఇంట్లోకి ఎందుకు చొరబడ్డారో అనే విషయం ఆలోచిస్తేనే భయం వేస్తోందని తెలిపారు. గత రెండు రోజులుగా తాను మహబూబ్ నగర్ లోనే ఉన్నానని, శనివారం అర్ధ రాత్రి 3 గంటలకు కిచెన్ కిటికీ తీసి ఇంట్లోకి వచ్చారని, ఇల్లంతా ఒక గంటన్నర పాటు కలియతిరిగారని ఆదివారం ఉదయం 6 గంటలకు నాకు విషయం తెలిసిందన్నారు.కిచెన్ లో కెమెరా కట్ చేసి, కింద గ్లాస్ తీసేసి ఇంట్లోకి వచ్చాడని, ముఖానికి మాస్క్, గ్లౌస్, బ్యాగ్ ,షూ ధరించాడని తెలిపింది. ఫస్ట్ ఫ్లోర్ లోకి వెనుక భాగం నుంచి కిచన్ కిటికిలోంచి లోనికి లోపలికి వచ్చాడని, నక్కి నక్కి తిరుగుతూ రెక్కీ చేసిన తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు. కిచెన్ లో కెమెరా కట్ చేశాడని, డైనింగ్ హాల్ లో కెమెరా తిప్పి, డ్రాలు తెరిచి వస్తువులు చిందర వందర పడేశాడు. ఫస్ట్, సెకెండ్ అంతస్థులో అన్నిరూములు తిరిగాడని తెల్లజామున 4:30 గంటలకు ఇంట్లోంచి వెళ్లిపోయాడు. ఈ ఘటన ఊహించుకుంటేనే భయం వేస్తోందని, అగంతకుడు వచ్చినప్పుడు ఇంట్లోవాళ్లు ఎవరైనా చూసి ఉంటే చంపేసేవాడేమో ఏం జరిగేదో ఊహించుకుంటేనే భయం వేస్తోందన్నారు.

నాకు భద్రత పెంచాల్సిందే.. డీకే అరుణ..

నా ఇంట్లోకి దుండగుడు చొరబడిన విషయమై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశానని, నాకు సెక్యూరిటీపై సీఎం స్పందించాలని డిమాండ్‌చేశారు. ఇంటెలిజెన్స్ ఐజీతో కూడా మాట్లాడి జరిగిన విషయం చెప్పి హైసెక్యూరిటీ భద్రత కల్పించాలని కోరినట్లు చెప్పారు. గత కొన్న రోజుల క్రితమే నా భర్తకు గన్ మెన్స్ విషయం కూడా లేఖ రాశానని, ముఖ్యమంత్రి ఈ ఘటనపై సీరియస్ గా స్పందించాలన్నారు. నా ఇంటి వద్ద హై సెక్యూరిటి భద్రత పెంచాలని కోరారు. అసలు నా ఇంట్లోకి చొరవబడింది ఎవరు, ఎందుకొచ్చారన్న విషయంపై చాలా అనుమానాలు కలుగుతున్నాయి. నాకు ఏదైనా ప్రాణ హాణి తల పెట్టాలని చూస్తున్నారమోనని, ఈవిషయంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు.

బీజేపీ ఎంపీ డీకే అరుణకు బండి సంజయ్ ఫోన్

సీసీ కెమెరాలు ఆఫ్ చేసి డీకే అరుణ ఇంట్లోకి ఆగంతకుడు చొరబడిన ఘటన పై కేంద్ర మంత్రి బండి సంజయ్ అరా తీశారు. పోలీస్ ఉన్నతాధికారులకు బండి సంజయ్ ఫోన్ చేసి డీకే అరుణకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని కోరారు. ఆగంతకుడి చొరబాటు ఘటనపై లోతైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నేడు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు



విశ్వంభర, తెలంగాణ బ్యూరో : అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. మొత్తం మూడు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తూ చట్టం చేయనున్నారు. ఇందుకు అవసరమైన బిల్లులను సభలో ప్రవేశపెడతారు. అనంతరం బిల్లులను సభ ఆమోదిస్తుంది. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా బిల్లును ప్రవేశ పెడుతున్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించడంలో బాగంగా ఇంటింటి నుంచి సమాచారాన్ని సేకరించారు. బీసీలు మొత్తం 56 శాతం ఉన్నట్లుగా గుర్తించారు. ఈ నేపథ్యంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఇందుకు చట్టబద్ద కల్పించనుంది. కాంగ్రెస్ పార్టీ బీసీ బిల్లును ప్రతిష్ఠాత్మకంగా బావిస్తుంది. ఈ మూడు బిల్లులతో పాటుగా తిరుమల తరహాలో యాదాద్రి బోర్డు ఏర్పాటు, తెలుగు యూనివర్సిటికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లుకు అసెంబ్లీ ఆమోదించనుంది. శాసన మండలిలో కేవలం ప్రశ్నోత్తరాలు చేపట్టనున్నారు.

**ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాలు...**

సోమవారం ఉభయ సభలు ప్రారంభంకాగానే ప్రశ్నోత్తరాలు చేపట్టనున్నారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా మెస్ డైట్ ఛార్జిలు పెంపు, జాతీయ రహదారుల సమీపంలో ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు, విదేశి ఉపకార వేతనాల చెల్లింపులో జాప్యం, కామారెడ్డి జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధి, దేవాలయ పర్యాటకం, పర్యావరణ పర్యాటకాలకు ప్రోత్సహం, శంకరపట్నం మండలంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం, ప్రభుత్వ వెబ్ సైట్లలో జీవోలు, సర్క్యులర్లు, హెచ్‌ఎండీఏ భూముల తాకట్టు, మహబూబాబాద్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు కోసం నిధులు , టీ ప్రైడ్ కింద రాయితీలు గురించి ప్రశ్నలు సభ్యులు అడిగారు. శాసనమండలిలో ప్రభుత్వ పథకాల అమలు, కళ్యాణ మస్తు పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు గురించి , సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు గురించి, రంగారెడ్డి జిల్లాలో ఫార్మా సిటీ కోసం భూ సేకరణ, రాష్ట్రంలో విత్తనోత్పత్తి, వరి ధాన్యానికి బోనస్, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, వరి ధాన్యం సేకరణ, తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటి సరఫరా గురించి మండలి సభ్యులు ప్రశ్నలు అడిగారు. వీటికి మంత్రులు సమాధానం ఇవ్వనున్నారు.

# ఆ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలి..

- ఓయూ బందుకు పిలుపునిచ్చిన ఏబీవీపీ

**విశ్వంభర, హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేస్తూ.. ఏబీవీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఓయూ బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఓయూలో నిర్వహించిన మీడియా సమావేశంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ , జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ఓయూ అధికారులు జారీ చేసిన ఆంక్షల ఉత్తర్వులపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన.. యునివర్సిటీ వేదికగా విద్యార్థుల సమస్యలను ప్రశ్నిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయడం సాధ్యం కాక ధర్నాలు చేయొద్దు, ప్రశ్నించవద్దు, నినాదాలు ఇవ్వొద్దు అని జారీ చేసిన ఉత్తర్వులను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖండిస్తుందని అన్నారు.అలాగే ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసి విజయాలను సొంతం చేసుకున్న గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అంటూ.. అలాంటి ప్రఖ్యాతిగాంచిన యునివర్సిటీలో అధికారులు సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టేది పోయి అక్రమ దందాల కోసం యూనివర్సిటీ అధికారులు ఇలాంటి ఉత్తర్వులను జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక విద్యార్థుల సమస్యలపైన ప్రశ్నించొద్దు అని విద్యార్థుల గొంతును నొక్కుతూ కాంగ్రెస్ నాయకుల కండువా కప్పుకొని పనిచేస్తున్న యూనివర్సిటీ అధికారులు వెంటనే జారీ చేసిన ఉత్తర్వులని ఉపసహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ బందుకు పిలుపునిస్తున్నట్లు ఓయూ ఏబీవీపీ నాయకులు తెలిపారు

## రాష్ట్రంలో బోగస్ విత్తన కంపెనీలు ఉన్నాయి

- సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రంలో బోగస్ విత్తనోత్పత్తి కంపెనీలున్నాయని, వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి హెచ్చరించారు. సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణగా పిలవబడుతున్న రాష్ట్రంలో నకిలీ విత్తనం రాజ్యమేలుతోందన్నారు. హాకా భవన్లో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నట్టేట ముంచాయన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆదేశాలమేరకు రీసెంట్ గా ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తే..భయంకరమైన నిజాలు బయటపడ్డాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల అమాయకత్వం ఆసరాగా చేసుకొని సీడ్ కంపెనీలు, ఏజెంట్లు మోసం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో సింజెంట, హైటెక్, బయర్ అనే మూడు మల్టి నేషనల్ కంపెనీలు చేస్తున్న మోసాలు అన్ని ఇన్ని కావన్నారు. విత్తనోత్పత్తి కోసం మల్టి నేషనల్ కంపెనీలు ఆర్గనైజర్స్ కు ఏ ధర ఇస్తున్నాయో రైతులకు తెలియదన్నారు. రైతులకు ఇచ్చే ధర కూడా కంపెనీలకు తెలియదన్నారు. నోటి మాట, తెల్లకాగితాలపై రాసుకోవడం తప్పా ఎక్కడా పక్కా లెక్కలు, బిల్లులు ఉండవని తెలిపారు. ఆర్గనైజర్స్ రైతులకు కావాల్సిన ఇతర పురుగు మందులు ఇచ్చి రైతుల నుంచి 5% వడ్డీ వసూల్ చేస్తున్నారని, ఇలాంటి దందా ఒక్కో జిల్లాలో ఒక్కో రకం ఒప్పందం చేసుకొని డబ్బులు వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ మూడు మండలాల్లో సింజెంట 1000 ఎకరాలు, హైటెక్ 700 ఎకరాలు, మొత్తం 2700 ఎకరాల్లో నకిలి విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని ప్రాథమిక అంచనా వేసినట్లు సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. ఐతే మల్టి నేషనల్ కంపెనీలకు ఆర్గనైజర్స్ గా ఉన్న సురేష్ బాబు, నర్సింహ మూర్తి ఇద్దరు రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చి ప్రాణంతకమైన పురుగు మందులు ఉపయోగించేలా చేశారని గుర్తించినట్లు అన్వేష్ రెడ్డి తెలిపారు.

విషంగా మారిన మొక్క జొన్న పంటలు..

మొక్కజొన్న విత్తనోత్పత్తి కోసం వెంకటాపురం, వాజేడు, కన్నాయి గూడెం మండలాల్లో వేలాది ఎకరాల్లో మల్టినేషన్ కంపెనీలు రైతులతో సాగుచేస్తున్నాయి. ఐతే విత్తనోత్పత్తి కోసం సాగుచేస్తున్న మొక్కజొన్న పంట లో ఆశించిన స్థాయిలో మొక్కజొన్న కంక్కి రాకపోవడంతో ఆర్గనైజర్లు విష రసాయాలను కొట్టాలని చెప్పడంతో రైతులు వాటిని కొట్టడంతో ఆ శెండ్లు అన్ని రసాయనాలతో నిండిపోయాయని, వాటిని తిన్న పదుల సంఖ్యలో పశువులు చనిపోయాయన్నారు. మొక్కజొన్న కంకులు తిన్న కూలీలు కూడా చనిపోయారు. ఇక పంట సాగుచేసే కూలీలు రోగాల భారిన పడ్తున్నారు. అనేక రకాల సమస్యలతో ఆ మూడు గ్రామాల రైతులు ఇబ్బంది పడుతున్నట్లుగా సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. గత మూడు రోజుల క్రితం ములుగు జిల్లాలకు వ్యవసాయ శాస్త్రవేత్త రామనుజేయులు, సామాజిక వేత్త దొంతి నర్సింహారెడ్డి,కిసాన్ కాంగ్రెస్ నేతలతో కలిసి అన్వేష్ రెడ్డి పర్యటించారు.

సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతాం..

ములుగు జిల్లాలో జరిగిన ఘటన దారుణమని దీనిపై సర్కార్ సీరియస్ గా ఉందన్నారు అన్వేష్‌రెడ్డి. సూర్యాపేట, నిజామాబాద్ జిల్లాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు. సూర్యాపేట, నిజామాబాద్ జిల్లాలో వరి విత్తనోత్పత్తి లో బోగస్ విత్తనంతో రైతులు ఆగమయ్యారని గుర్తుచేశారు. బోగస్ సీడ్ కంపెనీలను నమ్మి మోసపోవద్దని రైతులను హెచ్చరించారు. బోగస్ కంపెనీలపై కఠిన చర్యలుంటాయన్నారు. త్వరలో సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఓ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం



**విశ్వంభర, తలకొండపల్లి:** పీసీసీ పిలుపు మేరకు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మరియు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ల దిష్టిబొమ్మను తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, కల్వకుర్తి అసెంబ్లీ జర్నల్ సెక్రెటరీ కాటిక నరేష్, ముదిరాజ్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య, నరసింహారెడ్డి, నూకం శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు రిపేరు చేయాలి

### ఖాళీ బిందెలతో మహిళల నిరసన



విశ్వంభర, నెల్లికుదురు: మండల కేంద్రం నెల్లికుదురు పాత కో-ఆపరేటివ్ భవనం ముందున్న మంచినీటి బోరు రిపేర్ చేయాలను కోరుతూ ఆ ప్రాంత మహిళలు ఆదివారం ఖాళీ బిందెలతో చేతి పంపు వద్ద నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు నిరసనకు మద్దతు పలికి మాట్లాడుతూ.. సంబంధిత చేతిపంపు నీటిని ఈ ప్రాంతం తో పాటు నెల్లికుదురు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో మంచినీరుగా తాగేవారని బోరు పాడై సంవత్సరమైనా రిపేర్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రం లోనే ఇంతటి దుస్థితి ఉంటే పలు గ్రామాల్లో చేతిపంపులు పాడై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి పట్టించుకునే వారే లేకుండా పోయారన్నారు. వెంటనే పాడైపోయిన బోర్లన్నిటిని మరమ్మతులు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తోట యాకయ్య శ్రీను సోని యశోద సుభద్ర నందిని ఎల్లమ్మ శోభ మంగమ్మ జయమ్మ జహరబి అఫీజా అస్మా తదితరులు పాల్గొన్నారు.

### నిర్మలా సీతారామన్ సైతం

## తమిళ 'రూ' సింబల్‌నే వాడారు: సీఎం స్టాలిన్



**చెన్నై:** జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూపాయి సింబల్‌ను తొలగించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ స్థానంలో తమిళనాడులో 'రూ' అనే అర్థం వచ్చే అక్షరాన్ని చేర్చిన సంగతి తెలిసిందే. ఈ చర్యపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందించారు.మరి, ఇప్పుడు మాట్లాడండి.. గతంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సైతం తమిళ 'రూ' సింబల్‌నే వినియోగించారని స్టాలిన్ గుర్తు చేశారు. "గతంలో ఓ సందర్భంలో కేంద్రమంత్రి నిర్మలమ్మ స్వయంగా ఆంగ్లం 'రూ'కి బదులుగా తమిళంలోని 'రూ' అనే అర్థం సూచించే అక్షరాన్ని వినియోగించారు. మరి ఇప్పుడు మా ప్రభుత్వం కూడా 'రూ' అనే అక్షరాన్ని వినియోగించడం ఆమోద యోగ్యమే కదా! ప్రస్తుతం భాషపై జరుగుతున్న వివాదంలో మా వైఖరిని తెలియజేస్తున్నాం. మా మాతృ భాషను రక్షించుకుంటున్నాం. భాషపై గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించాలనుకునే వారు కేంద్రమంత్రి చర్యపైనా ఇప్పుడు మాట్లాడండి" అని ఓ కార్య క్రమంలో వ్యాఖ్యానించారు. కాగా.. ఎన్ఈపీలో భాగంగా త్రిభాషా సూత్రం అమలుపై కేంద్రం-తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివా దం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇటీ వల తమిళనాడు బడ్జెట్‌లోనూ 'రూ' అక్షరాన్ని చేర్చడంతో దీంతో భాషల వివాదం మరింత ముదిరినట్లైంది. తమిళ సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. మాతృభాషను కాపాడుకొనేందుకు తీసుకొన్న చర్యగా అభివర్ణించాయి. మరికొందరు మాత్రం జాతీయ చిహ్నాన్ని తక్కువ చేసి చూపించారని మండిపడ్డారు. తాజాగా ఈ అంశంపై స్టాలిన్.. నిర్మలా సీతారామన్ వినియోగించిన 'రూ' సింబల్‌కు సంబంధించిన ఆధారాలను చూపించారు. 27

### పేరెంట్స్ ఒత్తిడితో ఇష్టంలేని కోర్సు..

## విద్యార్థినికి కేంద్రమంత్రి ఫోన్ కాల్!



**ఢిల్లీ:** కేవలం ఒక్క మార్కు తక్కువగా వచ్చిందన్న కారణంతో తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు ఇష్టమైన సైన్స్ కోర్సును వదిలేసి ఆర్ట్స్‌లో చేరింది ఓ విద్యార్థిని. తన సోదరుల చదువు విషయంలో మాత్రం కన్నవారు ఇలాంటి ఆంక్షలేమీ పెట్టలేదంటూ.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కన్నీటి పర్యంతమైంది. ఈ విషయం కాస్త కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. 11వ తరగతి చదువుతున్న ఆ బాలికకు ఫోన్ చేసి.. సైన్స్ కోర్సులో చేర్పిస్తానంటూ భరోసా కల్పించారు. బిహార్‌లోని దానాపుర్‌కు చెందిన ఖుష్బూ అనే విద్యార్థిని కథ ఇది..!సంబంధిత ఇంటర్వ్యూలో ఖుష్బూ వెల్లడించిన వివరాల ప్రకారం.. 10వ తరగతి పరీక్షల్లో 500కు 400 మార్కులు తెచ్చుకోవాలని ఆమె తల్లిదండ్రులు చెప్పారు. అయితే, 399 మార్కులు వచ్చాయి. దీంతో తనను సైన్స్ కోర్సు తీసుకోనీయకుండా, ఆర్ట్స్‌లో చేర్పించారంటూ ఖుష్బూ వాపోయింది. ఇంట్లో తనపట్ల ఎంతో పక్షపాతం చూపుతారని ఆరోపించింది. తన సోదరులకు సైన్స్ చదివే అవకాశం లభించిందని.. తాను మాత్రం కేవలం ఒక్క మార్కుతో ఇష్టమైన కోర్సుకు దూరమైనట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఇంటర్వ్యూ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే అనూహ్యంగా ఖుష్బూకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. సైన్స్ విభాగంలో అడ్మిషన్ గురించి దానాపూర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు ఆమెకు చెప్పారు. "నచ్చిన సబ్జెక్టు చదువుకునేందుకు.. ప్రధాని మోదీ, సీఎం నీతీశ్ కుమార్ ప్రభుత్వాలు మీకు అండగా ఉన్నాయి. ఈ విషయమై నేను ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాను. 'నీట్'కు కూడా ప్రిపేర్ అవ్వండి. డాక్టర్ కావాలనే మీ కలను నెరవేర్చుకోండి" అని కేంద్రమంత్రి ప్రధాన్ ఖుష్బూకు హామీ ఇవ్వడం విశేషం.

## కులం గురించి మాట్లాడితే ఊరుకోను: కేంద్ర మంత్రి గడ్కరీ



**ఢిల్లీ:** కుల వివక్షపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా దీని గురించి మాట్లాడితే.. ఊరుకోనని స్పష్టం చేశారు. కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని నాగ్‌పుర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అన్నారు. దేశాభివృద్ధి, సమాజ వికాసానికి విద్యే అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. "ఎవరూ కులం, మతం, భాష ఆధారంగా గొప్ప వ్యక్తి కాలేరు. వారికి ఉన్న గుణాలను బట్టే గొప్పవారవుతారని విశ్వసిస్తాను. అందుకే.. ఎవరిపైనా కులం ఆధారంగా వివక్ష ప్రదర్శించొద్దు. నేను రాజకీయాల్లో ఉన్నా. నా చుట్టూ చాలా విషయాలు జరుగుతుంటాయి. కానీ, నేను మాత్రం నా దారిలోనే నడుస్తాను. ఎవరైనా నాకు ఓటేయాలనుకుంటే వేయొచ్చు. వద్దనుకొనే స్వేచ్ఛ కూడా వారికి ఉంటుంది. నా తీరు గురించి మిత్రులు అడుగుతుంటారు. అయితే.. ఎన్నికల్లో ఓడినంత మాత్రాన సర్వం కోల్పోయినట్లు కాదని చెబుతుంటా. విలువల విషయంలో మాత్రం రాజీపడను" అని గడ్కరీ తెలిపారు.సమాజంలో విద్యను ప్రోత్సహించేందుకు గతంలో తాను ఓ మైనారిటీ విద్యాసంస్థకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరయ్యేలా చొరవ చూపిన విషయాన్ని ఈ సందర్భంగా గడ్కరీ గుర్తుచేసుకున్నారు. తనను అనేక మంది ప్రశ్నించారని.. కానీ, చదువు అత్యంత అవసరమైనవారు మైనారిటీలే నన్నారు. "ఒక వ్యక్తి కులమతాలు, భాష, లింగ వివక్షకు అతీతంగా ఎదిగినప్పుడే.. గొప్పవారు కాగలరు" అని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన మాటలు అందరికీ స్ఫూర్తిదాయకమని గడ్కరీ అన్నారు.

## సామాజిక కార్యకర్తలకు చిరు సన్మానం



**విశ్వంభర, నల్గొండ:** పలు రకాల సేవ కార్యక్రమాలతో నిజమైన పేదలు, అనాథలకు విముక్తి కలుగుతుందని సోమేపల్లి సోమయ్య స్మారక సేవ అధ్యయన సంస్థ చైర్మన్ పల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని లయన్స్ క్లబ్ భవనంలో సేవ కార్యక్రమాలతో పేదలను అందుకుంటున్న పలు సంస్థల నిర్వాహకులకు సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. వారు మాట్లాడుతూ మారం శ్రీనివాస్ విద్యుత్ శాఖలో వారి వృత్తినిర్వాణలో ఉంటూ కొద్దిపాటి సమయంలో నిరుపేద ప్రజలకు కరోనా,మిగతా టైంలో సామాజిక సేవ కార్యకర్తగా ఎన్నో సేవలు చేసిన గుర్తింపు ఉన్నదిని అదేవిధంగా వివిధ మాలోతు దశరధి నాయక్ ఉపాధ్యాయ ఉద్యోగం చేసుకుంటూ వారికున్న సమయంలో ఎన్నో సేవలు,ఉద్యమాలు చేసిన గుర్తింపుగా ఉన్నందున వారిరువురికి శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించడం జరుగిందని చెప్పారు. ముఖ్య అతిథులుగా ఎక్క చంద్రశేఖర్ జి, రేమెళ్ళ వెంకటేశ్వర్లు, ఇటికాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా బంజారా హెూళి సంబరాలు



**విశ్వంభర, త్రిపురారం:** నల్గొండ జిల్లా త్రిపురారం మండలంలోని పెద్దతండ (పానుగోతు తండ)లో హెూళి సంబరాలను బంజారా సోదరి, సోదరీమణులు శనివారం తెల్లవారు జామున ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి రాగడప, ఉల్సాయిపాలెం, కాపువారి గూడెం,పల్గు తండ,లచ్య తండాలతో పాటు 14 తండాలకు చెందిన నాయక్ పానుగోత్ నాగు నాయక్, కరోబార్ చిన్నా నాయక్ ఆధ్వర్యంలో బంజారా నాయకులు,మహిళలు గత పక్షం రోజుల నుండి హెూళి ఆడి వారి సంస్కృతి, సంప్రదాయాలను చాటుకున్నారు.అనంతరం పెద్ద ఎత్తున సమీకరించిన కట్టెలతో హెూళి మంటలు పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. పాడి పంటలు బాగుండాలని, సంతానం లేని వారికి సంతానం కలగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాలపెద్దలు, మహిళలు, యువకులు, మంగతా నాయక్,వస్రాం నాయ క్, సునీల్ నాయక్,హనుమా,బాలు నాయక్,సైదా,నాగునాయక్,మాత్రు,రమేష్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

## మట్ట వెంకటయ్య గౌడ్ ఆర్థిక సహాయం



**విశ్వంభర, వెల్దండ:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దేటి లక్ష్మమ్మ ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, బుద్ధ టి నారాయణ, మరిపెల్లి శ్రీను, మట్ట శంకరయ్య దాసరి మహేష్, గంగపు సాయిబాబు, గడుసు పెంటయ్య, ప్రశాంత్, తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం

### రక్తదానం చేయడం వల్ల ఒక మనిషి ప్రాణం నిలబడుతుంది:ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**విశ్వంభర, వనస్థలిపురం :** రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణం నిలబెట్టిన వారు అవుతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ చేపూరి శంకర్ ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని బాంబు ట్రీ పార్క్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తాన్ని ప్రయోగశాలలో తయారు చేయలేము కాబట్టి, రక్తం కావాలంటే దాతలు ముందుకు రావాల్సిందేనని కానీ సాదారణ ప్రజానీకంలో చాలామందికి రక్తదానం పట్ల అపోహలు ఎక్కువ ఉన్నాయి అని అన్నారు. తమ ఆరోగ్యానికి ఎక్కడ ముప్పువస్తుందో అని భయపడి రక్తదానం చేయడానికి ముందుకు రావడం లేదు. ప్రతి ఒక్కరు నిర్భయంగా రక్తదానం చేయవచ్చు అని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు,కిడ్నీ డయాలసిస్ బాధితులకు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు,ప్రమాదాలకు గురైనవారు, బైపాస్ సర్జరీ రోగులు,కాన్సర్ పేషెంట్స్ తదితరులకు రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి,ప్రాణదాతలు కండి అని సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా చారిటబుల్ నిర్వాహకులు చేపూరి శంకర్ మాట్లాడుతూ భారతదేశంలో తలసేమియా బాధితులు రోజుకు చాలా మంది మరణిస్తున్నారు, వారి ప్రాణాలను కాపాడడానికి మేము నిరంతరం బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా బ్లడ్ డొనేట్ చేశారనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ ఉపాదక్షులు లగ్గోని శ్రీధర్ గౌడ్, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మంజుల రెడ్డి, గంగం శివ శంకర్, సామాజిక సేవకురాలు చేపూరి సునీత, సిద్ధార్థ కుమార్, సుజాత, రామకృష్ణ, కాజా శ్రీనివాస్, కట్ట బాలరాజ్, మేకల సత్యనారాయణ, బొగ్గు సురేష్, సూర్యనారాయణ, చేపూరి రాజు, నాగమణి రెడ్డి, శ్రీనివాస్,డాక్టర్ సూలపాణి, సంజయ్ కుమార్, రమేష్ నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు ,కృష్ణ, మోక వంశీ అర్జున్ రావు, సందీప్, ప్రవీణ్ కుమార్, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మందిరం ట్రేడర్స్ అండ్ సర్వీసెస్‌కు బెస్ట్ పార్టనర్ షిప్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అవార్డు




**విశ్వంభర, హైదరాబాద్ :** శ్రీమందిరం ట్రేడర్స్ అండ్ సర్వీసెస్‌కు "బెస్ట్ పార్టనర్ షిప్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అవార్డును సీఎస్ ఆర్ సమ్మిట్ 2025 పురస్కారంగా ప్రకటించింది. ఈ అవార్డు ప్రధానోత్సవం హైదరాబాద్ నగరంలోని శిల్పకళావేదికలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ అవార్డును శ్రీమందిరం ట్రేడర్స్ అండ్ సర్వీసెస్ ఫౌండర్ వేదాల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిటీ సభ్యులు మరికంటి భవాని రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ గౌరవాన్ని అందించిన మరికంటి భవాని రెడ్డికి, సి ఎస్ ఆర్ సమ్మిట్ 2025 నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వ్యాపారంలో స్థిరమైన విధానాలు, సామాజిక బాధ్యతతో మేళవించినప్పుడు, అది ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది," అని అన్నారు. అంతకుముందు సి ఎస్ ఆర్ సమ్మిట్ సభ్యులు మాట్లాడుతూ, వేదాల శ్రీనివాస్, శ్రీమందిరం ట్రేడర్స్ అండ్ సర్వీసెస్ ఫౌండర్‌గా మాత్రమే కాకుండా, సినీ నిర్మాతగా శ్రీమందిరం ప్రొడక్షన్స్ ద్వారా గొప్ప విజయాలు సాధించారు. అలాగే క్లైర్వాయింట్‌గా ఎంతో మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చారు. ఆయన అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. శ్రీమందిరం ట్రేడర్స్ అండ్ సర్వీసెస్ ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, సమాజం పట్ల తమ కట్టుబాటును నిరూపిస్తోంది. ఈ అవార్డు వారి సేవలకు గౌరవ సూచకంగా నిలిచింది. ఈ సంస్థ జూబ్లీ హిల్స్, హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ మెర్చెంట్ ఎక్స్‌పోర్ట్ కంపెనీగా పేరుపొందింది. శ్రీమందిరం ప్రొడక్షన్స్ సినీ పరిశ్రమలో విజయవంతంగా కొనసాగుతోంది. ద్వారా వేదాల శ్రీనివాస్ గారు నిర్మించిన తొలి తెలుగు చిత్రం "యమధీర" ప్రేక్షకుల ఆదరణ పొందింది.



చందూర్ మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు జన్మదినం సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కు కోడి గిరిబాబు ధన్యవాదాలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**విశ్వంభర, చందూర్**

## రూ.400 కోట్ల పన్నులు చెల్లించాం: అయోధ్య ట్రస్టు



**విశ్వంభర, అయోధ్య:** గత ఐదేళ్లలో ప్రభుత్వానికి పన్నుల రూపేణా దాదాపు రూ.400 కోట్లు చెల్లించినట్లు అయోధ్య శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. ఇటీవలి కాలంలో రామాలయానికి భక్తుల తాకిడి పెరిగిందని తెలిపింది. గతేడాది ఐదు కోట్ల మంది భక్తులు బాలరాముడిని దర్శించుకున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు."2020 ఫిబ్రవరి 5 నుంచి 2025 ఫిబ్రవరి 5వ తేదీ మధ్యకాలంలో దాదాపు రూ.400 కోట్ల పన్నులు చెల్లించాం. ఇందులో రూ.270 కోట్లు జీఎస్టీ కాగా, మిగతా రూ.130 కోట్లు ఇతర పన్నులు కట్టాం. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలను కాగ్ అధికారులు క్రమం తప్పకుండా ఆడిట్ చేస్తుంటారు. మరోవైపు.. అయోధ్యకు వచ్చే భక్తులు, పర్యాటకుల సంఖ్య పది రెట్లు పెరిగింది. ఈ నగరం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారింది. దీంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. ఇటీవల మహా కుంభమేళా సమయంలో 1.26 కోట్ల మంది అయోధ్యను సందర్శించారు. గతేడాది 16 కోట్ల మంది ఈ నగరానికి రాగా.. అందులో 5 కోట్ల మంది రామాలయాన్ని దర్శించుకున్నారు" అని చంపత్ రాయ్ తెలిపారు.కొత్తగా నిర్మించిన అయోధ్య రామాలయంలో గతేడాది జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠ జరిగిన విషయం తెలిసిందే. హిందీ క్యాలెండరు ప్రకారం తొలి వార్షికోత్సవాన్ని జనవరి 11-13 తేదీల మధ్య ఘనంగా నిర్వహించినట్లు ట్రస్టు చీఫ్ చంపత్‌రాయ్ గతంలో వెల్లడించారు.

## తుమ్మలపల్లిలో ఘనంగా విమాన రథోత్సవం

### రథాన్ని లాగిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**విశ్వంభర, చండూర్:** శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తుమ్మలపల్లి గ్రామంలో ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. విమాన రథోత్సవం లో ఎమ్మెల్యే రథాన్ని కొంత దూరం వరకు లాగారు. వీరితో పాటు పెద్ద ఎత్తున భక్తులు, స్థానికులు పాల్గొని శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఎమ్మెల్యే వెంట చైర్మన్ రామలింగారెడ్డి, డా. కోడి శ్రీనివాసులు, పల్లె వెంకన్న, దోటి వెంకటేష్, అనంత చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ముంబయి.. వదల్లేదు



**ముంబయి:** డబ్ల్యూపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జట్టు దూకుడుకు మారు పేరు. భారీ స్కోర్లు సాధించడం, పెద్ద లక్ష్యాల్ని ఛేదించడం ఆ జట్టుకు అలవాటైన పని. అలాంటి జట్టు ఫైనల్లో మొదట 8 ఓవర్లకు సాధించిన స్కోరు.. 2 వికెట్లకు 28. అయినా సరే పుంజుకుని ప్రత్యర్థికి 150 లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇదేమంత కష్టసాధ్యం కాని లక్ష్యం కాకపోయినా.. ముంబయి అద్భుత బౌలింగ్‌తో దిల్లీకి కష్టాలు తప్పలేదు. ప్రతికూల పరిస్థితుల్లో డీసీ కూడా గొప్పగా పోరాడి విజయానికి అత్యంత చేరువగా వచ్చింది. కానీ ముంబయి వదిలితేనా! ఆఖర్లో బంతితో మ్యాజిక్ చేసిన ముంబయి.. మూడు సీజన్లలో రెండో కప్పుతో తన ఆధిపత్యాన్ని చాటింది. వరుసగా మూడోసారి దిల్లీకి ఫైనల్లో ఓటమి తప్పలేదు. డబ్ల్యూపీఎల్‌లో తనకు తిరుగులేదని ముంబయి ఇండియన్స్ మరోసారి చాటింది. తొలి సీజన్లో ఛాంపియన్ అయ్యాక నిరుడు ఫైనల్ చేరలేకపోయిన ఆ జట్టు.. ఈసారి మళ్లీ టైటిల్ సాధించింది. శనివారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో ముంబయి 8 పరుగుల స్వల్ప తేడాతో దిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. తొలి సీజన్లో ముంబయి చేతిలో ఓడిన దిల్లీ.. ఈసారి గెలిచి తీరాలన్న పట్టుదలను ప్రదర్శించినప్పటికీ ఓటమి తప్పలేదు. మొదట ముంబయి 7 వికెట్లకు 149 పరుగులు చేసింది. మరిజేన్ కాప్ (2/11), జెస్ జొనాసెన్ (2/26), శ్రీచరణి (2/43) ఆ జట్టుకు కళ్లెం వేశారు. ప్రతికూల పరిస్థితుల్లో గొప్ప ఇన్నింగ్స్ ఆడిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66బీ 44 బంతుల్లో 9x4, 2x6) జట్టుకు పోరాడే స్కోరునందించింది. నాట్‌సీవర్ (30) కూడా విలువైన ఇన్నింగ్స్ ఆడింది. అనంతరం నాట్ సీవర్ (3/30), అమేలియా కెర్ (2/25) విజృంభించడంతో డీసీ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లకు 141 పరుగులే చేయగలిగింది. మరిజేన్ కాప్ (40బీ 26 బంతుల్లో 5x4, 2x6) బ్యాటింగ్‌లోనూ సత్తా చాటి జట్టును విజయానికి చేరువగా తీసుకెళ్లింది. కానీ 18వ ఓవర్లో ఆమె ఔటవడంతో డీసీకి ఓటమి తప్పలేదు. హర్మన్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా, నాట్‌సీవర్ 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచారు. ఆమె ఆశలు రేపినా.. ఈ సీజన్లో పెద్ద పెద్ద లక్ష్యాలను కూడా సునాయాసంగా ఛేదించింది దిల్లీ.. ఫైనల్లో ఓ మోస్తరు లక్ష్య ఛేదనలో తడబడింది. రెండు ఫోర్లు కొట్టి ఆత్మవిశ్వాసంతో కనిపించిన లానింగ్ (13)ను రెండో ఓవర్లో నాట్ సీవర్ బౌల్డ్ చేయడంతో దిల్లీకి ఆరంభంలోనే గట్టి ఎదురు దెబ్బ తగిలింది. తర్వాతి ఓవర్లో ప్రమాదకర షెఫాలి వర్మ (4)ను వికెట్ల ముందుకు దొరకబుచ్చుకున్న షబ్నిమ్.. ముంబయి విజయానికి ద్వారాలు తెరిచింది. ఆరంభంలోనే ఓపెనర్లు వెనుదిరగడంతో దిల్లీ ఒత్తిడిలో పడింది. పరుగుల వేగం పడిపోయింది. జెస్ జొనాసెన్ (13) రెండు ఫోర్లు కొట్టి దిల్లీ శిబిరంలో ఉత్సాహం తెచ్చినప్పటికీ.. ఆమెను అమేలియా తన తొలి ఓవర్లోనే ఔట్ చేయడంతో దిల్లీ కష్టాలు ఇంకా పెరిగాయి. అనాబెల్ సదర్లాండ్ (2) కూడా ఎంతోసేపు నిలవలేదు. ఈ స్థితిలో జెమీమా (30బీ 21 బంతుల్లో 4x4).. కాప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసింది. కుదురుకున్నాక జెమీమా షాట్లకు దిగడంతో 57 బంతుల్లో 84 పరుగులతో సమీకరణం అందుబాటులోకి వచ్చింది. కానీ జెమీమాను అమేలియా రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చడం, కాసేపటికే సారా బ్రైస్ (5) రనౌటైపోవడంతో 13 ఓవర్లకు డీసీ 84/6కు చేరుకుంది. ఆ జట్టు ఓటమి లాంఛనమే అనుకున్న దశలో కాప్ గొప్పగా పోరాడింది. నికీ ప్రసాద్ (25 నాటౌట్) సహకారంతో జట్టును లక్ష్యం వైపు నడిపించింది. సైకా ఇషాక్ వేసిన 16వ ఓవర్లో కాప్ వరుసగా 4,6,4 బాదేసింది. కాప్ ఊపుమీదుండగా.. చివరి 3 ఓవర్లలో 29 పరుగులే చేయాల్సి రావడంతో ఆ జట్టే గెలిచేలా కనిపించింది. కానీ తర్వాతి ఓవర్లో నాట్ సీవర్.. కాప్, శిఖా (0)లను వరుస బంతుల్లో ఔట్ చేసి మ్యాచ్‌ను ముంబయి వైపు తిప్పేసింది. నికీ కాస్త పోరాడినా ఫలితం లేకపోయింది. చివరి ఓవర్లో 14 పరుగులు అవసరం కాగా.. సీవర్ 5 పరుగులే ఇచ్చి జట్టును గెలిపించింది. హర్మన్ ఎదురుదాడి: మొదట టాస్ గెలిచి ముంబయిని బ్యాటింగ్‌కు దించిన దిల్లీ.. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థికి కళ్లెం వేసింది. కొత్త బంతి బౌలర్లు మరిజేన్ కాప్, శిఖా పాండే బ్యాటర్లకు షాట్లు ఆడే అవకాశమే ఇవ్వలేదు. దీంతో దూకుడుగా ఆడే హేలీ మాథ్యూస్ (3) అసహనానికి గురై.. కాప్ బంతిని వికెట్ల మీదికి ఆడుకుని వెనుదిరిగింది. కాసేపటికే మరో ఓపెనర్ యాస్తిక (8)ను సైతం కాప్ ఔట్ చేసింది. 8 ఓవర్లకు ముంబయి స్కోరు 28/2. అయితే క్రీజులో కుదురుకున్నాక హర్మన్‌ప్రీత్ ఎదురుదాడి చేయడంతో ముంబయి కోలుకుంది. సదర్లాండ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ కొట్టిన ఆమె.. జెస్ జొనాసెన్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు బాదింది. నాట్ సీవర్ సైతం సమయోచితంగా షాట్లు ఆడడంతో 14 ఓవర్లకు 92/2తో ముంబయి పుంజుకుంది. తర్వాతి ఓవర్లో నాట్‌సీవర్ ఔటైనా.. హర్మన్ దూకుడు కొనసాగించింది. 17వ ఓవర్ తొలి బంతికి హర్మన్ ఔటయ్యే సమయానికి స్కోరు 118/6. తర్వాత కమలిని (10), అమన్‌జ్యోత్ (14 నాటౌట్), సంస్కృతి (8 నాటౌట్)తలో చేయి వేయడంతో ముంబయి.. ప్రత్యర్థికి 150 లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

## మరికొన్ని రోజుల్లో ఐపీఎల్..
# భారీ రికార్డుకు ఒక్క సెంచరీ దూరంలో కోహ్లీ



- టీ20ల్లో ఎక్కువ సెంచరీలు చేసిన ఆటగాళ్లు
- క్రిస్ గేల్ (వెస్టిండీస్, 463 మ్యాచ్‌లు)-22
- బాబర్ ఆజామ్ (పాకిస్థాన్, 309 మ్యాచ్‌లు)-11
- విరాట్ కోహ్లీ (భారత్, 399 మ్యాచ్‌లు)-9
- మైకెల్ క్లింగర్ (ఆస్ట్రేలియా, 206 మ్యాచ్‌లు)-9
- రిలీ రోసో (సౌతాఫ్రికా, 367 మ్యాచ్‌లు)-8
- ఆరోన్ ఫించ్ (ఆస్ట్రేలియా, 387 మ్యాచ్‌లు)-8
- డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా, 399 మ్యాచ్‌లు)-8
- జోస్ బట్లర్ (ఇంగ్లాండ్, 434 మ్యాచ్‌లు)-8
- రోహిత్ శర్మ (భారత్, 448 మ్యాచ్‌లు)-8

**ముంబయి:** అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్-2025 సీజన్ మరో 6 రోజుల్లో ప్రారంభంకానుంది. ఇప్పటికే ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కూడా ఆర్సీబీ క్యాంప్‌లో చేరారు. ఈ సీజన్‌లో కోహ్లీ ఓ భారీ రికార్డు అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అతను ఈ ఐపీఎల్ సీజన్‌లో ఒక్క సెంచరీ చేస్తే టీ20 క్రికెట్‌లో 10 శతకాలు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్‌లో ఇన్ని సెంచరీలు చేసిన తొలి భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఈ జాబితాలో కోహ్లీ తర్వాత స్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ (8) రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఇప్పటి వరకు 399 మ్యాచ్‌లు ఆడి 9 సెంచరీలు బాదాడు. ఇందులో ఎనిమిది ఐపీఎల్‌లో కాగా.. ఒకటి అంతర్జాతీయ క్రికెట్‌లో. ఐపీఎల్‌లో అధిక శతకాలు చేసింది కోహ్లీనే. 2016 ఐపీఎల్‌లో విరాట్ ఏకంగా నాలుగు సెంచరీలు బాదేశాడు.

## కుల్దీప్ వరల్డ్ నంబర్ వన్ స్పిన్నర్..
# నారీ-ఎంట్రీ గురించి ఆలోచించట్లేదు: చాహల్



**ముంబయి:** కుల్దీప్ యాదవ్ భారత జట్టు తరఫున రాణిస్తుండడం సంతోషంగా ఉన్నానని టీమ్‌ఇండియా మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. ప్రస్తుతానికి భారత జట్టులోకి పునరాగమనం చేయడం తన చేతుల్లో లేదని.. కాబట్టి దాని గురించి ఆలోచించడం లేదని చెప్పాడు. టీమ్ ఇండియాలో ఒకప్పుడు 'కుల్చా' జోడీ హవా కొనసాగింది. ఈ మణికట్టు మాంత్రికులు తమ స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టి మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. కానీ, కొన్ని నెలల క్రితం నుంచి చాహల్ భారత వన్డే జట్టుకు దూరమయ్యాడు. అతను చివరి వన్డే ఆగస్టు, 2023లో ఆడాడు. మరోవైపు, కుల్దీప్ యాదవ్ టెస్టులు, వన్డేల్లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు. 'భారత జట్టులోకి పునరాగమనం చేయడం అనేది నా చేతుల్లో లేదు. కాబట్టి దాని గురించి ఆలోచించను. ప్రస్తుతం కుల్దీప్ యాదవ్ ప్రపంచంలోనే నంబర్ వన్ మణికట్టు స్పిన్నర్. ఐపీఎల్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడు బౌలింగ్ చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. కుల్దీప్‌తో కలిసి బౌలింగ్ చేయడం నాకు ఇష్టం. మా ఇద్దరి మధ్య మైదానంలో, వెలుపల మంచి అనుబంధం ఉంది. అతనితో బౌలింగ్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే మా బౌలింగ్ ఒకే రకంగా ఉంటుంది. ఇద్దరికీ ఎటాకింగ్ బౌలింగ్ చేయడం చాలా ఇష్టం. పరస్పరం సమన్వయం చేసుకుంటేవాళ్లం. మేము ఎల్లప్పుడూ ఒకరిపై ఒకరం విశ్వాసం ఉంచాం' అని చాహల్ పేర్కొన్నాడు. ప్రస్తుతం కుల్దీప్ యాదవ్ ఐపీఎల్ 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. కుల్దీప్ దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. చాహల్ గత సీజన్ వరకు రాజస్థాన్ తరఫున ఆడి.. ఈ సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా వేలంలో రూ.18 కోట్లు వెచ్చించి మరీ పంజాబ్ చాహల్‌ని దక్కించుకున్న విషయం తెలిసిందే.

# ఆ ఒక్క మ్యాచ్ కోసం మళ్లీ వస్తా



**బెంగళూరు:** ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికినా.. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్లో భారత్ ఫైనల్ చేరితే ఆ ఒక్క మ్యాచ్ కోసమైనా రిటైర్మెంట్‌ను పక్కనపెట్టి ఆడతానని విరాట్ కోహ్లీ సరదాగా అన్నాడు. ఒలింపిక్స్ నేపథ్యంలో టీ20 రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకునే ఆలోచన ఏమైనా ఉందా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. "లేదు. ఒకవేళ ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణ పతక మ్యాచ్‌కు అర్హత సాధిస్తే.. ఆ ఒక్క మ్యాచ్ కోసం రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుని ఆడతా (నవ్వుతూ). పసిడితో స్వదేశానికి వస్తా" అని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియన్ స్పోర్ట్స్ సదస్సు సందర్భంగా విరాట్ పేర్కొన్నాడు. క్రికెట్‌కు ఈ కెరీర్‌పై మాట్లాడుతూ.. "ఆందోళన చెందకండి. నేను ఎలాంటి రిటైర్మెంట్ ప్రకటనలు చేయబోవట్లేదు. ప్రస్తుతం అంతా సవ్యంగానే ఉంది. క్రికెట్‌ను ఆస్వాదిస్తున్నా. ఆట పట్ల ప్రేమ, అపరిమితమైన ఆనందమే నన్ను ఆడేలా చేస్తున్నాయి. అంతే కాని ఎలాంటి రికార్డుల కోసమో కాదు. ఆడాలన్న తపన ఉన్నవాళ్లకు రిటైర్మెంట్ గురించి ఆలోచన కష్టంగా అనిపిస్తుంది. ఎప్పుడు ఆటకు వీడ్కోలు చెబుతామో అన్నదానికి సమాధానం కనుగొంటేం. దీని గురించి ముందుగా కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కూడా చర్చించా. 'నీ మనసు చెప్పిందే అనుసరించు' అని అతడు నాతో అన్నాడు. కెరీర్ ఒడుదొడుకుల్లో ఉన్నప్పుడు జీవితంలో మనం ఎక్కడ ఉన్నామో ఆలోచిస్తే జవాబు దొరకదు. అయితే ఆడాలన్న తపన ముందుకు కదలనీయదు. మరో నెల.. మరో ఆరు నెలలు అంటూ పొడిగిస్తుంది. ప్రస్తుతానికైతే చాలా సంతోషంగా ఉన్నా. ఏదైనా సహజసిద్ధంగా జరిగిపోవాలి" అని విరాట్ అన్నాడు.

## క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘట్టం..
# సచిన్ ప్రపంచ రికార్డుకు 13 ఏళ్లు



**ముంబయి:** సచిన్ తెందూల్కర్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రీజులో కుదురుకున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటం అతడి నైజం. గ్రౌండ్ ఏదైనా, ఏ టీమ్ అయినా సచిన్ పరుగుల వరద పారించేవాడు. అందుకే అభిమానులు సచిన్‌ని 'గాడ్ ఆఫ్ క్రికెట్' అని పిలుస్తారు. తెందూల్కర్ తన సుదీర్ఘ కెరీర్‌లో అద్భుతమైన ఆటతీరుతో ఎన్నోరికార్డులు నెలకొల్పాడు. అందులో ఒక రికార్డు మాత్రం ప్రత్యేకమైనదని చెప్పొచ్చు. అదే 'శత' శతకాల రికార్డు. సచిన్ తెందూల్కర్ అంతర్జాతీయ క్రికెట్‌లో 100వ సెంచరీ చేసి నేటికి సరిగ్గా 13 ఏళ్లు.ఆయన కెరీర్‌లో భాగంగా మార్చి 16, 2012న బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో సచిన్ (114బీ 147 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ బాదాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు బాది తొలి బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. సచిన్ 99 సెంచరీలు పూర్తి అయిన తర్వాత 100వ సెంచరీ అందుకోవడానికి చాలా రోజుల సమయం పట్టింది. 369 రోజుల (23 మ్యాచ్‌లు) నిరీక్షణ తర్వాత మరో సెంచరీ అందుకుని క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటివరకు తెందూల్కర్ 100 సెంచరీల రికార్డు చెక్కు చెదరలేదు. ఇక బంగ్లాతో మ్యాచ్ విషయానికొస్తే.. సచిన్ శతకం చేసినా భారత్‌కు ఓటమి తప్పలేదు. కోహ్లీ (66), సురేశ్ రైనా (51) కూడా మెరవడంతో భారత్ 289/5 స్కోరు చేసింది. ఈ టార్గెట్‌ని బంగ్లాదేశ్ 5 వికెట్లు కోల్పోయి నాలుగు బంతులు మిగిలుండగానే ఛేదించింది.

## దాని గురించి చర్చించాల్సిన అవసరం లేదు..
# బ్రాడ్‌కాస్టర్స్‌కు కోహ్లీ చురక



**ముంబయి:** టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మంచి ఆహార ప్రియుడనే విషయం తెలిసిందే. తన ఆహారపు అలవాట్లతోనే ఫిట్‌గా ఉన్నానని అతను గతంలో చెప్పాడు. కోహ్లీకి దిల్లీ వంటకాలంటే ఎంతో ఇష్టం. ఇక 'ఛోలే బటూరే' అంటే మనసు పారేసుకుంటాడు. కొన్ని సందర్భాల్లో మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు కూడా కోహ్లీ తనకిష్టమైన 'ఛోలే బటూరే'ని తింటుంటాడు. దీన్ని బ్రాడ్‌కాస్టర్లు టీవీల్లో చూపిస్తూ హైలైట్ చేసిన సందర్భాలున్నాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ ప్రసారకర్తల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. కోహ్లీ ఏం తింటున్నాడు అతని ఫేవరెట్ వంటకం దిల్లీలో ఎక్కడ దొరుకుతుంది అనే విషయాలపై చర్చ అవసరం లేదన్నాడు. 'భారత్ క్రీడా దేశంగా ఎదిగేందుకు మేం కృషి చేస్తున్నాం. మనకు విజన్ ఉంది. అందుకోసం ప్రస్తుతం గ్రౌండ్‌వర్క్ జరుగుతోంది. ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుంది. ఇది కేవలం మౌలిక సదుపాయాల లేదా పెట్టుబడి పెట్టే వ్యక్తుల గురించి కాదు. ఆటను చూసే ప్రేక్షకులపై కూడా బాధ్యత ఉంటుంది. దీనిపై మనందరికి అవగాహన రావాల్సిన అవసరముంది. బ్రాడ్‌కాస్ట్ షోలో ఆట గురించి మాట్లాడాలి. అంతే తప్ప నేను నిన్న మధ్యాహ్నం లంచ్‌లో ఏం తీసుకున్నా లేదా దిల్లీలో నాకు ఇష్టమైన 'ఛోలే బటూరే' ఎక్కడ లభిస్తుంది అనే విషయాలపై చర్చించాల్సిన అవసరం లేదు. దానికి బదులుగా ఒక అథ్లెట్‌గా ఏం చేస్తున్నా అనే దానిపై చర్చించవచ్చు' అని కోహ్లీ వివరించాడు. ఏ ఆటగాడు ఒంటరిగా కూర్చొని బాధపడటానికి ఇష్టపడడు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్‌ఇండియా వైఫల్యం నేపథ్యంలో భారత క్రికెట్ ప్రక్షాళన కోసం 10 పాయింట్లతో కూడిన నియమావళిని సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్లకు బీసీసీఐ పంపించింది. విదేశీ పర్యటనల సమయంలో క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యుల బసపైనా పరిమితులు విధించింది. సుదీర్ఘ పర్యటనలో భాగస్వామి, పిల్లలు రెండు వారాలు మాత్రమే ఉండొచ్చు. తక్కువ వ్యవధి సిరీస్‌లో కేవలం వారం రోజులు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈ అంశంపై కోహ్లీ తాజాగా స్పందించాడు. 'మనకు తీవ్రమైన పరిస్థితులు ఎదురైనప్పుడు తిరిగి కుటుంబసభ్యులతో కలవడం ఎంతో ఊరటనిస్తుంది. ఆ సమయంలో వారి మద్దతు మనందరికి తప్పనిసరిగా కావాలి. దీని గురించి కొంతమందికి వివరించడం కూడా చాలా కష్టం. ఈ విషయం తెలియని వ్యక్తులు కూడా....క్రికెటర్లను కుటుంబాలకు దూరంగా ఉంచాల్సిన అవసరముందని అంటుంటారు. అది నన్ను కాస్త నిరాశకు గురి చేస్తోంది. పర్యటనలో ఉన్నప్పుడు ఆటలో రాణించలేకపోయినా ఆటగాడు ఒంటరిగా కూర్చోవడానికి ఇష్టపడడు. ఆట అనేది ఓ బాధ్యత. దాన్ని పూర్తి చేశాక వ్యక్తిగత జీవితం గురించి ఆలోచిస్తాం. నేనైతే బయటకు వెళ్లి నా ఫ్యామిలీతో గడిపే సమయాన్ని, అవకాశాలను వదులుకోను' అని విరాట్ పేర్కొన్నాడు. టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కీలకపాత్ర పోషించిన కోహ్లీ చిన్న విరామం తీసుకుని ఐపీఎల్-2025 సీజన్ కోసం సన్నద్ధమవుతున్నాడు. కోహ్లీ ఆర్సీబీ క్యాంప్‌లో చేరాడు. మార్చి 22న జరిగే టోర్నీఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా, ఆర్సీబీ తలపడనున్నాయి.

## టెస్టు కెప్టెన్‌గా రోహితే!



**దిల్లీ:** స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ చేతిలో 0-3తో ఓటమి.. ఆస్ట్రేలియా పర్యటనలో 1-3తో ఘోర పరాజయం.. సారథిగానే కాక ఆటగాడిగానూ విఫలం.. తనకు తానుగా జట్టు నుంచి వైదొలిగి మరొకరికి చోటు ఇవ్వాల్సిన దుస్థితి టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మది. ఇక టెస్టుల్లో అతడి కెరీర్ ముగిసినట్లే అనిపించింది. కానీ.. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా విజయంతో అంతా మారిపోయింది. జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించే భారత టెస్టు జట్టుకు రోహిత్ శర్మనే ఫైనల్ సారథ్యం వహించనున్నాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగానే ఈ నిర్ణయం జరిగిందని సమాచారం. "సెలెక్టర్లు రోహితే టెస్టు కెప్టెన్. ప్రధాన బ్యాట్స్‌మన్ అంతా ఫామ్‌లో లేకపోతే కష్టమని భావించి సిడ్నీ మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ అనంతరం భారత్ టెస్టు క్రికెట్ ఆడలేదు. సెలెక్టర్లు టెస్టు కెప్టెన్సీపై ఏ నిర్ణయం తీసుకోలేదు. రోహిత్ కూడా తాను టెస్టు క్రికెట్ ఆడనని ఏనాడూ చెప్పలేదు" అని బీసీసీఐ అధికారి చెప్పాడు. జట్టు సభ్యులతో సత్సంబంధాలు ఉండటంతో పాటు ఇంగ్లాండ్ లాంటి కఠిన సిరీస్‌లో సీనియర్ ఆటగాడే జట్టును నడిపించడం సరైందని భావించి బీసీసీఐ రోహిత్‌వైపే మొగ్గు చూపిందని తెలిసింది. సెలెక్టర్లు ఇంగ్లాండ్ తో సిరీస్‌కు జట్టును ప్రకటించే అవకాశముంది.

## విదేశీ మారకపు నిల్వలు పెరిగాయ్

**దిల్లీ:** మన విదేశీ మారకపు నిల్వలు మార్చి 7వ తేదీతో ముగిసిన వారంలో 15.267 బిలియన్ డాలర్లు పెరిగి 653.966 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ స్థాయిలో మారకపు నిల్వలు పెరగడం గత రెండేళ్లలో ఇదే తొలిసారి. అంతకుముందు వారంలో ఇవి 1.781 బిలియన్ డాలర్లు తగ్గి 638.698 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. 2024 సెప్టెంబరు చివర్లో మన విదేశీ మారకపు నిల్వలు 704.885 బిలియన్ డాలర్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకాయి. రూపాయి మారకపు విలువలో ఒడుదొడుకుల నియంత్రణకు ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటున్న కారణంగా, కొన్ని వారాలుగా విదేశీ మారకపు నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. అయితే తాజాగా ఆర్‌బీఐ 10 బిలియన్ డాలర్ల మేర డాలర్లను ఫారెక్స్ స్వాప్ పద్ధతిలో కొనుగోలు చేయడంతో మార్చి 7తో ముగిసిన వారంలో విదేశీ మారకపు నిల్వలు గణనీయ స్థాయిలో పెరిగాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన వివరాల ప్రకారం.. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 13.993 బిలియన్ డాలర్లు పెరిగి 557.282 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు కూడా 1.053 బిలియన్ డాలర్ల అధికమై 74.325 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద భారత నిల్వల స్థితి 69 మిలియన్ డాలర్లు తగ్గి 4.148 బిలియన్ డాలర్లకు పరిమితమైంది.

## 'పంత్' పాచిక
# పారేనా!



**ముంబయి:** మూడేళ్ల కిందట ఐపీఎల్‌లోకి అడుగు పెట్టిన రెండు కొత్త జట్లలో ఒకటి లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్. సూపర్ స్టార్లు లేకపోయినా, కొత్తగా ప్రయాణం మొదలుపెట్టినా.. తొలి రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించి ఆకట్టుకుంది ఎల్‌ఎస్‌జీ. కానీ గత సీజన్లో పేలవ ప్రదర్శనతో గ్రూప్ దశకే పరిమితమైంది. దీంతో జట్టులో మార్పులు తప్పలేదు. కెప్టెన్ కేఎల్ రాహుల్ జట్టును వీడాడు. లీగ్ చరిత్రలోనే అత్యధికంగా రూ. 27 కోట్ల రేటు పెట్టి రిషబ్ పంత్‌ను సొంతం చేసుకుని కెప్టెన్‌ను చేసింది లఖ్‌నవూ యాజమాన్యం. జట్టులో మరి కొన్ని మార్పులు జరిగాయి. మరి ఈ మార్పులతో లఖ్‌నవూ ఆట మారుతుందా? ముఖ్యంగా పంత్‌ను అంత రేటు పెట్టి కొన్నందుకు ఫలితం దక్కుతుందా?

### ఓవైపు జట్టు వైఫల్యం..

ఇంకోవైపు కెప్టెన్ రాహుల్‌పై యజమానికి అసహనం.. ఇలా గత ఏడాది లఖ్‌నవూ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. ఊహాగానాలను నిజం చేస్తూ రాహుల్ ఆ జట్టును వీడాడు. వేలంలో దిల్లీ సొంతమయ్యాడు. దిల్లీ నుంచి వచ్చేసిన పంత్‌ను రికార్డు రేటుతో ఎల్‌ఎస్‌జీ సొంతం చేసుకుంది. దూకుడుకు మారుపేరైన పంత్.. ఎప్పుడూ ఆడుతుందని ముద్ర పడ్డ ఎల్‌ఎస్‌జీ ఆటతీరులో మార్పు తెస్తాడని యాజమాన్యం ఆశిస్తోంది. రాహుల్‌తో పాటు స్టాయినిస్, కృనాల్ పాండ్య లాంటి ప్రధాన ఆటగాళ్లు ఎల్‌ఎస్‌జీకి దూరం కాగా.. మిచెల్ మార్ష్, మార్‌క్రమ్, మిల్లర్ లాంటి స్టార్లు ఆ జట్టులోకి వచ్చారు.

### బలాలు:

బ్యాటర్‌గా, కెప్టెన్‌గా దూకుడుగా వ్యవహరించే రిషభ్ పంత్, అత్యంత ప్రమాదకర టీ20 బ్యాటర్లలో ఒకడైన పూరన్ ఎల్‌ఎస్‌జీకి పెద్ద బలం అనడంలో సందేహం లేదు. ఇంకా మార్‌క్రమ్, మిచెల్ మార్ష్, మిల్లర్ కూడా బ్యాటింగ్‌ను బలోపేతం చేసే ఆటగాళ్లే. ఇక గత సీజన్లో మయాంక్ యాదవ్ పేస్ బౌలింగ్ ఎంత సంచలనం రేపిందో తెలిసిందే. కొన్ని మ్యాచ్‌ల తర్వాత ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడ్డ మయాంక్‌పై ఈసారి భారీ అంచనాలే ఉన్నాయి. ఆవేష్ ఖాన్, మోసిన్ ఖాన్, ఆకాశ్ దీప్‌లతో దేశీయ పేస్ బలం మెండుగానే ఉంది లఖ్‌నవూకు. బ్యాటింగ్‌లో ఆయుష్ బదోని, బౌలింగ్‌లో రవి బిష్ణోయ్ లాంటి యువ ప్రతిభావంతులు లీగ్‌పై తమదైన ముద్ర వేయడానికి సిద్ధంగానున్నారు.

### బలహీనతలు:

ప్రపంచ స్థాయి ఆల్‌రౌండర్ల బలం లేకపోవడం లఖ్‌నవూకు అతి పెద్ద బలహీనత. స్టాయినిస్, కృనాల్ పాండ్య స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లు కనిపించడం లేదు. మిచెల్ మార్ష్ స్వతహాగా ఆల్‌రౌండరే కానీ.. ఫిట్‌నెస్ సమస్యల వల్ల బౌలింగ్ చేసే స్థితిలో లేడు. మార్‌క్రమ్ పార్ట్ టైం స్పిన్నర్ తప్ప.. ఆల్‌రౌండర్ అనిపించుకోలేడు. మయాంక్ యాదవ్‌కు తోడు ఓ నాణ్యమైన విదేశీ పేసర్ లేని లోటు ఎల్‌ఎస్‌జీలో కనిపిస్తోంది. గత సీజన్లో తొలి అవకాశం అందుకున్న విండీస్ పేసర్ షమర్ జోసెఫ్ నిరాశపరిచాడు. రవి బిష్ణోయ్ను మినహాయిస్తే ఎల్‌ఎస్‌జీకి చెప్పుకోదగ్గ స్పిన్నర్ లేకపోవడమూ ప్రతికూలతే.

**భారత ఆటగాళ్లు:** పంత్ (కెప్టెన్), షాబాజ్ అహ్మద్, ఆయుష్ బదోని, మయాంక్ యాదవ్, ఆవేష్ ఖాన్, ఆకాశ్ దీప్, మోసిన్ ఖాన్, రవి బిష్ణోయ్, మణిమారన్ సిద్ధార్థ్, అబ్దుల్ సమద్, ఆర్యన్ జుయల్, హిమ్మత్ సింగ్, యువరాజ్ చౌదరి, హంగర్గేకర్, అర్షిన్ కులకర్ణి, ప్రిన్స్ యాదవ్, ఆకాశ్ సింగ్, దిగ్వేష్ సింగ్.

**విదేశీయులు:** పూరన్, మార్‌క్రమ్, మిల్లర్, మిచెల్ మార్ష్, బ్రీట్జ్కే, షమర్ జోసెఫ్.

**కీలక ఆటగాళ్లు:** పంత్, పూరన్, మిల్లర్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్.

# మేమింకా విడాకులు తీసుకోలేదు.. మాజీ భార్య అనొద్దు: రెహమాన్ సతీమణి

ప్రముఖ సంగీత దర్శకుడు రెహమాన్ అస్వస్థతకు గురైనట్లు ఆదివారం ఉదయం వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రెహమాన్ ఆరోగ్య పరిస్థితిని ఉద్దేశించి ఆయన సతీమణి సైరా బాను తాజాగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అంతేకాకుండా, తన గురించి ప్రస్తావించేటప్పుడు రెహమాన్ మాజీ భార్య అనొద్దని ఆమె ఈ సందర్భంగా కోరారు. తాము ఇంకా అధికారికంగా విడాకులు పొందలేదన్నారు. కొంతకాలంగా తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. అందుకే దూరంగా ఉంటున్నామని ఆమె వెల్లడించారు. అంతేకానీ విడాకులు తీసుకోలేదని మరోసారి స్పష్టం చేశారు.ఏఆర్ రెహమాన్, సైరా బాను 1995లో పెళ్లి చేసుకున్నారు. వారికి ముగ్గురు పిల్లలు. 29 ఏళ్ల వైవాహిక బంధం తర్వాత వీరు విడిపోతున్నట్లు గతేడాది ప్రకటించారు. విడాకులపై ఏఆర్ రెహమన్ స్పందిస్తూ.. 'మా వైవాహిక బంధం త్వరలోనే 30 ఏళ్లకు చేరుతుందని సంతోషించాం. అయితే అనుకోని విధంగా ముగింపు పలకాల్సి వచ్చింది. ఇలాంటి కఠిన పరిస్థితుల్లో స్నేహితులు మా వ్యక్తిగత గోప్యతను అర్థం చేసుకుంటారని భావిస్తున్నాం'' అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.



ఈ క్రమంలోనే రెహమాన్ తీరును తప్పుపడుతూ పలు కథనాలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ఆయా కథనాలను సైరా కొట్టిపారేశారు. తన భర్త ఎంతో మంచి వాడని ఆమె చెప్పారు. మరోవైపు, ఛాతీ నొప్పి కారణంగా రెహమాన్ ఆస్పత్రిలో చేరినట్లు ఆదివారం ఉదయం కథనాలు వచ్చాయి. దీనిపై ఆయన కుటుంబసభ్యులు స్పందించారు. డీహైడ్రేషన్, గ్యాస్ట్రిక్ సమస్య కారణంగా ఆయన అస్వస్థతకు గురయ్యారని.. ఈ మేరకు చికిత్స తీసుకున్నారని ఆయన సోదరి తెలిపారు. ఇదే విషయాన్ని వైద్యులు కూడా ధ్రువీకరించారు. చికిత్స అనంతరం ఆయన్ని డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు.

# విజయశాంతిని అమ్మ అనే పిలుస్తా..

**○ కల్యాణ్ రామ్**




నటి, ఎమ్మెల్సీ విజయశాంతిని తాను అమ్మ అని పిలుస్తానని నందమూరి కల్యాణ్‌రామ్ అన్నారు. 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా వల్ల ఆమెతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ టీవీ కార్యక్రమంలో మాట్లాడారు. ''తండ్రీ కొడుకులు పలు విషయాల్లో గొడవ పడడం చివరకు ఒక్కటవడం చాలా చిత్రాల్లో చూశాం. మా సినిమాలో.. ఎంతో ప్రేమగా ఉండే తల్లీకొడుకులు ఎందుకు దూరం కావాల్సి వచ్చింది? మళ్లీ ఎలా కలుసుకున్నారు? అనేదే కీలకం. దర్శకుడు ప్రదీప్ ఈ కథ చెప్పిన సమయంలోనే తల్లి పాత్రలో విజయశాంతి మేడమ్‌నే ఊహించుకున్నా. నేను ఆమెను విజయశాంతి గారు అని అనను. మనస్ఫూర్తిగా అమ్మ అనే పిలుస్తా. ఈ సినిమాతో అంతగా దగ్గరయ్యాం. ఈ చిత్రానికి స్ఫూర్తి 'కర్తవ్యం'. ఆ సినిమాలోని వైజయంతి (విజయశాంతి పోషించిన పాత్ర)కి అబ్బాయి ఉంటే ఎలా ఉంటుంది? అన్న ఆసక్తికర పాయింట్‌తో ఈ కథను డెవలప్ చేశాం. ఆమే ఈ చిత్రానికి ప్రధాన బలం. పోరాట సన్నివేశాల్లోనూ అద్భుతంగా నటించారు'' అని కొనియాడారు. విజయశాంతి మాట్లాడుతూ.. ''చాలామంది కొత్త దర్శకులను కల్యాణ్ బాబు పరిచయం చేశారు. విజయం అందుకున్నారు. ఈ సినిమా విడుదల తర్వాత ప్రదీప్ (దర్శకుడు)కు మరిన్ని అవకాశాలొస్తాయి. కల్యాణ్ రాజీపడకుండా నటించారు'' అని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్న విజయశాంతి 'సరిలేరు నీకెవ్వరు'తో నటిగా రీ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లోనే నటించారు. టీజర్ సోమవారం ఉదయం విడుదల కానుంది. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## పవన్, మహేశ్ నుంచి వాటిని దొంగిలిస్తా: నితిన్



నితిన్ , శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'రాబిన్‌హుడ్' . వెంకీ కుడుముల దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమైంది. మార్చి 28న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం శనివారం సాయంత్రం భీమవరంలో ఒక భారీ ఈవెంట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నటీనటులు పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈవెంట్‌లో యాంకర్ నితిన్ ను పలు సరదా ప్రశ్నలు అడిగారు. పలువురు తెలుగు సినిమా హీరోల ఫొటోలను చూపిస్తూ అవకాశం వస్తే వారి నుంచి ఏ విషయాన్ని దొంగిలించాలనుకుంటున్నారు? అని ప్రశ్నించింది. దీనిపై ఆయన స్పందించారు. నాని నుంచి తాను 'ఈగ' సినిమా దొంగిలించాలనుకుంటున్నానని అన్నారు. ఎన్టీఆర్ నుంచి డైలాగ్ డెలివరీ, మహేశ్‌బాబు నుంచి అందం, స్వాగ్, పవన్ కల్యాణ్ నుంచి అన్ని విషయాలు, ప్రభాస్ నుంచి ఆయన వ్యక్తిత్వం, రాజసం, విజయ్ దేవరకొండ రౌడీ క్యారెక్టర్.. తీసుకోవాలని ఉంది'' అని బదులిచ్చారు.

# స్టార్ హీరో చిత్రానికి తప్పని చిక్కులు.. వైదొలగిన నిర్మాణ సంస్థ..!



**ముంబయి:** బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్'కు ప్రేక్షకుల్లో విశేష ఆదరణ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రూపొందించనున్నట్లు ఇప్పటికే హృతిక్ తండ్రి, దర్శకుడు రాకేశ్ రోషన్ తెలిపారు. తాజా పరిణామాల రీత్యా ఈ సినిమా మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. ఇదే విషయంపై రాకేశ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ చిత్రానికి తాను దర్శకత్వం చేయడం లేదన్నారు. బడ్జెట్ కారణాల రీత్యా కొత్త దర్శకుడిని ఎంచుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు.

'క్రిష్' ఫ్రాంచైజీకి ప్రేక్షకుల్లో ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ స్థాయిలో దీనిని రూపొందించాలని టీమ్ భావిస్తోంది. ఇందులో భాగంగా హృతిక్ స్నేహితుడు, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ దీనిని నిర్మించేందుకు ముందుకొచ్చారు. అంతేకాకుండా తనకు సుపరిచితమైన కరణ్ మల్హోత్రను సైతం ఇందులో భాగం చేశారు సిద్ధార్థ్. ఈ క్రమంలోనే కరణ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం.. బడ్జెట్ విషయంలో సిద్ధార్థ్ ఆనంద్ ఆలోచనలో పడ్డారని, దాంతో ఆయన నిర్మాణ బాధ్యతల నుంచి వైదొలగారని బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. సిద్ధార్థ్‌తో పాటే కరణ్ కూడా దీని నుంచి పక్కకు జరిగినట్లు తెలుస్తోంది.

'క్రిష్', 'క్రిష్ 3' చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషనే దీనికి కూడా దర్శకత్వం వహించే అవకాశం ఉందని పలువురు భావించారు. దీనిపై ఆయన తాజాగా స్పందించారు. తాను దర్శకత్వం చేయడం లేదని తెలిపారు. ఈ బాధ్యతలు వేరే దర్శకుడి చేతిలో పెట్టాలనుకుంటున్నట్లు చెప్పారు. అనుకున్న విధంగా సినిమా వస్తుందా? లేదా? అనేది మాత్రమే తాను చూస్తానని తెలిపారు. ప్రస్తుత కాలంలో తాను ఆ చిత్రానికి దర్శకత్వం వహించినా అది సక్సెస్ అవుతుందో? లేదో? చెప్పలేనని వ్యాఖ్యానించారు.

## ఆహాలో 'బ్రహ్మ ఆనందం'.. ఒకరోజు ముందే వాళ్లు సినిమా చూడొచ్చు




**హైదరాబాద్:** బ్రహ్మానందం.. ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాత మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహించారు. కుటుంబ కథా చిత్రంగా రూపొందించారు. ఇది గత నెల 14న థియేటర్లలో విడుదలైంది. బ్రహ్మానందం యాక్టింగ్, కామెడీ టైమింగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ఓటీటీ విడుదలకు సంబంధించి గత కొన్నిరోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆహా 'బ్రహ్మ ఆనందం' ఓటీటీ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. మార్చి 20వ తేదీ నుంచి తమ ప్లాట్‌ఫామ్ వేదికగా ఇది ప్రేక్షకులకు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపింది. తమ గోల్డ్ సబ్‌స్క్రైబర్లకు మాత్రం మరో ఆఫర్ ఇచ్చింది. మార్చి 19వ తేదీ నుంచే ఈ సినిమా వీక్షించే అవకాశం కల్పించినట్లు చెప్పింది. కథేంటంటే: బ్రహ్మ అలియాస్ బ్రహ్మానందం (రాజా గౌతమ్) ఓ థియేటర్ ఆర్టిస్ట్. ఎప్పటికైనా పెద్ద నటుడు కావాలన్నది తన లక్ష్యం . ఢిల్లీలో జరగనున్న కళారంగ్ మహోత్సవంలో నాటకం వేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంటాడు. ఇందులో పాల్గొనాలంటే రూ.6 లక్షలు ఇవ్వాలని ఆ వేడుక నిర్వాహకుడు బ్రహ్మను డిమాండ్ చేస్తాడు. అదే సమయంలో వృద్ధాశ్రమంలో ఉండే తన తాత మూర్తి అలియాస్ ఆనంద రామ్మూర్తి (బ్రహ్మానందం) తన పేరు మీద కోదాడ దగ్గర ఆరెకరాల భూమి ఉందని.. తాను చెప్పినట్లు చేస్తే అది ఇస్తానని చెప్పి బ్రహ్మను ఊరుకి తీసుకెళ్తాడు. మరి అక్కడికి వెళ్లాక ఏం జరిగింది? తాను చెప్పినట్లుగా బ్రహ్మకు మూర్తి పొలం రాసిచ్చాడా? దీన్ని ఇవ్వడం కోసం అతను పెట్టిన షరతులేంటి? అసలు మూర్తి వృద్ధాశ్రమంలోనే ఉండిపోవడానికి కారణమేంటి? వంటి ఆసక్తికర అంశాలతో ఈ సినిమా సిద్ధమైంది.




## క్యూట్ స్మైల్‌తో కట్టిపడేస్తున్న యంగ్ బ్యూటీ..

'పెళ్లి సందడి'సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ శ్రీ లీలగురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీతోనే ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది ఈ భామ. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ఇక ఈ అమ్మడు డ్యాన్స్‌కి అయితే ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.రీసెంట్ సుకుమార్డైరెక్షన్‌లో అల్లు అర్జున్ హీరోగా, రష్మిక మందన్నహీరోయిన్‌గా నటించిన పుష్ప-2మూవీలో శ్రీలీల 'కిస్సిక్' అనే ఐటెం సాంగ్‌లో చిందులేసింది. ఆ బ్యూటీ డాన్స్‌కి ఫుల్ మార్కులే పడ్డాయి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ.. నితిన్ సరసన 'రాబిన్ హుడ్', రవితేజ'మాస్ జాతర', విజయ్ దేవరకొండ నటిస్తున్న 'VD-12', శివ కార్తికేయన్ 'పరాశక్తి'మూవీతో పాటు బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్కొడుకు ఇబ్రహీం అలీ ఖాన్ సరసన ఓ హారర్ కామెడీ థ్రిల్లర్ సినిమాలో నటిస్తోంది. అయితే రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇక ప్రమోషన్లలో భాగంగా రాజమహేంద్రవరంలోని పలు కాలేజీలకు వెళ్లారు ఈ మూవీ టీమ్. అయితే ఈ ప్రమోషన్స్‌కి శ్రీలీల.. బ్లాక్ జర్కిన్ టీషర్ట్ వేసుకుంది. అయితే దానిపై రాబిన్ హుడ్ అనే రాసి ఉండటం విశేషం. అయితే అక్కడ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఈ బ్యూటీ ఫొటోస్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ పిక్స్‌లో శ్రీలీల క్యూట్ స్మైల్‌తో కట్టిపడేస్తుంది. దీంతో ఈ ఫొటోలు కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు క్వీన్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.


# ఈ పండు గుండె జబ్బులకు దేవుడిచ్చిన వరం..



ఒక్కసారి తింటే కొవ్వు వెన్నలా కరిగిపోవాల్సిందే.. నోని గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. నోని జ్యూస్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనివల్ల గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది. గుండె రోగులకు చాలా మంచిది. బరువు తగ్గడానికి కూడా నోని ప్రయోజనకరంగా ఉంటుంది. నోని బొడ్డు, నడుము కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది.

భారతదేశం మూలికలు, ఔషధ మొక్కలకు నిలయం. ఆయుర్వేదంలో అనేక ప్రాణాంతక వ్యాధులను నయం చేయడానికి మూలికా ఔషధాన్ని ఉపయోగిస్తారు. అలాంటిదే నోని అనే అద్భుతమైన ఔషధ నిధి నోని ఫ్రూట్. నోని అనేది భారతదేశంలో సాధారణంగా కనిపించే ఒక రకమైన పండు. దీనిని ఇంగ్లీష్‌లో ఇండియన్ మల్బరీ లేదా నోని అంటారు. నోని మొక్క శాస్త్రీయ నామం మోరిండా సిట్రిఫోలియా. నోని మొక్కలు చిన్న చెట్లు లేదా పెద్ద పొదల రూపంలో ఉంటాయి. దీని పండ్లు గుండ్రంగా, కొద్దిగా మృదువుగా ఉంటాయి.నోని ఫ్రూట్ పండినప్పుడు దాని రంగు లేత పసుపు నుండి బంగారు రంగులోకి మారుతుంది. నోని పండు, ఆకులు, వేర్లు, బెరడు మొదలైన వాటిని మందులు, ఆహార పదార్థాలలో ఉపయోగిస్తారు. నోనిలో సహజ చక్కెరనియంత్రణ లక్షణాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెరను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. నోని చక్కెరనియంత్రణ లక్షణాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. నోని పండు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. నోని పండ్ల రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

నోని పండ్ల రసం చర్మాన్ని ఆరోగ్యంగా మరియు ప్రకాశవంతంగా మార్చడానికి సహాయపడుతుంది. నోని జ్యూస్ తాగడం వల్ల ముడతలు తగ్గుతాయి. ఇది జుట్టుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. నోనిలో సహజ శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి కీళ్లలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది ఆర్థరైటిస్ వంటి పరిస్థితులలో ప్రయోజనకరంగా ఉంటుంది.నోని గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. నోని జ్యూస్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనివల్ల గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది. గుండె రోగులకు చాలా మంచిది. బరువు తగ్గడానికి కూడా నోని ప్రయోజనకరంగా ఉంటుంది. నోని బొడ్డు, నడుము కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com